ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

మంగళవారం 28, ఫిబ్రవరి 2023 16 పేజీలు



16లో...

## గ్రీవెన్స్‌డే ప్రజా వేదిక

సత్వర పరిష్కారానికి మార్గం గ్రీవెన్స్‌డే

పెరుగుతున్న ప్రజా ఆదరణ




# చరిత్ర సమాప్తం


**బిఎస్ఎన్ఎల్ ఇలాకాలో కార్పొరేట్ సేవలు**

**టెలికం ఆస్థులు స్వాధీనపరచుకుంటున్న దిగ్గజ కంపెనీ**

**ప్రభుత్వ రంగ సంస్థ శకం ముగిసినట్లే**

**పాత జ్ఞాపకాలన్నీ కనుమరుగు**

అశ్వారావుపేట-ప్రభాతవార్త
నేటి దాకా ప్రభుత్వరంగ సంస్థగా ఉన్న టెలికం విభాగం ఇకనుంచీ పూర్తిస్థాయిలో కార్పొరేట్ చేతికి వెళ్ళిపోబోతున్నది. అశ్వారావుపేట పట్టణంలో ఉన్న బిఎస్ఎన్ఎల్ భవనంలోకి..,ఓ దిగ్గజ ప్రైవేటు టెలిఫోన్ సేవల కంపెనీ అడుగిడుతున్నది. అందులోని సమస్త పరికరాలను.,ఇతర మౌలిక వసతులనన్నింటినీ సొంతం చేసుకుంటున్నది. ఖమ్మం-రాజమండ్రి జాతీయ రహదారిపై ఎప్పుడో రెండు దశాబ్దాల క్రితం కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని భారత్‌సంచారనిగం లిమిటెడ్ (బిఎస్ఎన్ఎల్) వారు అధునాతన ఎక్స్ఛేంజ్ భవనాన్ని నిర్మించారు. ఇదే మైక్రోవేవ్ స్టేషన్ కూడా. దాదాపు పదేళ్ళ క్రితం వరకూ ఇక్కడినుంచే టెలికం సేవలు కొనసాగాయి.




2 లో..



# గుండెపోటుకు సీపీఆర్ శ్రీరామ రక్ష

**ఫ్రంట్ లైన్ ఉద్యోగులకు సిపిఆర్‌లో శిక్షణ**

**వైద్య ఆరోగ్యశాఖ నిర్ణయం ప్రభుత్వ ఆలోచన**

**హర్షణీయమంటున్న ప్రజలు**

ఖమ్మం వైద్య విభాగం, ప్రభాతవార్త :
రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు మరో కార్యక్రమ ప్రారంభానికి శ్రీకారం చుట్టారు. అకస్మాత్తుగా గుండెపోటు వస్తే కార్డి యో పల్మనరీ రిసఫికేషన్(సిపిఆర్)లో శిక్షణ ఇచ్చేందుకు చర్యలు తీసు కుంటున్నారు. అందులో భాగంగానే సోమవారం హైద్రాబాద్‌లో వైద్య సిబ్బందికి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సిపిఆర్ చేయడం ద్వారా అకస్మాత్తుగా గుండెపోటుకు గురైన వ్యక్తి ప్రాణాలు కాపాడే అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో పోలీసులు, మున్సిపల్ కార్మికులు, ఆశా వర్కర్లు, 108 సిబ్బంది, ఎఎన్ ఎం, అంగన్‌వాడీ వర్కర్లు, జిమ్‌లలో ఎంపిక చేసిన వారికి శిక్షణ ఇచ్చేందుకు వైద్య ఆరోగ్యశాఖ నిర్ణయిం చినట్లు అధికారులు పేర్కొంటున్నారు.

2లో...





2లో...

# బీజేపి ప్రమాదం ముంచుకొస్తోంది

**రాజకీయ వైఖరి రిత్యా బీఆర్ఎస్‌తో మైత్రి**

**మార్చి 17 నుండి కేంద్రం విధానాలపై ప్రజాగర్జన**

**మూడు బంధాలుగా కొనసాగనున్న యాత్రలు**

**బీజేపి వ్యతిరేక శక్తుల సమీకరణ లక్ష్యం**

**సీపీఎం ఖమ్మం జిల్లా విస్తృత సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని**

**ఎన్నెస్పీ ఆయకట్టుకు సరిపడా నీళ్లివ్వాలి : జిల్లా కార్యదర్శి నున్నా**

ఖమ్మం,ప్రభాతవార్త :
బీజేపి ప్రమాదం ముంచుకొస్తుందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. నూతన ఆర్థిక విధానాలను మరింత వేగంగా అమలు చేస్తూ ప్రభుత్వ రంగ కంపెనీలను ప్రయివేటుకు దారాదత్తం చేస్తుందని ధ్వజమెత్తారు. బీజేపి వ్యతిరేక శక్తుల సమీకరణే లక్ష్యంగా పార్టీ ముందుకెళ్తోందని అన్నారు. రాజకీయ వైఖరి రిత్యానే బీఆర్ఎస్‌తో మైత్రి అని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సీపీఎం జాతీయ కమిటి పిలుపు మేరకు మార్చి 17వ తేదీ నుండి ప్రజా గర్జన యాత్రలు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. మూడు బృందాలుగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రారంభమయ్యే ఈ జాతాను విజయవంతం చేయాల్సిందిగా పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. 21వ తేదీన ఏన్కూరులో జిల్లాలోకి ప్రవేశించే యాత్ర 25వ తేదీ వరకు కొనసాగుతుందని చెప్పారు. స్థానిక మంచి కంటి సమావేవ మందిరంలో

### చిట్టి పాటలతో బాధితులకు రూ.50లక్షలకు..

# కుచ్చుటోపి

**అప్పులు తీసుకుని బాధితులకు ఎగనాగం పెట్టిన యువకుడు**

**వృద్ధురాలి ఎకౌంట్‌లో రూ.90 వేలు స్వాహా చేసిన అగంతకుడు**



2లో...

ఆళ్ళపల్లి ప్రభాతవార్త:
మండల పరిధిలోని మర్కోడు గ్రామానికి చెందిన అనుమోల విజయ్ అనే యువకుడు గ్రామంలో చిట్టీల పేరుతో లక్షల రూపాయలు కట్టించుకుని, బాధితులకు ఎగనామం పెట్టాడు. ఇలా చిట్టిలు కట్టించుకుంటూ అప్పు రూపంలో ప్రాంసరీ నోట్‌లపై సంతకాలు పెట్టించుకుని లక్షల రూపాయలు తీసుకున్నాడు. చిట్టిలు కట్టిన వాళ్ళు బీద కుటుంబానికి చెందినవారు. వీరిలో కొందరు తమ బిడ్డల పిల్లల పెళ్లిళ్ల కోసం కూలీ నాలి చేసుకుంటూ పెళ్లి సమయానికి డబ్బులు అందుతాయని చిట్టి పాట

2లో...



16లో..

## సిలబస్ పూర్తయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

-ఐటిడిఏ పీవో



16లో..

## నేడు కొత్తగూడెం క్లబ్‌లో మెగా జాబ్‌మేళా

నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి

వాల్ పోస్టర్లు విడుదల చేసిన కలెక్టర్ అనుదీప్

# చరిత్ర సమాప్తం

(మొదటి పేజీ తరువాయి..)

కాగా.,ఈ రంగంలో ప్రైవేటు కంపెనీల విపరీత పోటీ కారణంగా, ప్రభుత్వరంగ సంస్థ క్రమేపీ చతికిలపడుతూ చివరికి ఈ నాటికి ఇది పూర్తిగా తన ఉనికిని కోల్పోతున్న స్థితిలో.,ప్రజల్లో భావోద్వేగాలు వ్యక్తమవుతున్నాయి. ఎన్నో దశాబ్దాలుగా భారత ప్రభుత్వం ద్వారా ల్యాండ్‌లైన్ సేవలను పొందిన వారందరికీ, టెలికం శాఖపై మామకారం సహజం కదా. ఈరోజు దాని ఆస్తులన్నీ, ప్రైవేటు పరమవుతుండటంతో అందరూ నొచ్చుకుంటున్నారు. కాలమాన పరిస్థితుల్లో వచ్చే అనేక మార్పుల వల్ల, ఈరోజున ఈ ప్రభుత్వ రంగ సంస్థ..,ప్రైవేటు పోటీకి నిలబడలేక నిర్వీర్యమైపోయిన నేపథ్యం కూడా తెలిసిందే. ఈసందర్భంగా కనుమరుగైపోనున్న టెలికం విభాగాపు వైభవాన్ని, దాని పతనానికి దారి తీసిన పరిస్థితులను ఒకసారి సింహావలోకనం చేసుకుందాం.

**1850 నుంచి 2023 దాకా భారతీయ టెలికం ప్రయాణం :**

ఇండియన్ పోస్ట్అండ్‌టెలిగ్రాఫ్ డిపార్ట్‌మెంట్ పేరుతో దేశంలో తొలిసారిగా 1850 సంవత్సరంలో నాటి బ్రిటిష్ ప్రభుత్వం టెలిఫోన్ సేవలను ప్రారంభించింది. కలకత్తా–డైమండ్ హార్బర్ ల మధ్యన తొలి టెలికం సంభాషణలను ప్రయోగాత్మకంగా మొదలెట్టినట్లు చరిత్ర చెబుతున్నది. 1851 లో అంటే ఏడాది తరువాత ఈస్టిండియా కంపెనీ వారు ఈసేవలను మనదేశవ్యాప్తంగా విస్తరించారట. అలానే డాక్టర్ విలియమ్స్ ఓ షాగెన్ససీ ఆధ్వర్యంలో 1854 నాటికి ఈ సేవలకోసం ప్రత్యేక మంత్రిత్వశాఖను ఏర్పాటు చేసి, దీని పురోగతికి ఆర్థిక సాంకేతిక సదుపాయాలన్నింటినీ సమృద్ధిగా సమకూర్చినట్లు తెలుస్తున్నది. ఈ పరిణామక్రమంలో 1902 వచ్చే సరికల్లా టెలిఫోన్ సేవల్లో ఎన్నో ఆధునాతన సాంకేతిక విప్లవాలు చోటు చేసుకుని, కేబుల్ టెలిగ్రాఫ్ నుంచి "వైర్‌లెస్ టెలిగ్రాఫ్–రేడియో టెలిగ్రాఫ్–ఆపరేటర్ల సాయంతో ట్రంక్‌డైలింగ్" వంటి విభాగాలు రూపుదిద్దుకుని సేవలు మరింత ఆధునీకరించబడ్డాయి. తదుపరి దశను చర్చించుకున్నట్లయితే., 1947 లో దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించే పరిస్థితుల్లో డిజిటల్ మైక్రోవేవ్, ఆప్టికల్ ఫైబర్‌కేబుల్, శాటిలైట్‌ఎర్త్‌స్టేషన్ వంటి సాంకేతికత సామాన్యుల దాకా చేరింది. 1975లో డిపార్ట్‌మెంట్‌ఆఫ్ టెలికమ్యూనికేషన్స్ (ఇండియన్ పోస్ట్అండ్ టెలికమ్యూనికేషన్స్) డాట్ పేరుతో ఈసేవలు మరింత ముందుకొచ్చాయి. ఆ తర్వాతి కాలంలో ఢిల్లీ–ముంబై ఈ రెండు నగరాల్లో మహానగర్ టెలిఫోన్‌నిగం లిమిటెడ్ (ఎంఎన్‌టిఎన్‌ఎల్) గా రూపాంతరం చెందింది. 1990 సంవత్సరంలో నాటి కేంద్ర ప్రభుత్వం "ప్రైవేటు పెట్టుబడులకు" తలుపులు తెరవడంతో.,ఈ ప్రభుత్వ రంగ సంస్థ అంతర్ధానానికి ఆనాడే బీజాలు పడ్డాయనేది నిర్వివాదాంశం. ఈ క్రమంలోనే 1995లో "ట్రాయ్" ఏర్పడి టెలికం సేవలపై నియంత్రణలు, ఆంక్షలు మొదలయ్యాయి. ఇక చివరిగా 2000 సంవత్సరంలో బిఎస్ఎన్ఎల్ (భారత్ సంచార్ నిగం లిమిటెడ్) ఏర్పడింది. ఇంక నాటి నుంచీ దశలవారీగా తిరోగమనం మొదలయింది. 1850 సంవత్సరం నుంచి ఇప్పుడు 2023..,అంటే దాదాపు 173 ఏళ్ళ కాలగమనంలో మన భారతీయ టెలిఫోన్ సేవల విభాగం అనేక రూపాలు సంతరించుకుంటూ..,ఈరోజుకి తన సమస్త ఆస్తుల్ని ప్రైవేటు శక్తులకు ధారాధత్తం చేయక తప్పని స్థితికి చేరుకున్నది. దేశంలో తనకున్న 7లక్షల కిలోమీటర్ల నిడివిగల "ఆప్టికల్‌ఫైబర్‌కేబుల్ నెట్‌వర్క్‌ని" వదిలేసుకోక తప్పడంలేదు. రూ.6లక్షల కోట్ల విలువైన బిఎస్ఎన్ఎల్ యొక్క ఇతరత్రా సంపదని "నేషనల్ మోనెటైజేషన్ పైప్‌లైన్స్(ఎన్ఎంపి)" ద్వారా నీళ్ళొదులుకుంటున్నది. "పార్షియల్ మోనెటైజేషన్ ఆఫ్ భారత్ నెట్‌ఫైబర్ ఎసెట్స్‌కింద రూ.35వేల100 కోట్ల సంపద తో బాటుగా, 14వేల917 మొబైల్ టవర్స్‌ని సయితం ప్రభుత్వరంగ సంస్థ నుంచి ప్రైవేటు వ్యక్తుల ఖాతాకు చేరిపోతున్నాయి. ఈ ప్రక్రియ దశలవారీగా పూర్తవుతున్నది. ఈ దుస్థితికి రావడానికి ప్రభుత్వ విధానాలు కొంత కారణమైతే..,డిపార్ట్‌మెంట్ సవ్యంగా సాగుతున్న దశలో కొందరు సిబ్బంది చేతులారా చేసుకున్న తప్పిదాలు కూడా ఉన్నాయనేది కాదనలేని అంశం. అంత మాత్రాన ప్రక్షాళణ చేయాలి తప్ప..,ఇలా నిలువునా తెగనమ్మేస్తారా అనే నిలదీతలు ఎన్ని ఉన్నా, అవేమీ సర్కార్ మెడలు వంచేవిగా ఉండటంలేదు కదా. చివరిగా ఒక కొసమెరుపేమంటే..,2022 సంవత్సరం నవంబర్ చవరినాటికి.. ,బిఎస్ఎన్ఎల్ ఏకంగా 1.17 మిలియన్ వినియోగదారుల్ని పోగొట్టుకున్నట్లు నివేదికలు చెబుతున్నాయి. ఈ స్థితిలో రెండు ప్రధాన ప్రైవేటు టెలికం కంపెనీల మార్కెట్ షేర్ 36.99 శాతానికి ఎగబాకి, ప్రభుత్వ టెలికం రంగం దివాళాదశకు చేరుకున్నది. 28.01.2023 తేదీన దేశంలోని అనేక ప్రధాన పత్రికలు ఈ విషయాన్ని బహిర్గతం చేస్తూ, ఇదే సందర్భంగా బిఎస్ఎన్ఎల్ 3021 ల్యాండ్‌లైన్ కనెక్షన్లను కూడా జారవిడుచుకున్నదని స్పష్టం చేశారు. ఇలాంటి లోపభూయిష్ట విధానాలెన్నో ఈనాటి పతనానికి బాటలు వేశాయని చెప్పకతప్పదు. చివరిగా చెప్పొచ్చేదేమంటే ఇప్పుడేదైతే అశ్వారావుపేటలో బిఎస్ఎన్ఎల్ ఇలాకాని సొంతం చేసుకున్న కార్పొరేట్ కంపెనీ ఉన్నదో..,వాళ్ళప్పుడే తమ సేవలను మరింత పెంచుకునేదిశగా అనేక ఆకర్షనీయ ఆఫర్లతో మార్కెట్‌మీద పడ్డారు.

# గుండెపోటుకు సీపీఆర్ శ్రీరామ రక్ష

(మొదటి పేజీ తరువాయి..)

వ్యాపించినప్పటి నుండి ఆరోగ్య సమస్యలు అధికమయ్యాయి. ముఖ్యంగా గుండెపోటు సమస్య తీవ్రమైంది. మామూలుగా గుండెపోటు అనేది కార్డియో వాస్క్యులర్ సమస్య. ఈ సమస్యతో ఎంతో మంది ఇబ్బందులు పడుతున్నారు. గుండెపోటు రాకుండా ఉండాలంటే ఆరోగ్యంపై శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉంది. తక్కువ వయస్సు ఉన్న వారు కూడా ఈ మధ్య కాలంలో గుండెపోటుకు గురవుతున్నారు. ఛాతీలో విపరీతమైన నొప్పి ఉంటే వెంటనే డాక్టర్లను సంప్రదించాలి. గుండెపోటు వచ్చే ముందు ఛాతీలో విపరీతమైన నొప్పితో పాటు శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఏర్పడుతుంది. శరీరంలో తీవ్రమైన అలసట కలుగుతుంది. గుండెపోటు అనేది గుండె యొక్క కండరాలకు రక్తం వెళ్లకుండా నిలుపుదల చేస్తుంది. హై బీపీ, హైపర్ టెన్షన్ ఉండడంతో గుండెపోటు వచ్చే అవకాశం ఉంటుంది. అంతే కాకుండా హై బీపీతో పాటు షుగర్ వ్యాధి ఉండి షుగర్ లెవల్స్ అప్ అండ్ డౌన్ అయితే కూడా గుండెపోటు వచ్చే అవకాశం ఉంటుందని డాక్టర్లు పేర్కొంటున్నారు. డిప్రెషన్‌తో భాదపడే వారు కూడా కొన్ని సందరా భ్లల్లో హార్ట్ ఎటాక్‌కు గురవుతుంటారు. పలు రకాల అనారోగ్య సమస్యలతో భాదపడే వారు నడుస్తూ ప్రయాణిస్తూ మాట్లాడుతూ గుండెపోటుకు గురవుతున్నారు. ఇగీవల కాలంలో రాష్ట్రంలో పలుచోట్ల ఈ రకమైన సంఘటనలు చోటుచేసుకున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో తీసుకోవాల్సిన చర్యలపై వైద్య ఆరోగ్యశాఖ కార్యాచరణ ప్రణాళికను రూపొందించే పనుల్లో నిమగ్నమైంది. ఇప్పటికే వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఆరోగ్య తెలంగాణ దిశగా ఎన్నో కార్యక్రమాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు మరో కార్యక్రమ ప్రారంభానికి శ్రీకారం చుట్టారు. అకస్మాత్తుగా గుండెపోటు వస్తే కార్డియో పల్మనరీ రిసఫికేషన్(సిపిఆర్)లో శిక్షణ ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నారు. అందులో బాగంగానే సోమవారం హైద్రాబాద్‌లో వైద్య సిబ బ్బందికి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సిపిఆర్ చేయడం ద్వారా అకస్మాత్తుగా గుండెపోటుకు గురైన వ్యక్తి ప్రాణాలు కాపాడే అవకాశం ఉంటుంది. ఈ నేపధ్యంలో పోలీసులు, మున్సిపల్ కార్మికులు, ఆశా వర్కర్లు, 108 సిబ్బంది, ఎఎన్ఎం, అంగన్‌వాడీ వర్కర్లు, జిమ్‌లలో ఎంపిక చేసిన వారికి శిక్షణ ఇచ్చేందుకు వైద్య ఆరోగ్యశాఖ నిర్ణయించినట్లు అధికారులు పేర్కొంటున్నారు. ఈ క్రమంలోనే శిక్షణ కార్యక్రమాని ౖ ప్రారంభించారు. వైద్య అధికారులు శిక్షణ తీసుకున్న అనంతరం మండల స్థాయిలో ఫ్రంట్ లైన్ ఉద్యోగులకు శిక్షణ ఇవ్వనున్నారు. ఆకస్మిక గుండెపోటు సంఘటనలు పెరుగుతున్న నేపధ్యంలో వారి ప్రాణాలను కాపాడేందుకు సిపిఆర్‌లో శిక్షణ ఇచ్చేందుకు నిర్ణయించినట్లు ప్రభుత్వం, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు అంటున్నారు. అకస్మాత్తుగా ఛాతీలో నొప్పి వచ్చి అక్కడే పడిపోతే సమీపంలో ఉన్న వారు రెండు చేతులతో ఛాతీపై బలంగా నొక్కాలి. అనంతరం రెండు ముక్కు రంధ్రాలు మూసి నోట్లోకి గట్టిగా గాలి ఊదాలి. ఈ విధంగా మూడు, నాలుగు సార్లు చేయడమే సిపిఆర్ అంటారు. ఇలా చేస్తే తిరిగి గుండె కొట్టుకునే అవకాశం ఉంటుందని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. అందుకే శిక్షణ అమలుకు ఇచ్చేందుకు చర్యలు చేపట్టారు. సడెన్ కార్డియాక్ అరెస్టుకు గురైన వారికి సిపిఆర్ ఎలా చేయాలో తెలియనందున ఫ్రంట్ లైన్ ఉద్యోగులకు శిక్షణ ఇచ్చేందుకు వైద్య ఆరోగ్య శాఖ ముందుకు వచ్చింది. ప్రతి ఒక్కరు పది కాలాల పాటు ఆరోగ్యంగా, కుటుంబ సభ్యులతో సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని భావిస్తారు. ఈ నేపధ్యంలో అకస్మాత్తుగా గుండె పోటుకు గురై వారి ప్రాణాలు కాపాడేందుకు సిపిఆర్ ఎంతగానో దోహదపడనున్నందున ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రతి ఒక్కరు స్వాగతిస్తూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# బీజేపీ ప్రమాదం ముంచుకొస్తోంది

(మొదటి పేజీ తరువాయి..)

సోమవారం నిర్వహించిన పార్టీ జిల్లా విస్తృత సమావేశంలో తమ్మినేని మాట్లాడారు. తనతో పాటు పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వీరయ్య, సాగర్ జాన్ వెస్లీ సారథ్యం వహిస్తారని వివరించారు. కార్పొరేట్ తోత్తుగా మారిన బీజేపి ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ఈ యాత్ర కొనసాగుతుందని స్పష్టం చేశారు. మార్చి 17న పార్టీ రాష్ట్ర కార్యదిర్శ తమ్మినేనివీరభద్రం సారథ్యంలో హన్మకొండలో ప్రారంభమయ్యే యాత్రను జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి ప్రారంభిస్తారని చెప్పారు. ఆదిలాబాద్, నాగర్ కర్నూల్ నుండి మరో రెండు బృందాలు,యాత్రలు నిర్వహిస్తాయన్నారు. మార్చి 30వ తేదీ నాటికి హైదాబాద్‌లోని తుర్కయంజాల్ ప్రాంతానికి చేరుకుంటాయని తెలిపారు. బీజేపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండకట్టడమే యాత్రల ప్రధాన ఉద్దేశంగా చెప్పారు. బీజేపి పాలనలో దేశ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమైందని అన్నారు. కార్పొరేట్లకు తొత్తుగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని అన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ ఏటేటా దిగజారుతుందని అన్నారు. మరోవైపు మోడీ స్నేహితుడు అదాని ప్రపంచ కుబేరుల జాబితాలో మూడో స్థానానికి ఎగబాకాడని తెలిపారు. అక్రమ పద్ధతిలో మోడీ ప్రభుత్వం అందించిన సహకారంతోనే అదానీ ఆ స్థాకి ఎదిగాడని హిండెన్ బర్డ్ నివేదిక స్పష్టం చేసిందన్నారు. ఈ నివేదికతో అదానీకి చెందిన రూ. 12 లక్షల కోట్లు ఆవిరాయ్యయని తెలిపారు. మోడీ సహకారంతో గణనీయంగా పెరిగిన అదాని గ్రూప్ సంస్థల షేర్ల విలువను చూపి రూ. లక్షల కోట్ల రుణాలు సేకరించారని వివరించారు. ఒక్క ఎల్ఐసీ నుండే రూ. 80 వేల కోట్ల రుణాలు తీసుకున్నట్లు తెలిపారు. హిండెన్ బర్గ్ నివేదికతో ప్రపంచ కుబేరుల జాబితాలో అదాని మూడు నుండి 30వ స్థానానికి దిగజారినట్లు చెప్పారు. బీజేపి వ్యతిరేక పక్షాలను బెదిరించేందుకే ఈడిని వాడుకుంటుందని, సుప్రీం జోక్యం చేసుకోపోయి ఉంటే అదాని అక్రమాలపై జాయింట్ పార్లమెంటరి కమిటి ఏర్పాటుకు బీజేపి అంగీకరించేది కాదన్నారు. మరోవైపు గ్యాస్, ఎరువుల సబ్సిడి, ఉపాధి నిధుల్లో కేంద్రం కోత పెడుతుందన్నారు. ఆర్యులే భారతీయ హిందువులుగా చరిత్ర వక్రీకరణకు బీజేపి పూనుకుంటుందన్నారు. ఉత్తరాదిలో వస్తున్న వ్యతిరేకతను దక్షినాదిలో పూడ్చుకోవాలని బీజేపి ప్రయత్నిస్తోందని అన్నారు. బీజేపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కి భాగ్యలక్ష్మి ఆలయం మీద ఉన్న ప్రేమ, సచివాలయం గోపురాలు కూల్చడంపై ఉన్న శ్రద్ధ ప్రజా సమస్యలపై లేదన్నారు. చాతుర్వరణ వ్యవస్థను పున:స్థాపించటమే బీజేపి ధ్యేయమన్నారు. బీజేపి వ్యతిరేక శక్తుల సమీకరణ జాతీయ కమిటి నిర్ణయంగా పేర్కొన్నారు. మనుగోడు ఉప ఎన్నికలో బీఆర్ఎస్ నెగ్గకపోయి ఉంటే అసంతృప్త నేతలు బీజేపి దారి పట్టే వారని అన్నారు. అందుకే ఆ ఎన్నికల్లో కమ్యూనిస్టులు బీజేపికి మద్దతు ఇచ్చినట్లు తెలిపారు. రాజకీయ వైఖరి రిత్యా బీఆర్ఎస్‌కు మద్దతు ఇచ్చామన్నారు. ఈ సారి తెలంగాణ శాసనసభలో సీపీఎం అడుగుపెట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు కర్తవ్యాలను పార్టీ సభ్యులకు ఉద్బోధించారు.

**సాగర్‌నీరు సమృద్ధిగా ఇవ్వాలని : సున్నా నాగేశ్వర్‌రావు, సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి**

జిల్లాలోని 2.25 లక్షల ఎకరాల ఆయకట్టుకు అందించాల్సిన సాగర్ జలాలను సమృద్ధిగా ఇవ్వాలని సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు కోరారు. విడతల వారిగా నీరు ఇవ్వడం వల్ల చివరి ఆయకట్టులో పంలు ఎండుతున్నాయన్నారు. 6000 క్యూసెక్కుల నీరు వదలాల్సి ఉండగా రెండున్నర వేల క్యూసెక్కుల నీటిని మాత్రమే వదులుతున్నారని తెలిపారు. జిల్లా మంత్రి జోక్యం చేసుకొని ప రిపడా నీరు అందేలా చూడాలన్నారు. ఆటోమెటిక్ స్టార్టర్ల తీసివేతను వ్యతిరేకించారు. కేంద్రం సహకార రంగాన్ని నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నింస్తోందని ఆరోపించారు. అంతకుముందు పిజి వైద్య విద్యార్థిని ప్రీతి మృతికి ప్లీనం సంతాపం తెలిపింది. పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు సంతాప తీర్మాణం ప్రవేశపెట్టారు. పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్ర శ్రీకాంత్, మాచర్ల భారతి, భూక్య వీరభద్రం అధ్యతన జరిగిన ఈ సమావేశంలో కార్యదర్శి వర్గ సభ్యులు పొన్నం వెంకటేశ్వర్లు, వై.విక్రమ్, బండి రమేష్, కళ్యాణం వెంకటేశ్వర్లు, చింతలచెరువు కోటేశ్వర్‌రావు, బుగ్గ వీటి సరళ, పార్టీ జీనియర్ నాయకులు ఎం. సుబ్బారావు, పాల్గొన్నారు.

# చిట్టి పాటలతో బాధితులకు రూ.50లక్షలకు కుచ్చుటోపి

రూపంలో కట్టుకుంటూ వచ్చేవారు. కొంతమంది ఒక్కొక్క చిట్టి కట్టిన బాధితులకు లక్ష నుండి రెండున్నర లక్షల వరకు మోసం చేసి ఊరు నుండి ఉడాయించినాడు. ఏకంగా చిట్టి పాటను నమ్ముకుని తన బిడ్డ పెళ్లికి చిట్టి పాట పాడుకుని ముహూర్తం పెట్టుకొన్నది. ఒక ఆవిడ వారు చాలా బీద కుటుంబానికి చెందినవారు. పెళ్లి పెట్టుకున్న అమ్మాయికి తండ్రి చనిపోయాడు. తల్లి తన రెక్కల కష్టం చేసి రూపాయి రూపాయి కూడబెట్టి చిట్టి పాట రూపంలో కట్టి పెళ్లి ముహూర్తం పెట్టుకుని ఆ చిట్టి పాట పాడితే డబ్బులు తీసుకున్న యువకుడు పెళ్లి సమయం దగ్గర పడుతున్న సమయంలో ఊరి నుంచి ఊడయించి పారిపోవడం వలన ఆ కుటుంబం అనేక ఇబ్బందులకు గురికావాల్సిన పరిస్థితి ఏర్పడ్డింది. ఆ సమయంలో దగ్గర బంధువులే ఆదుకోవడంతో తన బిడ్డ పెళ్లి గట్టెక్కించింది. గ్రామంలో చిట్టి పాటలు రూ.లక్షల్లో కట్టించుకుని వడ్డీలకి ప్రాంసరీ నోటీసులు మీద సంతకాలు పెట్టి రూ.లక్షల లబ్ధిదారుల నుండి కాజేసీ సుమారు రూ.50 లక్షలతో ఊరి నుండి పారిపోయాడు. కొంతకాలం చిట్టి పాట లబ్ధిదారులు అప్పులు ఇచ్చిన లబ్ధిదారులు పెద్ద మనుషులు సమక్షంలో వారి కుటుంబ వారినడగగా నెల రోజులలో ఇస్తానని ఒప్పుకుని కాగితం పూర్వకంగా రాసి ఇచ్చారు. ఆయినా కూడా ఇంతవరకు ఆ కుటుంబం నుండి గాని వారి అబ్బాయి విజయ్ నుండి కానీ రూ.1 కూడా లబ్ధిదారులు ఇవ్వకపోవడంతో అప్పు తీసుకున్న వ్యక్తికి చెక్‌బోన్స్ అయినా రూ.75వేల చెక్కును ఇచ్చాడు. ఆ చెక్కును బ్యాంకు దగ్గరకు వెళ్లి చెక్ మార్చుకుందాం అనుకుంటే ఆ ఎకౌంట్‌లో డబ్బులు లేవని చెక్కు బోన్స్ అయిందని అనడంతో ఆ బోన్స్ అయిన చెక్కు ఆ లబ్ధిదారి దగ్గరనే ఉన్నది. ఇలా మోసాలు చేస్తూ ఆన్లైన్‌లో డబ్బులు ఇచ్చేవాడు. ఆసరా పింఛన్లు రైతుబంధు లబ్ధిదారులకు డబ్బులు ఇచ్చేవాడు. అందులో కూడా బూడిద కొమరం నర్సమ్మ వృద్ధురాలు ఆమె చేత్తో తంబు పెట్టించుకుని రూ.90వేలను కాజేశాడు. కొన్ని రోజుల తర్వాత ఆ ఎకౌంటు నామ పరిశీలించగా రూ.1 లేకపోవడంతో వారి కుటుంబ సభ్యులు వారు అడగగా విజయ్ అడగగా కొన్ని రోజులలో ఇస్తానని కాగితంపై రాసి ఇచ్చాడు. కూలి నాలి చేసి చిట్టి పాట రూపంలో కట్టుకున్న బాధితులలో తమ బిడ్డ పెళ్లి చేయడానికి డబ్బులు లేక చిట్టి పాట రూపంలో కట్టిన డబ్బులు అందక ఏం చేయాలో గత్యంతరం లేక పత్రిక వాళ్లతో చిట్టి పాట, అప్పులిచ్చిన వారి ఆవేదన వాళ్ళ పరిస్థితిలు విన్నవించుకున్నారు. గ్రామంలోనే ఆ యువకుడు చిట్టిపాట రూపంలో అప్పుల రూపంలో 35 లక్షలకు పైగా బాధితులకు కుచ్చి టోపీ పెట్టడమే కాకుండా మండలంలో మిగతా గ్రామాలకు పట్టణ ప్రాంతాల్లో కూడా అప్పురూపంలో రూ.లక్షలు తీసుకున్నాడు. వారికి కూడా రూ.1 ఇవ్వలేదని వారు కూడా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంత పెద్ద మొత్తంలో రూ.లక్షలు దండుకొని కావాలనే ఊరి నుండి వెళ్ళిపోయి వేరొక చోట పట్టణ ప్రాంతాల్లో నివసిస్తున్నాడని, తక్షణమే ఆ వ్యక్తి నుండి ఆ యువకుడు నుండి చిట్టి పాటల రూపంలో, అప్పుల రూపంలో ఇచ్చినటువంటి కట్టుకున్నటువంటి వారికి అధికారులు న్యాయం చేయాలని వారు ఆవేదన వ్యక్తం చేశారు. చిట్టీ పాటల పేరుతో మోసపోయిన బాధితులలో పూనం రాజు, బూడిద కొమరం లక్ష్మి, విజయ్, శేఖర్, మల్లికార్జున్, మన్యం సుబ్బారావు, కోరుకొప్పుల యాకయ్య, నవీన్, నరసమ్మలు ఉన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుడు చంద్రగిరి మృతి

*అశ్వాపురం,ఫిబ్రవరి27,ప్రభాతవార్త.*

తెలంగాణ ఉద్యమకారుడు చంద్రగిరి అప్పారావు(70)అనారోగ్యంతో బాధపడుతూ విజయవాడలోని ప్రైవేటు హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ సోమవారం ఉదయం మృతి చెందారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో మండలంలో టీఆర్ఎస్ జెండా పట్టుకొని ఉద్యమాన్ని ముందుకు నడిపిన అతికొద్ది ఉద్యమ కారుల్లో చంద్రగిరి ముందంజలో వున్నారు. మండలంలో టీఆర్ఎస్ జెండా పట్టుకునే కార్యకర్తలు మండలవ్యాప్తంగా ఐదుగురు కూడా లేని సమయంలో ఎన్నో అవమాన,వ్యయ ప్రయాసాలకోర్చి,మొక్కవోని దీక్షతో ఒకవైపు గ్రామీణ వైద్యుడిగా ప్రజలకు సేవలందిస్తూనే, మరోవైపు ఉద్యమాన్ని ముందుకు నడిపించారు. ఆయన మరణవార్త తెలుసుకొని తోటి ఉద్యమకారులు జి వెంకటేశ్వర్లు,నల్లమోతు సురేష్,పొడియం నరేందర్,తెల్లం శ్రీను,అక్కిన పల్లి సైదులు,అక్కినపల్లి శ్రీను, సీపీఐ(ఎం.ఎల్)జనశక్తి మాజీ నాయకుడు జగ్గన్న, బూర్గంపాడు మార్కెట్ కమిటి చైర్మన్ పొడియం ముత్యాలమ్మ మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.

పలువురి సంతాపం : ప్రభుత్వవిప్,పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు మృతుడి భౌతికకాయంపై బీఆర్ఎస్ పార్టీ జెండాను కప్పి నివాళులు అర్పించారు.మాజీ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు,ఉమ్మడి ఖమ్మం జిల్లా



డీసీసీబీ డైరెక్టర్ తుళ్ళూరి బ్రహ్మయ్య,బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్, ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి,పార్టీ మండల నాయకులు మృతుడి పార్థివదేహానికి నివాళులు అర్పించారు.

## ప్రీతినాయక్ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుంది

*వైరా, ఫిబ్రవరి27,ప్రభాతవార్త:*

మెడికల్ విద్యార్థి ధారావత్ ప్రతినాయక్ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని వైరా మాజీ ఎమ్మెల్యే బానోతు మదన్‌లాల్ అన్నారు.ప్రీతినాయక్ మరణం తనను ఎంతో కలిచివేసిందని, ఆమె మరణం తీరని లోటని, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని అన్నారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

### ప్రీతి మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలి

*తల్లాడ, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త*

ప్రీతి మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు ధర్మసోత్ దశరథ్ నాయక్ ఆధ్వర్యంలో సోమవారం పాఠశాలలను మూయించి వేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహం ముందు నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఆపతి వెంకట రామారావు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరగాళ్ళ పట్ల అప్రమత్తంగా ఉండండి :డియస్పీ



*అన్నపురెడ్డిపల్లి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త*

సైబర్ నేరగాళ్ళ పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని డియస్పీ షేక్ అబ్దుల్ రహమాన్ కోరారు. సోమవారంమండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో సైబర్ నేరాలపై విద్యార్థినిలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ " టెక్నాలజీ అభివృద్ధి చెందుతున్నా, దానికి అనుగుణంగా సైబర్ నేరాలు కూడాపెరుగుతున్నాయని, అపరిచిత వ్యక్తులతో వ్యక్తి గత విషయాలు పంచుకోవద్దన్నారు. ఎవరైనా బాలికల పట్ల అసభ్యంగాప్రవర్తిస్తే స్థానిక పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయాలన్నారు. సమాజంలోని సమస్యలపై ధైర్యంగా పోరాడాలని సూచించారు.క్రమశిక్షణతో మంచిగా చదువుకుని తల్లితండ్రులకు, చదుకున్న పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.బాలికలు కరాటే నేర్చుకోవటం ద్వారా స్వీయ రక్షణ పొందవచ్చన్నారు." ఆదివారం ఖమ్మంజిల్లా కల్లూరులో జరిగినజాతీయ స్థాయి కరాటే పోటీల్లో గెలుపొందిన విద్యార్థినిలను అభినందించారు. ఈ కార్యక్రమంలో సిఐ వసంత కుమార్, యస్.ఐ షాహిన, కస్తూర్బాగాంధీ స్పెషల్ ఆఫీసర్ కవిత, ఉపాద్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

### అంగన్‌వాడీ కేంద్రాలకు బరువుకొలిచే యంత్రాల పంపిణీ

*మహబూబాబాద్ రూరల్,ఫిబ్రవరి27,ప్రభాతవార్త:*

అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే పిల్లలతోపాటు బాలింతలు,గర్భిణి మహిళలను రోజువారిగా బరువును తెలుసుకునే మిషన్‌లను సోమవారం మండలంలోని జంగిలిగొండ గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రాలకు సర్పంచ్ పంజాల యాకసాయిలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కేంద్రాలల్లో ప్రభుత్వం అందించే పౌష్టిక ఆహారాన్ని బాలింతలు, గర్భిణీలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## విలేకరి వృత్తికి వన్నెతెచ్చిన మల్లేశం



*ఆళ్ళపల్లి ప్రభాతవార్త:*

ఉమ్మడి గుండాల మండలంలో మాచర్ల మల్లేశం అంటే తెలియని వారు లేరు. ఇతరు ఒక పత్రిక రిపోర్టర్ పత్రిక రంగానికి వన్నె తెచ్చిన విలేఖరి అంటే మాచర్ల మల్లేశం ఆయన కథనాలతో అధికారులు స్పందిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి ముందుండేవాడిని దురదృష్టవశాత్తు ఆయన మనలో లేకపోవడం బాధాకరమని జెడ్పిటిసి కొమరం హనుమంతు, సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు కొమరం సత్యనారాయణ, సర్పంచ్ శంకర్‌బాబు అన్నారు. సోమవారం మాచర్ల మల్లేశం జ్ఞాపకార్థంగా ఆయన అడుగుజాడలో నడిచిన అల్లుడు ఆంధ్రజ్యోతి రిపోర్టర్ తన తల్లిదండ్రులతో తాళ్లపల్లి పెద్ద సత్తయన్న, కొమరం మల్లేశం జాపకార్థంగా 750 లీటర్ల వాటర్ ట్యాంక్‌ను పెద్దూరు రెక్కల రామక్క ఆలయానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాయం నరసరావు, రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు కొమరం వెంకన్న, ఆలయ కమిటీ సభ్యులు కృష్ణరాజు, సతీష్, వెంకటేష, సంద్రం పొదిలిరాము, రఘుపతి, పూనం రాజు, బూడిద కొమరం లక్ష్మి, విజయ, శేఖర్, మల్లికార్జున్, మన్యం సుబ్బారావు, కోరుకొప్పుల యాకయ్య, నవీన్, నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

## స్వామివారికి పుష్పోత్సవం



*కురవి,ఫిబ్రవరి27,ప్రభాతవార్త:*

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీభద్రకాళి సమేత వీరభద్రస్వామివారి ఆలయంలో స్వామివారికి, అమ్మవారికి ఆదివారం రాత్రి పుష్పోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఆవరణలో ఉత్సవమూర్తులను వెంచేసి గణపతి పూజ, పుణ్యాహవచనం, పుష్పాలంకరణ కార్యక్రమాన్ని నిర్వహించి అనంతరం మేళతాళాలు, వేదమంత్రోచ్ఛరణల మధ్య స్వామివారి,అమ్మవారి ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించిన ఉయ్యాలతొట్టేలో వేసి పుష్పాలంకరణ చేశారు. ఈ సందర్భంగా పలువురు భక్తులు ఆలయ సాంప్రదాయం ప్రకారం పలు రకాల నేతిమిఠాయిలు, పూలు,పండ్లు, పండ్లు సమర్పించి పుష్పాలంకరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ వంశపారంపర్య అర్చకులు అనిల్‌కుమార్ శర్మ, వేదపండితులు శ్రీకర్, అర్చకులు శ్రీనివాసశర్మ, విజయ్‌కుమార్‌శర్మ,పుణ్యమూర్తి, శర్మ, శివుడు, ఆలయ ఈవో సత్యనారాయణ, చైర్మన్ బాదావత్ రామునాయక్, ధర్మకర్తలు నాగిరెడ్డి,మల్లయ్య,విజయ్ పలువురు గ్రామప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### గార్లపాడు గ్రామంలో పట్టపగలే దొంగతనం



*బోనకల్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :*

బోనకల్ మండలం గార్లపాడు గ్రామంలో కృష్ణుడి గుడి ముందు ఉన్నటువంటి షేక్ ఉద్దండు సాయిబు ఇంటి వద్ద పట్టపగలే ఐదుగురు గుర్తు తెలియని వ్యక్తులు ఇంటిలో చొరబడి ఇంటిలో ఉన్నటువంటి సామాన్లు మొత్తాన్ని ఆటోలో టార్లించుతుండగా ఆ గ్రామంలోని చుట్టుపక్కల మహిళలు గ్రామస్తులు వారిని పసికట్టి ఇంటిలోనే దేహశుద్ధి చేసినారు తరువాత గార్లపాడు గ్రామ సర్పంచ్ సుందర్ రావు బోనకల్ పోలీస్ వారికి తెలియజేయగా పోలీసులు ఆనంద్ కృష్ణ వారిని వివరాలు అడగగా మాది ఖమ్మం ముస్తాపనగరని వారి పేర్లు అద్దంకి సుధారాణి అద్దంకి పూజిత అని కొందరు పరారీలో ఉన్నారు అని తెలియజేసినారు అనంతరం వారిని బోనకల్ పోలీస్ స్టేషన్‌కు తరలించినారు ఇలాంటి గ్యాంగులు మండలంలో ఎంతమంది దిగారని మండల ప్రజలంతా ఒక్కసారిగా ఉలిక్కి పడ్డారు.

## కంటి వెలుగులో 6,771 మందికి పరీక్షలు

*కామేపల్లి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:*



కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని బర్లగూడెం, ముచ్చర్ల, బాసిత్‌నగర్, నెమలిపురి, పాతలింగాల, గరిడేపల్లి, పింజరమడుగు, గోవింద్రాల, పొన్నెకల్లు గ్రామ పంచాయితీ, ఆరోగ్య ఉపకేంద్రాల్లో నిర్వహించిన కంటి వెలుగు కార్యక్రమం వివరాలను డాక్టర్ నెల్లూరి చందన, హెచ్ఈవో బి.దూప్‌సింగ్ ఆదివారం వెల్లడించారు.ఇప్పటివరకు 6,771మందికి కంటి పరీక్షలు చేసి వారిలో 1071మందికి రీడింగ్ గ్లాసులను పంపిణీ చేయడం జరిగిందన్నారు.అదే విధంగా ప్రిస్క్రిప్షన్ గ్లాసెస్ సంఖ్య 907, ఇప్పటివరకు ప్రిస్క్రిప్షన్ గ్లాసెస్ ఇచ్చిన వారి సంఖ్య 111మంది అని తెలిపారు. ఇప్పటివరకు కంటి వెలుగు కార్యక్రమం 7పంచాయతీలలో పూర్తి అయిందన్నారు.ప్రస్తుతం కంటి వెలుగు కార్యక్రమం 2పంచాయితీల్లో కొనసాగుతుందని వెల్లడించారు.ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకోవాలనికోరారు.తద్వారా అంధత్వం నుండి రక్షణ పొందాలన్నారు.శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, విజయవంతానికి చేయూత నివ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది,ఆశా కార్యకర్తలు,పల్లెదవాఖాన వైద్యులు,నేత్ర వైద్య సహాయక నిపుణులు రాజశేఖర్,సంపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## గన్నవరంలో అభ్యాస దీపికల పంపిణీ



*వైరారూరల్, ఫిబ్రవరి27,ప్రభాతవార్త:*

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గన్నవరంలో ప్రభుత్వం నుండి పదో తరగతి విద్యార్థుల కొరకు సప్లై చేయబడిన అభ్యాస దీపికలను విద్యార్థులకు అందజేయడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు కె.సైదయ్య తెలిపారు. తెలుగు, ఇంగ్లీష్ మీడియాల్లో గణిత శాస్త్రం, భౌతికశాస్త్రం, జీవశాస్త్రం, సాంఘిక శాస్త్రాల్లో రూపొందించబడిందని, పదో తరగతి విద్యార్థులకు ఇది ఎంతగానో ఉపయోగపడతాయని, ఈ అభ్యాస దీపికలను పదో తరగతి చదువుతున్న ప్రతి విద్యార్థికి అందజేయడం జరిగిందని అన్నారు.




## పర్ణశాలలో కొనసాగుతున్న కళశాల ప్రతిష్ట మహోత్సవం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



మండల పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలోని శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవాలయం నందు కళశాల ప్రతిష్ఠ మహోత్సవాలు ఈ నెల 26 నుండి ప్రారంభమయ్యాయి. అందులో భాగంగా సోమవారం ఉదయం 5 గంటలకు స్వామి వారి యొక్క తిరువారాధన, బాలభోగం నివేదన, అగ్ని ప్రతిష్ట కార్యక్రమం మండల ఆరాధన, సుందరకాండ పారాయణంలకు పూర్ణాహుతి, రాజభోగనివేదన, తీర్థప్రసాదాల ఘోష్టి, సాయంత్రం సుందరకాండ పారాయణ హవనం, విశేష ప్రసాద నివేదన తదితర కార్యక్రమాలను శాస్త్రయక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులతో పాటు అర్చకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వివక్ష లేకుండా అన్ని ప్రాంతాల్లో తునికాకు సేకరణ చేయాలి

**-తునికాకు కట్టకు రూ.3.50లు చెల్లించాలి**

**-మావోయిస్టు అరుణ**

చర్ల, ప్రభాతవార్త :



వేసవి కాలంలో దొరికే ఏకైక పని తునికాకు సేకరణ మాత్రమేనని, మండుటెండలో పొట్టకూటి కోసం పేదవారు అడవికి వెళ్ళి చెట్టు, పుట్ట తిరిగి తునికాకును సేకరిస్తున్న సమయంలో చెట్టు నుండి పడటం, క్రూరమృగాల దాడిలో గాయపడడం, విషసర్పాల కాటుకు గురికావడం జరుగుతుందని, ప్రతి సంవత్సరం ఎన్నో కష్టాలకు ఒర్చుకొని ఆకును సేకరిస్తున్న గిరిజనుల కష్టానికి తగు ఫలితం దక్కడం లేదని భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు ) చర్ల -శబరి ఏరియా కమిటీ ఏరియా కార్యదర్శి పేరిట సోమవారం పత్రికలకు విడుదల చేసిన లేఖలో పేర్కొని ఉంది. ఆకు సేకరణ అన్ని ప్రాంతాల్లో జరగకుండా కొన్ని ప్రాంతాల్లో టెండర్లను పిలిచి మిగతా ప్రాంతాలను పక్కన పెడుతున్నారని, ఒక వైపు ప్రజలతో సంబంధం లేకుండా పెరుగుతున్న ధరలను పరిగణలోకి తీసుకోకుండా ఆకు రేటు నిర్ణయించడం వలన ఆకుసేకరణపై వచ్చే కొద్దిపాటి ఆదాయాన్ని కూడా ప్రభుత్వాన్ని, కాంట్రాక్టర్లు దోపిడీ చేస్తున్నారని, కనీస వేతన చట్టాలను అమలు చేయకపోవగా పంట చేల పనులకు ఇస్తున్నట్లు కూడా తునికాకు మొదెం కూలీలకు ఇవ్వడం లేదని, పెండింగ్‌లో ఉన్న బోనస్‌ను కూడా ప్రజలకు చెల్లించడం లేదని పేర్కొన్నారు. 5వ,6వ షెడ్యూల్ పెసా చట్టల ప్రకారం ఏజెన్సీలో ఆదివాసీలు తునికాకు సేకరణపై రేటు నిర్ణయంపై పూర్తి అధికారులు కలిగి ఉన్నారని, కేంద్ర, రాష్ట్ర దోపిడీ పాలక వర్గాలు చట్టాలను తుంగలో తొక్కి తమ స్వలాభాల కోసం కాంట్రాక్టర్లకు ఇస్తూ తునికాకు రేటు నిర్ణయించుకోవడంలో ప్రజల పాత్ర లేకుండా చేస్తున్నారని, స్థానిక హక్కును, అధికారాన్ని విస్మరించి కాంట్రాక్టర్లకు అనుకూల ధరలను నిర్ణయం చేస్తున్నారని, ఈ సంవత్సరం తునికాకు సేకరణ అన్ని ఏజెన్సీ ప్రాంతాల్లో టెండర్లు పిలిచి ఆకు సేకరించాలని, తునికాకు కట్టరూ 3.50లు చెల్లించాలని డిమాండ్ చేశారు.

# విద్యార్థుల హాజరుశాతం తక్కువకాకుండా ప్రిన్సిపల్ శ్రద్ధ వహించాలి

**-తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ గురుకులం అసిస్టెంట్ కార్యదర్శి వెంకటేశం, ఓహెచ్డీ శ్రీనివాస్‌కుమార్**

భద్రాచలం (ప్రభాతవార్త):

ఉమ్మడి ఖమ్మం జిల్లా గురుకుల పాఠశాల, కళాశాలలో ప్రీ ఫైనల్ పరీక్షలు నిర్వహణ, ఇంటర్మీడియట్‌లో హాజరు శాతం తక్కువ కాకుండా పూర్తిస్థాయిలో విద్యార్థులు హాజరయ్యే విధంగా సంబంధిత ప్రిన్సిపాల్ బాధ్యత వహించాలని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ గురుకులం అసిస్టెంట్ కార్యదర్శి వెంకటేశం, ఓహెచ్డీ శ్రీనివాస్‌కుమార్ సంబంధిత ప్రిన్సిపాల్‌లకు ఆదేశించారు. సోమవారం హైదరాబాదు నంఉడి జూమ్ మీటింగ్ ద్వారా ఆరసిఓ గురుకులం పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్‌లతో వివిధ అంశాలపై సమీక్షించారు.



ఈ సందర్భంగా వారు సూచనలు ఇస్తూ పదో తరగతి, ఇంటర్మీడియట్ ప్రీ ఫైనల్ పరీక్షల నిర్వహణ సక్రమంగా జరగాలని, అలాగే ఇంటర్మీడియట్ చదివే విద్యార్థులకు పూర్తిస్థాయిలో సిలబస్ పూర్తిచేసి మరల రివిజన్ క్లాసులు నిర్వహించాలని, 5వ తరగతి, 9వ తరగతి వరకు బ్యాక్లాగ్ ప్రవేశాలు సంధించిన వివరాలు త్వరితగతిన పంపించాలని, ఎడ్యుకేషన్ పాలసీ యొక్క అనగా 5వ తరగతి నుండి 9వ తరగతి వరకు అంశాలు క్రోడీకరించుకుని మరల విద్యార్థులకు అర్థమయ్యే విధంగా పునఃశ్చరణ తరగతులు తీసుకోవాలని అన్నారు. విద్యార్థులను మాత్రం చదువు పట్ల ఆసక్తి కలిగేలా వారికి మెనూ ప్రకారం పౌష్టికరమైన ఆహారం అందించి స్టడీకి సంబంధించిన మెటీరియల్ పూర్తిస్థాయిలో పంపిణీ కావాలని ఈ సంవత్సరం కళాశాల పాఠశాలలో రిజల్ట్ 100% వచ్చేలా సంబంధిత లెక్చరర్లు అధ్యాపకులు ముఖ్యంగా ప్రిన్సిపాల్‌లు ప్రత్యేక శ్రద్ధ తీసుకునే విధంగా సంబంధిత ఆర్సీవోలు వారికి ఎప్పటికప్పుడు సూచనలు సలహాలు ఇస్తూ ఉండాలని అన్నారు. అనంతరం ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్చార్జి ఆర్‌సిఓ గురుకులం దేవ్‌దాస్ మాట్లాడుతూ.. మీ సూచనల మేరకు గురుకులం కళాశాలలో పాఠశాలల్లో చదివే విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ 100% రిజల్ట్ వచ్చేలా కృషి చేస్తామని వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ సమన్వయ అధికారి గురుకులం కార్యాలయం అడ్మినిస్ట్రేటివ్ అధికారి నరేందర్, ఖమ్మం జిల్లాలోని గురుకులం ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ విధానాలు మార్చుకోవాలి -సీపీయం

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనికి భద్రత కల్పించాలని కేంద్ర బిజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు వలంభిస్తుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు అన్నారు. ఉపాధి పని ప్రాంతంలో సంఘ సభ్యత్వం చేర్పిస్తూ కేంద్రంలో బిజేపీ ప్రభుత్వం దారుణంగా ఉపాధి హామీ పనిని దెబ్బతీస్తుందని, పని లేకుండా చేయాలనే కుట్రతో మధ్యాహ్నం 2 గంటల వరకు పనిచేపించాలని అధికారులను ఆదేశిస్తున్నారని అన్నారు. ఇలాంటి చర్యలను వెంటనే కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని



లేని పక్షంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పని దేశవ్యాప్తంగా ఉంది కాబట్టి దేశవ్యాప్తంగా ఉద్యమాలు చేసే అవకాశం వస్తుందని, అందుకోసం ఉపాధి కార్మికులందరూ సంఘం సభ్యత్వంలో నమోదు చేసుకోవాలని, దీని ఆధారంగా కేంద్ర ప్రభుత్వానికి ఇన్ని కోట్ల మంది ప్రజలు ఈ పని మీద ఆధారపడి బతుకుతున్నారని, కేంద్ర ప్రభుత్వం కళ్ళు తెరిపించడానికి ప్రతి ఒక్కరూ ఈ ఉద్యమంలో పోరాటంలో ముందుకు రావాలని కోరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎస్కే బీద, పద్మ, లక్ష్మి, లత, సీతమ్మ, విజయ, సంధ్య, ధనలక్ష్మి, మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

# దేశాన్ని పెట్టుబడి దారుల్ని నుండి కాపాడుకుందాం

**-ఏఐకేఎంఎస్ నేత వేములపల్లి వెంకటరామయ్య**

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

దేశాన్ని పెట్టుబడి దారుల నుండి కాపాడుకోవాల్సిన బాధ్యత రైతులుగా మన మీద ఉన్నదని అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ జాతీయ అధ్యక్షులు వేములపల్లి వెంకటరామయ్య పిలుపునిచ్చారు. సోమవారం బూర్గంపహాడ్ మండలం మొరంపల్లిబంజరలో భద్రాద్రికొత్తగూడెం జిల్లా జనరల్ కౌన్సిల్ అధ్యక్షుడు కామ్రేడ్ ముక్తి సత్యం అధ్యక్షతన జరిగింది. ఈ జనరల్ కౌన్సిల్‌కు ముక్తి సత్యం జెండా ఆవిష్కరణ చేయగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఉమర్ సంతావ తీర్మాణం అమరవీరులకు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న జాతీయ అధ్యక్షుడు కామ్రేడ్ వేములపల్లి వెంకటరామయ్య ప్రసంగిస్తూ భారతదేశంలో వ్యవసాయ రంగం ప్రమాద అంచుకు చేరుకున్నదని, వ్యవసాయాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన మీద ఉన్నదని ఆయన అన్నారు. కేంద్రంలో బిజేపీ ప్రభుత్వం రైతులు పండించిన పంటలకు గిట్టుబాట ధర కల్పించే పరిస్థితి కూడా లేవని ఆయన అన్నారు. అంతేకాకుండా దశాబ్దాలుగా ఆదివాసులు సాగుచేసుకుంటున్న పోడు భూములకు పట్టాలివ్వకుండా ఆదివాసీలను అడవుల నుండి వెళ్ళగొట్టడానికి ఆలోచన తోటి నూతన అటవీ సంరక్షణ నియమాల పేరుతో కొత్త చట్టాలను చేసుకోవచ్చు అని ఆదివాసీల మెడకు ఉచ్చు బిగిస్తున్నారని వారన్నారు. ఈ దేశానికి రైతే



రాజు రైతే వెన్నుముక అని పాలకవర్గాలు చెబుతూనే 2023 -2024 పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో మన మీద ప్రేమ అర్థమవుతుందని వారన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం కూడా 11లక్షల 50వేల మందికి పోడు భూములకు పట్టాలిస్తామని ప్రకటించి కనీసం ఆ వైపుగా ప్రయత్నాలు కూడా మొదలు పెట్టలేదన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దొందు దొందు గాని వ్యవహరిస్తున్నాయని, వారి మొత్తం కూడా పాలక వర్గాలు తొత్తులేనని, ఆయన రైతు బంధు భీమా లాంటి పథకాలు అన్నదాతలను కష్టాలు కడల నుండి గట్టెక్కించలేకపోతున్నాయని, అయినా సర్కారు రైతు బంధు, రైతు భీమా లాంటి పథకాలు అన్నదాతలను కష్టాల కడల నుండి గట్టెక్కించలేకపోతున్నాయని అన్నారు. అయినా సర్కారు ఈ దేశ అంశానికి పెద్దగా ప్రాధాన్యత ఇవ్వలేదని, రుణమాఫీ కోసం రూ.19,000 కోట్లకు పైగా అవసరం ఉండగా కేవలం 6385 కోట్ల కేటాయించడంలో ఆంతర్యం ఏమిటి అని, ప్రజలను దీర్ఘకాలికంగా ఉపయోగపడే ఇలాంటి వ్యవస్థీకృత అంశాలకు పెద్ద మొత్తంలో నిధులు కేటాయించకపోతే బంగారు తెలంగాణ ఎలా సాధ్యమవుతుందని అన్నారు. మరోపక్క కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అనేక ఒశాలను ఈ రాష్ట్ర ప్రభుత్వం సమర్థిస్తూనే ఉందని తెలిపారు. అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న మాట్లాడుతూ .. రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర, మద్దతు ధరలతో పాటు పోడు భూముల రక్షణకై గోదావరం ముంపు ప్రాంత నిర్వాసిత సమస్య పరిష్కారం సీతారామా ప్రాజెక్టు ద్వారా జిల్లా వ్యాప్తంగా భూములు అన్నిటికీ నీరు అందించే విధంగా మన ఖనిజ సంపదను కాజేయడానికి వస్తున్న కార్పోరేట్ పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. ఈ సమావేశంలో కొమరంభీం, రామ్‌జోగ్, సోయంగంగ్తే, బీర్సా ముండా, సమ్మక్క సారలమ్మ, కోటన్న, నంబూరు సీతారామరాజు, ఎల్లన్న, బాటన్న, లింగన్న అనేకమంది సిద్ధం కావాల్సి ఉందని వారన్నారు. జిల్లా ఉపాధ్యక్షులు తుపాకుల నాగేశ్వరరావు, జిల్లా కోశాధికారి జక్కుల రాంబాబు, నాయకులు కుంజా కృష్ణ, సుర్ణపాక నాగేశ్వరరావు, కందగట్ల సురేందర్, బండ్ల వెంకటేశ్వర్లు, బట్టు ప్రసాద్, ఎట్టి నరసింహారావు, రామచంద్రు, ఐఎఫ్టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు గౌని నాగేశ్వరరావు, పీవోడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు వీరమల్ల ఉమా నాయకులు మొత్కూరి మల్లికార్జునరావు, పైఎస్ రెడ్డి, వీరమళ్ళ మల్లయ్య, కుంజా భద్రా పాల్గొన్నారు.

# మధిరలో వామపక్షాలు పోటీ చేస్తాయి:పొన్నం

*బోనకల్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :*
జరగబోయే 2024 ఎన్నికల్లో మధిర నియోజకవర్గంలో వామపక్షాలు పోటీలో ఉంటాయని సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు సోమవారం పేర్కొన్నారు. మధిర బోడేపుడి భవనంలోని మందా సైదులు అధ్యక్షతన జరుగుతున్న జనరల్ బాడీ సమావేశంలక్ష ఆయన మాట్లాడుతూ.... మార్చి 17వ తేదీ నుండి సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో 4ప్రాంతాల నుండి పాదయాత్ర మొదలౌతుందని, ఈ పాదయాత్ర వరంగల్, భద్రాచలం నుండి మధిర వస్తుందని, ఈ పాదయాత్రలో రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శి సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు పాల్గొంటారని, రాష్ట్రంలో పోటీ చేసే స్థానాల్లో కేంద్రీకరించిన స్థానంలో మధిర



కూడా ఉందని, మధిర నియోజకవర్గం వామపక్షంలో బలమైందని అందువల్ల వామపక్షాల అభ్యర్ధి పోటీలో ఉంటాడని, కాబట్టి ప్రజా సమస్యలపై నిత్యం పోరాటాల ఉండే సీపీఎం పార్టీ అనుబంధ సంఘాలు పాదయాత్రలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అదే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని, పొత్తులు ఏలా ఉన్నా మధిర నియోజకవర్గం కాబట్టి పోటీలో ఉంటుందని ఖమ్మం జిల్లాలో వామపక్షాల నియోజకవర్గాలు అత్యధికంగా పోటీలో ఉంటాయని, ప్రరజల సమస్యలను పరిష్కరించడంలో సీపీఎం పార్టీ అనుబంధ ప్రజా సంఘాలు తమ పోరాటాల ద్వారానే నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా పోరాటాలను బలవంతం చేస్తూ ప్రజలకు అండదండగా ఉంటాయి. కాబట్టి ప్రజలు ఈ పాదయాత్రను ఆదరించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు శీలం నర్సింహారావు, పట్టణ కార్యదర్శి మండవ ఫణీంద్రకుమారి, చింతలచెరువు కోటేశ్వరరావు, మద్దాల ప్రభాకర్, పడకంటి మురళి, ఫాతిమా, విల్సన్, మద్దాల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ ముందు చూపుతో పేద కుటుంబాలకు భరోసా

*బోనకల్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :*
బ్రాహ్మనపల్లి గ్రామంలో రెండవ విడత కంటి వెలుగు ప్రారంభోత్సవంలో జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు పేదల కళ్ళల్లో ఆనందం నింపడం కోసమే కంటి వెలుగు పథకం ముఖ్యమంత్రి కేసిఆర్ అమలు చేస్తున్నట్లు జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు పేర్కొన్నారు సోమవారం నాడు బోనకల్ మండలం బ్రాహ్మనపల్లిలో ఏర్పాటు చేసిన రెండవ విడత కంటి వెలుగు పథకాన్ని గ్రామ సర్పంచ్ జెర్రిపోతుల రవీంద్ర తో కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద



కుటుంబాలకు అండగా నిలవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు అమలు చేస్తున్నట్లు తెలిపారు కంటి వెలుగు శిబిరం లో వైద్యులు అందుబాటులో ఉండి పరీక్షలు చేసిన అనంతరం వారికి అవసరమైన కంటి అద్దాలను అందించడం జరుగుతోందని పేర్కొన్నారు ప్రజలెవరు కంటి సమస్యలతో బాధపడవద్దనే లక్ష్యంతో కంటి పరీక్షలు నిర్వహించి అద్దాలతో పాటుగా మందులు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు వేలాది కుటుంబాలకు అండగా మారిన బృహత్తర పథకం కంటి వెలుగు అన్నారు ముఖ్యమంత్రి కేసీఆర్ గారి ముందు చూపుతో పేద కుటుంబాలకు భరోసా కలుగుతుందని స్పష్టం చేశారు ఈ కంటి వెలుగును అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠ

*ఎర్రుపాలెం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :*
మండల పరిధిలోని పెద్ద గోపవరంలో వేంచేసి ఉన్న రామలింగేశ్వరస్వామి వారి ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవం గ్రామ పురోహితులు కాశావఝుల రాము ఆధ్వర్యంలో సోమవారం వేద పండితులు నడుమ ధ్వజస్థంభ ప్రతిష్టమహోత్సవం ఘనంగా నిర్వహించారు. యాగశాల ఏర్పాటు చేసి యజ్ఞయాగాలు చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త బస్వరాజు, సుధాకర్‌బాబు, మధిర



మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ, సర్పంచుల సంఘ అధ్యక్షుడు మొగిలి అప్పారావు, సర్పంచ్ శివాజి, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పంబి శివ, సొసైటీ డైరెక్టర్ లక్కిరెడ్డి, కృష్ణారెడ్డి, ఉప సర్పంచ్ చంద్రశేఖర్‌రెడ్డి, విశ్రాంతి ఉపాధ్యాయులు కృష్ణారెడ్డి, యన్నం



పిచ్చిరెడ్డి, ఎంపీటీసీ కిషోర్, కుడుముల శ్రీనివాస్‌రెడ్డి, నేరళ్ళ అశ్విద్ధామా, జైపాల్‌రెడ్డి, యన్నం శ్రీనివాస్‌రెడ్డి, శీలం పర్వతరెడ్డి, గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొనగా ఎస్సై సురేష్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది ఇబ్బందులు కలగకుండా బందోబస్తు నిర్వహించారు.

# భగీరథనీటి సరఫరా ఎలా..



## - అధికారుల తీరును తప్పు పట్టిన ఎంపిపి, జడ్పిటిసి

*నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 27 ప్రభాతవార్త*
మండలంలోని మిషన్ భగీరథ పథకంలో అన్ని సమస్యలే ఉన్నాయని, రాబోయే వేసవిలో త్రాగునీటి సరఫరా ఏవిధంగా జరుగుతుందని ఎంపిపి లకుమళ్ల జ్యోతిభిక్షం, జడ్పిటిసి రాపోలు నర్సయ్యలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చే శారు. వేసవి సమీపిస్తున్న నేపథ్యంలో మండలంలో త్రాగునీటి సరఫరా, మిషన్ భగీరథ సమస్యలపై సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి లకుమళ్ల జ్యోతి భిక్షం అధ్యక్షతన సమీక్ష సమావేశం జరిగింది. పలు గ్రామాలలో పైప్‌లైన్ పనులు అస్తవ్యస్తంగా ఉన్నాయని, నల్లాలు బిగించలేదని, టా ంకుల్లోకి నీరు ఎక్కడం లేదని , పైప్‌లైన్ల నిర్మాణం కోసం సిసి రోడ్లు తవ్వి వదిలేశారని, అనేకచోట్ల పైపులైన్‌ల లీకేజీలు ఇలా అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నప్పటికీ అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని పలువురు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, కార్యదర్శులు సమావేశం దృష్టికి తీసుకువచా ్చరని అన్నారు. తక్షణమే అసంపూర్తి పనులు పూర్తి చేయాలని, జిల్లా అధికారులు చొరవ చూపి యుద్ధప్రాతిపదికన మరమ ్మతులు చేపట్టాలని ఆదేశించారు. పెంచికల్‌దిన్న గ్రామంలో పైప్‌లైన్‌పనులు అసంపూర్తిగా జరిగాయని, వేసిన పనులు అస్థవ్యస్థంగా మారాయని, కొన్ని గృహాలకు నల్లాలు బిగించలేదని, మరికొన్ని గృహాలకు కనెక్షన్ ఇవ్వలేదని పెంచికల్‌దిన్న ఎంపిటిసి ఎల్లబోయిన లింగయ ్య, కల్లూరు సర్పంచ్‌పలె ్లపంగు నాగరాజులు సభ దృష్టికి తీసుకు వచ్చారు. పులగంబండతండాలో పైప్‌లైన్లలో నీటి ఉధృతి లేకపోవడంతో టా ంకులకు ఎక్కడం లేదని సర్పంచ్ హస్సేన్, మండ కో ఆప్షన్ సభ్యులు తెలిపారు. నూతనంగా నిర్మించిన గృహాలకు పైప్‌లైన్ నిర్మాణం చేపట్టలేదన్నారు. గడువు దాటిన తర్వాత పైపులైన్ మరమ్మతులు, కొత్త పైపులైన్ నిర్మాణాలు ఆయా గ్రామపంచాయతీలే చేపట్టాలన్నారు. గ్రామపంచాయితీలకు అప్పగించిన పైప్‌లైన్ల లోపాలను గుత్తేదారులతో సరిచేయిస్తామని, త్రాగునీటి సరఫరా సక్రమంగా జరిగేలా చర్యలు చేపడతామని ఆర్‌డబ్ల్యుఎస్‌డీఈ




# అనారోగ్యంతో ఉన్న వ్యక్తికి రూ.20,116 లు ఆర్థిక సహాయం

*బోనకల్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :*



మోటమర్రి ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నం భోజనం చేసే వంట మనిషి యొక్క కుమారుడు మంద తిరుపతిరావుకు ఇటీవల వెన్ను పూసకు సంబంధించినటువంటి ఆపరే షన్ చేయించుకున్నరు పూర్తిస్థాయి స్వస్థత చేకూరలేదు ఆమె యొక్క భర్త కూడా పక్షవాతంతో మంచానికి పరిమితమయ్యారు వీరి యొక్క కుటుంబ ఆర్థిక పరిస్థితి గమనించిన ఉపాధ్యాయుడు చేడే శ్రీనివాస్ కొంతమందిని సంప్రదించగా తన శిష్యుడైనటువంటి సాఫ్ట్వేర్ అయినటువంటి రాజరత్న కిరణ్ పదివేల రూపాయలు, మిత్రుడు అమెరికాలో నివాసం ఉంటున్న అప్పారావు ఐదువేల రూపాయలు, మరోక మిత్రుడు తేరాల శివరామకృష్ణమూర్తి రెండు వేల నూట పదహారు రూపాయలు, బంధువు కంభంపాటి ప్రదీప్ రెండు వేల రూపాయలు, ఉపాధ్యాయుడు శ్రీనివాస్ వెయ్యి రూపాయలు ఆర్థిక సహాయం అందించగా రూపాయలు ఈ రోజు ఆ మొత్తాన్ని వారి కుటుంబానికి ప్రధానోపాధ్యాయులు షేక్ చాంద్ పాషా చేతుల మీదగా అందజేయడం జరిగింది. దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# గొర్రెలు, మేకలకు ఉచిత నట్టాల నివారణ



*బోనకల్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :*
పెద్దబీరవల్లి గ్రామంలో గొర్రెలు, మేకలకు ఉచిత నట్టాల కార్యక్రమం గ్రామ సర్పంచ్ ఆళ్ల పుల్లమ్మ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది గ్రామంలో గల 2390 గొర్రెలకు, 298 మేకలకు ఉచితంగా నట్టల నివారణ మందులు త్రాగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెటర్నరీ లైఫ్ స్టాక్ ఆఫీసర్ కె.గోపాల్ రావు, వెటర్నర్ అసిస్టెంట్స్ నాగేంద్ర కుమార్, చిన్నయ్య, గ్రామ గోపాల్ మిత్రులు బొల్లేపోగు వాసు, వీరయ్య, నాగులు మీరా, పశుమిత్ర త్రివేణిలు పాల్గొన్నారు.

# సాగర్ నీటిని విడుదల చేయాలి



*ఎర్రుపాలెం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :*
సాగర్ నీటిని విడుదల చేసి పంటలను కాపాడాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నాయకులు తహాశీల్దార్ తిరుమలాచారిని సోమవారం వినతిపత్రంలో సోమవారం కోరారు. నీరు లేక వరి, మొక్కజొన్న, మిరప పంటలు ఎండిపోతున్నాయని తెలిపారు. ఈ వినతిపత్రం అందించిన వారిలో కిసాన్ మోర్చా రాష్ట్ర సభ్యుడు నూతక్కి నర్సింహారావు, బీజేపీ మండల అధ్యక్షుడు ముక్కపాటి శ్రీనివాస్, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి పుప్పాల చంద్రమాళ్వీరరావు, డి కోటేశ్వరరావు, ధనుంజయశర్మ, రాము గౌడ్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




# ప్రజావాణి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి : కలెక్టర్

*కొత్తగూడెం, ఫిబ్రవరి 27 - ప్రభాతవార్త:*



ప్రజావాణిలో సమస్యే పరిష్కారం కోరుతూ వచ్చిన ధరఖాస్తులు పరిష్కారానికి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీవోసీ కార్యాలయం సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి సమస్యల వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పెండింగ్‌లో ఉన్న ధరఖాస్తులు పరిష్కరించాలని, పరిష్కారం స్వభావాన్ని ప్రజావాణిలో పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని, వచ్చే సోమవారం నాటికి పెండింగ్ ధరఖాస్తులు పరిస్కరించని అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని డీఆర్వోకు సూచించారు. పరిష్కరించడానికి అవకాశం ఉన్నట్లైతే తక్షణం పరిష్కరించాలని, అవకాశం లేనట్లైతే అదే విషయాన్ని ధరఖాస్తు దారునికి లిఖిత పూర్వకంగా అందజేయాలని చెప్పారు. పెండింగ్‌లో ఉంచవద్దని ఆయన పేర్కొన్నారు. అదనపు కలెక్టర్ కర్నాటి వెంకటేశ్వర్లు, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ స్కూల్‌లో ప్రవేశాలకు రెండవ రోజు ఎంపికలు

*పాల్వంచ రూరల్, ఫిబ్రవరి 27 - ప్రభాతవార్త:*



కిన్నెరసాని స్పోర్ట్స్ స్కూల్‌లో రెండవ రోజు ఎంపికలను నిర్వహించారు. ఐటీడీఏ పరిధిలోని గిరిజన ప్రాథమిక పాఠశాల నుంచి 200 మంది విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో ఎంపికైన వారికి మార్చి 18వ తేదీన ఫైనల్ ఎంపికలు ఉంటాయని, అందులో ఎంపికైన వారిలో 40 మందిని కిన్నెరసాని స్పోర్ట్స్ స్కూల్‌లో బాలురకు, కాచనపల్లిలో 40 మంది బాలికలకు, వాటర్ స్పోర్ట్స్ అకాడమీ బోయినపల్లిలో 10 మందికి ప్రవేశ అవకాశం ఉంటుందని ఐటీడీఏ క్రీడల అధికారి వీరా నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చందు, పీడీ సుబ్రహ్మణ్యం, వెంకటేశ్వర్లు, బి.వెంకటేశ్వర్లు, నగేష్, మోతీలాల్, హరికృష్ణ, కృష్ణవేణి, రాంబాబు, నాగరాజు, వీరన్న, ప్రసన్నకుమార్‌లు పాల్గొన్నారు.

# స్కూటీని ఢీ కొట్టిన ట్రాక్టర్ మహిళ మృతి

**- కేసు నమోదు చేసి**

**దర్యాప్తు చేస్తున్న పోలీసులు**

*చుంచుపల్లి, ఫిబ్రవరి 27 - ప్రభాతవార్త:*



మండలంలోని విద్యానగర్ బైపాస్ సెంటర్‌లో ట్రాక్టర్ స్కూటీని ఢీకొని మహిళ మృతి చెందిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన పోలీసులు స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి... వేపలగడ్డలో నివాసం ఉంటున్న విజయలక్ష్మీ కొత్తగూడెం ఏ పవర్ హౌస్ బస్తీలో నివాసం ఉంటున్న తన తల్లి ఇంటికి టీఎస్ 28 ఐ 4721 నంబర్ గల స్కూటీపై బయల్దేరి వస్తున్న క్రమంలో విద్యానగర్ బైపాస్ రోడ్డు వద్ద క్రాస్ చేస్తుండగా కొత్తగూడెం నుంచి సుజాతనగర్ వైపు వెళ్తున్న ఏపీ 24 ఏహెచ్ 1527 నంబర్ గల ట్రాక్టర్ స్కూటీని ఢీకొనగా స్కూటీపై ఉన్న విజయలక్ష్మీ పడిపోయి రక్తస్రావం అవుతుండటంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని స్థానికుల సహాయంతో ఆమెను ఆటోలో ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అప్పటికే ఆమె మరణించినట్లు వైద్యులు ధృవీకరించారు. ఈ ఘటనపై ట్రాక్టర్ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## వైద్య విద్యార్థిని ప్రీతి మరణం బాధాకరం

*సుజాతనగర్, ఫిబ్రవరి 27 -ప్రభాతవార్త:*



వైద్య విద్యార్థి ప్రీతి మరణం బాధాకరమని, ప్రీతి కుటుంబానికి న్యాయం చేయాలని టీపీసీసీ మెంబర్ నాగా సీతారాములు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రీతి మరణం తనను కలచి వేసిందని, మృత్యువుతో పోరాడి తుదిశ్వాస విడిచిన డాక్టర్ ప్రీతి ఆత్మకు శాంతి చేరాలని కాంగ్రెస్ పార్టీ తరపున భగవంతున్ని ప్రార్థిస్తున్నామన్నారు. ఆమె కుటుంబానికి తన ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు. సీనియర్ వైద్య విద్యార్థి సైఫ్ వేదింపులు భరించలేక డాక్టర్ ప్రీతి బలవన్మరణానికి పాల్పడటం, అనంతరం చోటు చేసుకున్న పరిస్థితులు ప్రీతి కుటుంబ సభ్యుల మానసిక వేదన గురించి తెలుసుకుంటే హృదయం ద్రవించిందన్నారురు. తమ బిడ్డను సైఫ్ వేదిస్తూ కించపరుస్తూ ఉన్నాడని, తల్లిదండ్రులు ఫిర్యాదు చేసిన వెంటనే కాలేజీ యాజమాన్యం బాధ్యులపై సరైన రీతిలోస్పందించి ఉంటే ఇంతటి దురదృష్టకర పరిస్థితి వచ్చేది కాదని, నింధితుడిని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు.

## రాష్ట్రంలో పకడ్బందీగా ర్యాగింగ్ చట్టాలు అమలు చేయాలి

*జూలూరుపాడు, ఫిబ్రవరి 27 - ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్రంలోని ఉన్నత చదువులు చదువుతున్నటువంటి మెడికల్ విద్యార్థిని డాక్టర్ ప్రీతి, ఇంజనీరింగ్ విద్యార్థిని రక్షిత ర్యాగింగ్, సీనియర్ వేదింపులు తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకున్నారని, వారి కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గార్లపాటి పవన్‌కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం మాట్లాడుతూ... కాకతీయ మెడికల్ కాలేజీలో పీజీ చదువుతున్న డాక్టర్ ప్రీతి కాలేజీలో హెచ్‌వోడీ వేదింపులకు గురై ఆతన్మత్య చేసుకొని మృతి చెందిందని అన్నారు. ప్రీతి కుటుంబానికి తగు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వారి కుటుంబానికి 50 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బోడ అభిమిత్ర, విద్యార్థులు పాల్గొన్నారు.

## మెడికల్ విద్యార్థిని ఆత్మహత్యకు కారకులను కఠినంగా శిక్షించాలి

*కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 27 - ప్రభాతవార్త:*

వరంగల్‌కాకతీయ మెడికల్ కాలేజీ గిరిజన పీజీ విద్యార్థి ధరావత్ ప్రీతి మృతికి నిరసనగా జిల్లా కేంద్రంలో లంబాడీ హక్కుల పోరాట సమితి, లంబాడీ స్టూడెంట్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో పోస్టాఫీస్ సెంటర్ నుంచి బస్టాండ్ సెంటర్ వరకు భారీ ప్రదర్శన, నిరసన ర్యాలీ చేశారు. గిరిజన విద్యార్థి మృతికి ప్రభుత్వం బాధ్యత వహించాలని నాయకులు డిమాండ్ చేశారు. కుటుంబానికి కోటి రూపాయలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలన్నారు. నింధితులను కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బానోత్ రమేష్ నాయక్, గుగులోత్ రమేష్ నాయక్, మంగీలాల్, మల్లెల ఉషారాణి, లాల్‌సింగ్ నాయక్, మోహన్ నాయక్, కేశవ్ తదితరులు పాల్గొన్నారు.



## కరకట్టపై పారిశుధ్య పనులు

*చుంచుపల్లి, ఫిబ్రవరి 27 - ప్రభాతవార్త:*

మండలంలోని విదాననగర్ గ్రామ పంచాయతీ ఆవరణలో గల చింతలచెరువు కరకట్టపై సర్పంచ్ బానోత్ గోవిందు ఆధ్వర్యంలో పారిశుధ్య పనులు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గోవిందు, కో ఆప్షన్ సభ్యుడు వాసిరెడ్డి మురళీలు మాట్లాడుతూ... కరకట్టపై ఏపుగా పెరిగిన చెట్లను జేసీబీతో తీసివేయడం జరిగిందని, కరకట్టను ఇరువైపులా శుభ్రపర్చామని, కరకట్టకపై అసాంఘిక కార్యకలాపాలకు, మందు బాబులకు, గంజాయి బాబులకు అడ్డాగా మారిందని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. త్వరలో కరకట్టపై వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేస్తామని అన్నారు. సెక్రటరీ బాబురావు, రామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రీతి ఆత్మహత్యకు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలి

*జూలూరుపాడు, ఫిబ్రవరి 27 - ప్రభాతవార్త:*

వరంగల్ జిల్లా కాకతీయ మెడికల్ కాలేజీ పీజీ వైద్య విద్యారఢ్థిని సీనియర్ మెడికో సైఫ్ అనే నరరూప రాక్షసుడు ప్రీతిని గత నాలుగు నెలల నుంచి ర్యాగింగ్ చేస్తూ రకరకాల వేదింపులతో కులం పేరుతో మానసికంగా మేసెజ్‌లతో వేదింపులకు గురి చేసి ప్రీతి ఆత్మహత్యకు కారకుడైన అతనిపై యూనివర్సిటీ ప్రిన్సిపాల్, హెచ్‌వోడీ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని గిరిజన సంఘం మండల కార్యదర్శి భూక్యా శంకర్‌నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే నిమ్స్‌లో ప్రీతికి సరైన వైద్యం అందించడం లేదని, దీనిపై సుప్రీంకోర్టు న్యాయమూర్తి సిట్టింగ్ జడ్జి సమక్షంలో న్యాయ విచారణ జరిపి దీనికి బాధ్యులైన ఎంతటి వారైనా ఉపేక్షించకుండా



వారిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలన్నారు. కుటుంబానికి రూ.50 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, కుటుంబంలో ఒకరికి ఉదోనయగం ఇవ్వాలని అన్నారు.

# ఎన్ని ఆటంకాలు వచ్చినా నియోజకవర్గ అభివృద్దే నా ధ్యేయం

**- త్వరలోనే పోడు భూములకు పట్టాలు పంపిణీ**

**- విలేఖరుల సమావేశంలో ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు**



*కొత్తగూడెం, ఫిబ్రవరి 27 - ప్రభాతవార్త:* ఎన్ని ఆటంకాలు వచ్చినా కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్దే నా ధ్యేయం అని, అతి కొద్ది రోజుల్లోనే నియోజకవర్గంలోని పేదలకు పోడు భూముల పట్టాలను పంపిణీ చేస్తామని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఇప్పటికే కేసీఆర్ అసెంబ్లీలో ప్రకటించారని, జిల్లా యంత్రాంగం ఇప్పటికే పోడు భూముల పంపిణీలో నిమగ్నమయ్యారని, సొంత స్థలం ఉండి ఇల్లు లేని వారికి కూడా రూ.3 లక్షలు ఇవ్వడం జరుగుతుందని, నియోజకవర్గానికి 2 వేల ఇండ్లు మంజూరయ్యాయని అన్నారు. ఎవరెన్ని విమర్శలు చేసినా బెదిరేది లేదని, అదిరేది లేదన్నారు. చివరి రక్తం బొట్టు వరకు ప్రజాసేవలోనే, ప్రజా క్షేత్రంలోనే ఉంటామని, ఇందులో ఎటువంటి సందేహం లేదని, అధికారం ఉన్నప్పుడు ప్రజలతో, అధికారంలో లేనప్పుడు ప్రజలకు దూరంగా పారిపోయేవాడిని కాదని, అధికారం ఉన్నా, అధికారం లేకున్నా నిత్యం ప్రజా సేవలోనే ఉంటానన్నారు ప్రజల మద్దతు ఉండబట్టే 16 సంవత్సరాలుగా సర్పంచ్, నాలుగుసార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా అయ్యానని అన్నారు. 40 సంవత్సరాల రాజకీయ జీవితంలో ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని నిలబడ్డానని చెప్పారు. మరలా కొత్తగూడెం అభివృద్ధికి రూ.3 వేల కోట్లతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టానని, కొత్తగూడెం, పాల్వంచ పంట్టణాలను జంటనగరాలుగా తీర్చిదిద్దుతున్నానని, రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా 25 కిలో మీటర్ల పరిధిలో నియోజకవర్గ వ్యాప్తంగా సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసి విద్యుత్ వెలుగులు నింపామన్నారు. ఒక లక్ష పక్కా గృహాలను కట్టించామని, 20 కాలనీలను నిర్మించామని, కేసీఆర్‌ను కోరిన వెంటనే కొత్తగూడానికి మెడికల్ కాలేజీని, నర్సింగ్ కాలేజీని మంజూరు చేశారని అన్నారు. ఈ విలేఖరుల సమావేశంలో జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ, వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, ఎంపీపీలు, ఏఎంసీ చైర్మన్, సర్పంచ్‌లు, వార్డు కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# నీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలు చేపట్టండి

**- ధరఖాస్తు దారులందరికీ డబుల్‌బెడ్‌రూం ఇళ్లు ఇవ్వాలి**



*కొత్తగూడెం, ఫిబ్రవరి 27 - ప్రభాతవార్త:* వేసవి ఎండల తీవ్రత పరిగణలోకి తీసుకొని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా ప్రభుత్వ అధికారులను డిమాండ్ చేశారు. స్థానిక శేషగిరి భవన్‌లో ఏర్పాటు చేసిన సీపీఐ విస్త్రత కౌన్సిల్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ... పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో రోజురోజుకు తాగునీటి సమస్య తీవ్రమవుతోందని, పైప్‌లైన్లు, బోర్లు, మోటార్లు, మినీ నీటి పథకాలు పడకేస్తున్నాయని, మరమ్మతులు, నిరానమణాల పేరుతో కోట్లాది రూపాయల ప్రజాధనం ఖర్చు చేరస్తున్నప్పటికీ నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడం లేదన్నారు. ఈసారైనా నీటి ఎద్దడి రాకుండా చూడాలని అన్నారు. ధరఖాస్తు చేసుకున్న నీరుపేదలందరికీ డబుల్‌బెడ్‌రూం ఇళ్లు ఇవ్వాలని కోరారు. వై.శ్రీనివాస్‌రెడ్డి, కందుల భాస్కర్, రత్నకుమారి, మాతంగి లింగయ్య, పల్నాటి ప్రశాంత్, సత్యనారాయణచారీ, షాహీన్, లక్ష్మీనారాయణ, నాగయ్యలు పాల్గొన్నారు.

# ప్రజా సేవకు ప్రభుత్వ ఉద్యోగం అడ్డంకిగా మారిందా

**- గడల శ్రీనివాస్ ఆస్తులపై ఉన్నతస్థాయి విచారణ జరిపించాలి**



*పాల్వంచ, ఫిబ్రవరి 27 - ప్రభాతవార్త:* హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాస్ ప్రజా సేవకు ప్రభుత్వ ఉదోనయగం అడ్డంకిగా మారిందా అని బహుజన్ సామజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ నిలదీశారు. సోమవారం పాల్వంచ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర హెల్త్ డైరెక్టర్ హోదాలో ఉన్న వ్యక్తి కరోనా పేరుతో రాష్ట్రంలో ఉన్న కార్పొరేట్ ఆస్పత్రులతో కుమ్మక్కై వందల, వేల కోట్ల రూపాయలు దోచుకున్నారని తీవ్రస్థాయిలో ధ్వజమెట్టారు. అదే విధంగా అడ్డదారిలో వచ్చిన డబ్బును ఎక్కడ పెట్టుబడి పెట్టాలో అర్థంకాక రాజకీయాల్లో చేరి మరింత ధనాన్ని పోగు చేసుకునేందుకు యత్నిస్తున్నారని ధ్వజమెత్తారు. ఆయన పదవీ బాధ్యతలు వెలగబెడుతున్న తరుణంలో మెడికల్ మాఫియా విచ్చలవిడిగా రెచిపోయి ప్రజలను నిలువునా దోచుకుంది నిజం కాదా అని ప్రశ్నించారు. కోవిడ్ మహమ్మారిని కట్టడి చేయాల్సిన వ్యకినత వైరస్ పేరుతో ప్రజలను మరింత భయభ్రాంతులకు గురి చేసి వారిని ఆస్పత్రులు, మెడికల్ షాపుల్లో ఔషదాలు కొనుగోలు చేసేలా ప్రేరేపించి కార్పోరేట్ సంస్థల నుంచి పెద్ద సంఖ్యలో కమీషన్లు గుంజారని మండిపడ్డారు. శవాలపై బొగ్గ పేలాలు ఏరుకున్న చందానా అప్పనంగా వచ్చిన సొమ్ముతో ఇకనకడ హెల్త్ క్యాంపు, ఉచిత వైద్య శిబిరాలు, ఉదోనయగ నియామకాలు అంటూ స్థానికులను బుట్టలో పడేసి రానున్న ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్దమవుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిన్నటి వరకు గుర్తుకురాని కొత్తగూడెం ప్రజలపై ఒక్కసారిగా ప్రేమ పుట్టుకు రావడం వెనుక మర్మం ఏంటో అందరికీ అర్థమవుతుందని, కేవలం రాజకీయ లబ్ది కోసమే ఇన్ని డ్రామాలు ఆడుతున్నారన్నారు. ఇక్కడ ప్రజలపై ఆయన ప్రత్యేకంగా ఎటువంటి అభిమానం లేదని, అది ఆయన అంతర్మాతకు కూడా తెలుసునని దెప్పి పొడిచారు. పూజలు, ప్రార్థనలు, నమాజులు పేరుతో స్థానిక ప్రజల మధ్య చిచ్చు పెట్టి తరచూ వార్తల్లో నిలుస్తూ వివాదాస్పదం అవుతున్నారని అన్నారు. త్వరలోనే ఈ విషయం అర్థం అవుతుందని, గడల ఎన్ని డ్రామాలు ఆడినా కొత్తగూడెం ప్రజలు వలసవాదిగా చూసానతరే తప్ప ఎన్నికల్లో ఆదరిస్తారనే భ్రమలు వీడాలని హితవు పలికారు. ఈకార్యక్రమంలో అసెంబ్లీ మహిళా కన్వీనర్ కోలా మల్లికా, జెట్టి ఆనందరావు, కేతిని కుమారి, ఏడెల్లి మార్తమ్మ, రమణ, అనీల్ పాల్గొన్నారు.




## క్రీడలకు తమవంతు సహకారం అందిస్తాం

**- డీఎస్పీ అబ్దుల్ రెహమాన్**



*కొత్తగూడెం స్పోర్ట్స్, ఫిబ్రవరి 27 - ప్రభాతవార్త:* కొత్తగూడెం డీఎస్పీగా బాధ్యతలు చేపట్టిన షేక్ అబునదల్ రెహమాన్‌ను జిల్లా క్రీడా సంఘాల ప్రతినిధులు సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో జరిగే పలు క్రీడా కార్యక్రమాల గురించి డీఎస్పీకి క్రీడా సంఘాల ప్రతినిధులు కాశీ హుస్సేన్, మొగిలి వివరించారు. కొత్తగూడెం నుంచి పలు రాష్ట్ర, జాతీయ స్థాయిలో పాల్గొని ఎన్నో పతకాలు, అవార్డులు, బహుమతులు గెలుపొందిన క్రీడాకారులు ఉన్నారని, పోలీస్‌శాఖ తరపున సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ... క్రీడలను, క్రీడాకారులను ఎల్లప్పుడు పోలీసుశాఖ ప్రోత్సహిస్తుందని, అందుకు తమవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని, యువతీ యువకులు చదువుతో పాటు క్రీడల పట్ల ఆసక్తి కనపర్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నిహారిక, గుగులోత్ కృష్ణలు పాల్గొన్నారు.

## ప్యూన్‌బస్తీ షాదీఖానాకు నిధులు విడుదల చేయండి

*కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 27 -ప్రభాతవార్త:*



జిల్లాలోని కొత్తగూడెం పట్టణంలో ఉన్న ప్యూన్‌బస్తీ ముస్లీంల షాదీఖానాకు మిగులు నిధులను వెంటనే విడుదల చేయాలని జిల్లా మైనార్టీ అధ్యక్షుడు ఎండీ యాకూబ్‌పాసా కోరారు. సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన గ్రీవెన్స్‌డేలో పాల్గొని వినతి పత్రం అందించారు. తెలంగాణ రాష్ట్ర ఉర్దూ అకాడమీ వారు ఈ షాదీఖానా మరమ్మతుల నిమిత్తం 2017 లో 11 లక్షల రూపాయల నిధులు విడుదల చేయడం జరిగిందని, అందులో మొదటి విడతగా రూ.2,23,105 అలాగే రెండవ విడతగా రూ.4,02,852 లక్షలను సంబంధిత ఏజెన్సీకి మరమ్మతులకు గాను జిల్లా కలెక్టర్ నిధులు విడుదలచేసి పనులు పూరినత చేయగా, ఇంకా జిల్లా కలెక్టర్ ఖాతాలో 4,74,043 రూపాయలు మిగిలి ఉన్నాయని, ఈ మిగులు నిధులను విడుదల చేసి షాదీఖానాను పూర్తి స్థాయిలో మరమ్మతులు చేయించాలని కోరారు.

## స్విమ్మింగ్ పోటీల్లో సెయింట్ జోసెఫ్ విద్యార్థుల ప్రతిభ

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 27 - ప్రభాతవార్త:* రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీల్లో రుద్రంపూర్‌లోని సెయింట్ జోసెఫ్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న శ్రీరాముల ఛత్రపతి, శ్రీరాముల గాయత్రిలు పతకాలు సాధించారు. హైదరాబాద్ ఎల్‌బీ స్టేడియంలో జరిగిన పోటీల్లో ఛత్రపతి గ్రూప్ త్రీ విభాగంలో 50 మీటర్ల ఫ్రీ స్టైల్, బటర్ ఫ్లై, బ్రెస్ట్ స్ట్రోక్, మూడు విభాగాల్లో బంగారు పతకాలు సాధించారు. అదే విధంగా బాలికల విభాగంలో శ్రీరాముల గాయత్రి గ్రూప్ ఫోర్ విభాగంలో 50 మీటర్ల ఫ్రీ స్టైల్, బటర్ ఫ్లై, బ్రెస్ట్ స్ట్రోక్, మూడు విభాగాల్లో బంగారు పతకాలు సాధించింది. వీరిని గవర్నమెంట్ ఎనర్జీ డిపార్ట్‌మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సునీల్‌శర్మ, రాజశేఖర్‌రెడ్డి, స్విమ్మింగ్ కోచ్ సామ్యూల్ ప్రత్యేకంగా అభినందించారు.

# పూర్వ విద్యార్థుల దాతృత్వం

**అక్షరాలు నేర్పించిన పాఠశాల కోసం**

**-భావితరాల విద్యార్థుల కోసం**

**-ప్రాథమిక పాఠశాల పునఃనిర్మాణం కోసం నడుం బిగించిన పూర్వ విద్యార్థులు**

**-దుమ్ముగూడెంలో నామరూపాలు లేకుండా పోయిన సీఎస్ఐ పాఠశాల భవన నిర్మాణం ప్రారంభం**







దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

చిన్ననాడు తాము అక్షరాలు నేర్చుకున్న పాఠశాల పరిస్థితిని చూసి చలించిన పూర్వ విద్యార్థులు ఆ పాఠశాల భవనం పునఃనిర్మాణం కోసం నడుం బిగించి భవన నిర్మాణ పనులను ప్రారంభించిన తీరు దుమ్ము గూడెంల చోటుచేసు కుంది. వివరాలలోకి వెళితే .. భద్రాచలం ఏజెన్సీలోనే దుమ్ముగూడెం గ్రామానికి ఒక విశిష్టమైన పేరు ప్రతిష్టలు ఉన్నాయి. ఆనాడు బ్రిటిష్ కాలంలో బ్రిటిష్ పాలకులు దుమ్ముగూడెంను కేంద్రంగా చేసుకుని ఈ ప్రాంతంలో కార్యకర్యకలాపాలు నిర్వహించేవారు. అలాగే దుమ్ముగూడెం వద్ద గోదావరి నదిపై సర్ఆర్థర్కాటన్దొర ఆనకట్టను నిర్మించిన సంగతి పాఠశాలకు తెలిసిందే. ఎంతో ఘన చరిత్ర కలిగిన దుమ్ముగూడెం గ్రామంలో సీఎస్ఐ ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాలను నిర్మించి ఆ పాఠశాలలో ఎంతో మంది విద్యార్థులకు విద్యభోధనలు నేర్పించారు. ఆ పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు ఎంతో ప్రయోజకులు అయ్యి వివిధ ఉన్నత హోదాల్లో జీవిస్తున్నారు. అటు వంటి దుమ్ము గూడెంలోని సీఎస్ఐ పాఠశాల గత కొన్ని సంవత్స రాలుగా పాఠశాల భవనం శిథిలావస్థకు చేరి కూలిపోవడంతో ఆ పాఠశాలకు వెళ్ళే విద్యార్థులు నిలువ నీడ లేకపోవడంతో తాత్కాలికంగా వేరే ప్రదేశంలో విద్యాబుద్ధులు నేర్చుకుంటున్నారు. ఆ పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు తాము చదువు కు న్న పాఠశాల దుస్థితిని చూసి చలించి తాము ఇంత ప్రయోజకులు అవ్వడానికి అక్షరాలు నేర్పించిన పాఠశాల కోసం భావితరాల విద్యార్థుల భవిష్యత్తు కోసం భవన నిర్మాణాన్ని చేపట్టాలనే సంకల్పంలో అడుగులు వేశారు. దీంతో ఫిబ్రవరి 5వ తేదీన డోర్నకల్ భిషప్ అనుమతితో ఫిబ్రవరి 5వ తేదీన పాఠశాల భవన పునఃనిర్మాణం కోసం భూమి పూజ చేశారు. సుమారు రూ.8 లక్షల నుండి రూ.10లక్షలు వ్యయం అవుతుందనే అంచనాలతో పనులు ప్రారంభించారు. ఆ పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులందరిని సంప్రదిస్తూ తమకు తోచిన విధంగా ఆర్థిక సహాయాన్ని అర్జించారు. ముఖ్యంగా ఆ పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు 1980, 1975వ సంవత్సరంలో 5వ తరగతి చదువుకున్న విద్యార్థులు తొలి అడుగు వేసి కొంత ధనాన్ని పోగుచేసి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఒకప్పుడు దుమ్ముగూడెం గ్రామానికి ఎంతో చరిత్ర ఉందని, అటువంటి గ్రామంలోని ప్రాథమిక విద్యనభ్యసించే విద్యార్థులు చదువుకోసం ఇబ్బంది పడకుడదనే ఉద్దేశ్యంతో ఎలాగైనా భవన నిర్మాణం చేపట్టి పూర్తి చేసి భావితరాల విద్యార్థుల భవిష్యత్తు కోసం ఈ సంకల్పానికి పూనుకున్నట్లు పూర్వ విద్యార్థులు అయిన కొర్రపాటి సూర్యప్రకాష్, యామాని శన్ముఖరావు, ఎం.డీ.జానిపాషాలతో పాటు మరికొంతమంది ఈ సంకల్పం చేపట్టారు. వీరు చేస్తున్న ఈ కార్యక్రమం ఎంతో మందికి స్ఫూర్తి దాయకంగా ఉండి భావితరాల విద్యార్థుల కోసం మరిన్ని కార్యక్రమాలు చేపట్టే విధంగా ఉన్నాయనడంలో అతిశయోక్తి లేదు.

**-దాతలు స్పందించండి**

దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న సీఎస్ఐ పాఠశాల ఆవరణలో నూతన భవన నిర్మాణం జరుగుతున్న ఈ తరుణంలో దాతలు ముందుకు వచ్చి సహకరించాలని పూర్వ విద్యార్థులు విజ్ఞప్తి చేస్తున్నారు. పాఠశాల భవన నిర్మాణం త్వరిత గతిన పూర్తి అయ్యేలా సహకరించి భావితరాల ప్రాథమిక విద్యార్థులు భవిష్యత్తు బంగారు బాటలు వేసేలా చేయి చేయి కలిసి నిర్మాణం పూర్తి చేసేందుకు సహకరించాల్సిందిగా వారు విజ్ఞప్తి చేస్తున్నారు. దాతలు, ఆ ప్రాథమిక పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు 7702002286 శన్ముఖరావు, 9849520005 కొర్రపాటి సుజిత్ప్రకాష్చౌదరి ఈ నెంబర్లకు సంప్రదించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఇది ప్రకృతి పర్యావరణ సమ్మేళనం

**- సనాతన భారతీయ వైద్య విధానాలతోనే వ్యాధుల నివారణ**

కొత్తగూడెం, ఫిబ్రవరి 27 - ప్రభాతవార్త:



సనాతన భారతీయ వైద్య విధానం, జీవన విధానంలతో అన్ని వ్యాధులను నివారించ వచ్చుకోవచ్చని డాక్టర్లంతా ఏకాభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఆదివారం స్థానిక కొత్తగూడెం క్లబ్లో ఉదయం నుంచి రాత్రి వరకు జరిగిన ఆరోగ్య సదస్సులో వివిధ వైద్య విధానాలకు సంబంధించిన డాక్టర్లంతా పాల్గొని మాట్లాడారు. రానున్న రోజుల్లో ఇంటికో డాక్టర్ను తయారు చేసుకోవాల్సిన అవసరం ఉంటుందని తెలిపారు. భారతీయ వైద్య విధానాలు ప్రపంచానికే ఆదర్శంగా ఉన్నాయన్నారు. అతి తక్కువ ఖర్చుతో సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా, ఎంతటి వ్యాధులనైనా తగ్గించుకునే అవకాశం ఉందని వెల్లడించారు. పర్యావరణం, వ్యవసాయ, రసాయనాలతో కలుషితమైన పరిస్థితుల్లో ప్రజలు ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలని కోరారు. డైరెక్టర్ పా బలరాం, ప్రముఖ కవి జయరాజు, డీఎఫ్వో రంజిత్ కుమార్ నాయక్, తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు సంగం వెంకటపుల్లయ్య, టీవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గుండపనేని సతీష్, యెర్రా కామేష్లు పాల్గొని మాట్లాడారు. ప్రముఖ వైద్యులు చింతా రవీందర్, డాక్టర్ ఎంఏ హకీం, గోపాలరావు, శైలజ, వెంకన్న, జ్యోతి, నరేంద్రకుమార్, కనకరాజు, బిందుపల్లవితో పాటు ప్రకృతి ప్రేమికులు జీపీరావు, తాటిపల్లి శంకర్బాబు, కేహెచ్ ప్రసాద్, కవుల సరస్వతి తదితరులు పాల్గొని తమ సందేశాలు ఇచ్చారు.

## స్పెషల్ చీఫ్ సెక్రటరీకి ఘన స్వాగతం

కొత్తగూడెం, ఫిబ్రవరి 27 - ప్రభాతవార్త:

ఇల్లెందు గెస్ట్ హౌస్లో ఎనర్జీశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సునీల్ శర్మ దంతులకు సింగరేణి డైరెక్టర్ (పా) బలరాం స్వాగతం పలికారు. జిల్లా పర్యటనకు వచ్చిన ఆయన సింగరేణి గెస్ట్హౌస్లో విడిగి చేశారు. ఆ సమయంలో డైరెక్టర్ బలరాం, డైరెక్టర్ ఓపీ శ్రీనివాస్, జీఎం పర్సనల్ బసవయ్యలు ఆయనకు పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు. జీఎం నర్సింహారావు, సీనియర్ పీవో సుశీల్కుమార్లు పాల్గొన్నారు.



# మణుగూరు మున్సిపాలిటీకి నిధులు ఫుల్..పనులు నిల్

**-చెత్త సేకరణలో మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం**

**-15 రోజులుగా నిలిచిన చెత్త సేకరణ**

**-ఇండ్లల్లో దుర్గంధం వెదజల్లుతోంది..**

**లైట్ తీసుకుంటున్న మున్సిపల్ అధికారులు.**



మణుగూరు రూరల్,ఫిబ్రవరి,27 ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మున్సిపాలిటీ పరిధిలో పరిశుభ్రత కనుమరుగవుతోంది. ఎక్కడి చెత్త అక్కడే దర్శనమిస్తోంది. అల్లాడిపోతున్న సుందరయ్యనరగ్, ఆదర్శనగర్, శ్రీశ్రీనగర్, మౌనిక రెస్టారెంట్, సిపిఐ ఆఫీస్ కార్యాలయం వెనుక తదితర ప్రాంతాల్లో గత 15రోజులుగా మున్సిపాలిటీ సిబ్బంది, చెత్త బండి రాకపోవడంతో ప్రజలు దుర్గందం నడుమ అల్లాడిపోతున్నారు. ఎన్నడూ లేని విధంగా ప్రజలు ఆరోగ్యం నియమాలు పాటిస్తూ..తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తున్నారు. కానీ మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం మూలంగా ప్రజలు అనారోగ్యాలపాలు అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం పారిశుధ్యం పట్ల సీరియస్ తీసుకున్నప్పటికి మణుగూరు మున్సిపల్ అధికారులు మాత్రం పారిశుధ్య పనులను లైట్ తీసుకోవడంతో పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. పన్నుల బాదుడు తప్పితే ..పట్టణంలోని పలు ప్రాంతాల్లో సుమారు 15 రోజులుగా ఇంటింటి చెత్త సేకరణ చేయడం లేదు. దీంతో ఇండ్లలో దుర్వాసన, దోమల నడుమ చిన్నారులతో, వృద్దులతో నానా అవస్థలు పడుతున్నామని స్థానిక వాసులు వాపోతున్నారు. పారిశుధ్య కార్మికులతో పాటు లక్షలు వెచ్చించి కొనుగోలు చేసిన చెత్తబండ్లు, మెషిన్లు స్వీపింగ్ మిషిన్లులు ఉన్నా వీటిని సక్రమంగా ఉపయోగించడం లేదని తెలుస్తోంది. దీంతో పారిశుధ్యం దయనీయంగా మారిందని పట్టణ ప్రజలు, వ్యాపారస్తులు ఆరోపిస్తున్నారు.

**చెత్త సేకరణ పేరుతో డబ్బులు దండుకున్నారు...**

మణుగూరు మున్సిపాలిటీ అధికారులు చెత్త బండి పేరుతో నెలవారి వసూళ్లు అంటూ నెలనెల డబ్బులు తీసుకున్నారని అయిన కూడా చెత్తబండి రాకపోవడంతో చెత్త కుళ్ళి దుర్గంధాన్ని వెదజల్లుతున్నాయన్నారు. కోట్లాది రూపాయలు వెచ్చించి మణుగూరు పట్టణాన్ని క్లీన్, సుందరంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వ విప్, పినపాక శాసన సభ్యులు రేగా కాంతారావు అభివృద్ది పథంలో ముందుకు సాగుతుంటే .. శానిటేషన్ నిర్వహణలో విఫలమైన మణుగూరు మున్సిపాలిటీ సిబ్బందిని పట్టీంచుకోవడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని వారు కోరుతున్నారు.



# కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

## నగర మేయర్

ఖమ్మం కార్పొరేషన్, ఫిబ్రవరి 27, (ప్రభాతవార్త) : ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల 4,44,21వ డివిజన్లలో మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం నందు కంటి వెలుగు కార్యక్రమాని నగర్ మేయర్ పునుకొల్లు నీరజ ప్రారంభించారు. అంబేద్కర్ భవన్, 44వ డివిజన్ భక్త రామదాసు కళాక్షేత్రం మరియు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండో విడతగా కంటి వెలుగు కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ



సద్వినియోగం చేసుకోవాలని వారన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా డివిజన్ వారిగా కంటి వెలుగు శిబిరాన్ని ఏర్పాటు చేశామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ పరీక్ష చేసుకోవాలని సూచించారు. అవసరమైన వారికి అద్దాలు అందజేయడంతో పాటు ఆపరేషన్ అవసరం ఉన్న వారికి ఉచితంగా ఆపరేషన్ చేయడం జరుగుతుందన్నారు. 44వ డివిజన్ భక్త రామదాసు కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరంలో సేవలందిస్తున్న సిబ్బందికి స్థానిక కార్పొరేటర్ ఆధ్వర్యంలో సేవలను గుర్తించి వారికి శాలువాతో సన్మానించి బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ బచ్చు విజయకుమార్, ఉప మేయర్ ఫాతిమా జోహార ముక్తార్, కార్పొరేటర్లు దండా జ్యోతి రెడ్డి, పాలెపు విజయ, కర్నాటి కృష్ణ, సహాయ కమిషనర్ మల్లీశ్వరి, డాక్టర్లు, ఆశా వర్కర్లు, అంగనవాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.




# రెండో విడత కంటి వెలుగు పరీక్ష కేంద్రం

ఖమ్మం కార్పొరేషన్, ఫిబ్రవరి 27, (ప్రభాతవార్త) :



41వ డివిజన్లోని అంబేద్కర్ భవన్లో తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న రెండవ విడత ఉచిత కంటి వెలుగు పరీక్ష కేంద్రాన్ని డివిజన్ కార్పోరేటర్, నగర మున్సిపల్ కార్పొషన్ ఫ్లోర్ లీడర్ కర్నాటి క్రిష్ణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటి మేయర్ ఫాతిమా జోవారా పాల్గొనారు. ఈ సంధర్భంగా మేయర్ నీరజ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రత్యేకంగా ప్రవేశ పెట్టిన పేద మధ్య తరగతి ప్రజల కోసం కంటి సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరు కంటి పరీక్ష చేయించుకొని ఉచితంగా మందులతో పాటు కళ్ళజోళ్ళు పొందాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డా రేతిషా, క్యాంప్ కోఆర్డినేటర్ తాళ్ళూరి శ్రీకాంత్ పాల్గొన్నారు. ఆశా వర్కర్స్ వెంకటనర్సమ్మ ఏఎన్ఎం గోపమ్మ, నగర దీపిక మల్లిక, అంగన్ వాడి టిచర్స్ జ్యోతి, స్వప్న డివిజన్ జవాన్ సంపత్, డివిజన్ నాయకులు స్వామి, సాయి క్రిష్ణ ఎడ్లపల్లి దామో దర్, అప్పారావు, సీరాజ్, బుడెన్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం గిరిజన గురుకులంలో డిజిటల్ మేళ

భద్రాచలం ప్రభాతవార్త: ప్రథమ ఇన్ఫోటెక్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఎస్ఏపి-ఐటీసీ వారి సహాయ సహకారంతో భద్రాచలం, బూర్గంపహాడ్లో గల ఇరవై ప్రభుత్వ పాఠశాల పిల్లలు కంప్యూటర్ ద్వారా చేసిన ప్రాజెక్టులను డిజిటల్ మేళా భద్రాచలం గిరిజన గురుకుల బాలికల పాఠశాలలో సోమవారం ప్రదర్శించారు. ఈ డిటిటల్ మేళాను భద్రాచలం ఐటీడీఏ ఏపీఓ జనరల్, ఆర్సిఓ డేవిడ్రాజ్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పిల్లలకు కంప్యూటర్ విద్యను



అందించటం అభినందనీయమన్నారు. ఈ శిక్షణ వారికీ ఎంతగానో ఉపకరిస్తుందని అన్నారు. బాల బాలికలు రూపొందించిన వివిధ ప్రదర్శనలు ఎంతగానో బాగున్నాయని, ఇటువంటి కార్యక్రమాలు పిల్లలో దాగి ఉన్న సృజనాత్మక శక్తిని వెలికి తీయడానికి ఉపకరిస్తాయి అన్నారు. ఐటీసీ ఎంఎస్కే మేనేజర్ జయప్రకాష్ పిల్లలతో మాట్లాడుతూ.. ఆధునిక డిజిటల్ రంగంలో కంప్యూటర్ విద్యా చాలా అవసరం, బాగా నేర్చుకోవాలని చెప్పారు. పిల్లలకి సందర్భంగా సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం గిరిజన గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ ఎం.దేవదాసు, ఐటీసీ ఎంఎస్కే ప్రాజెక్ట్ అధికారి కృష్ణకాశ్యప్, ప్రథమ్ ఇన్ఫోటెక్ ఫౌండేషన్ నిర్వహణ అధికారి లోకరాజు, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ నవీన్, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ నీరజ, హెడ్ మాస్టర్ శ్రీనివాస్, ప్రథమ్ ఇన్ఫోటెక్ ఫౌండేషన్ టీమ్ అలీ, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి రెవిన్యూ మేళా నిర్వహన

## నగర మేయర్ పునుకొల్లు నీరజ

ఖమ్మం కార్పొరేషన్, ఫిబ్రవరి 27, (ప్రభాతవార్త) :




ఖమ్మం కార్పొరేషన్ కార్యాలయం నందు ఈ రోజు ప్రజావాణి, రెవిన్యూమేళా కార్యక్రమాన్ని నగర మేయన్ పునుకొల్లు నీరజ నిర్వహించారు. అనంతరం క్యూఆర్ కోడ్ ఉన్న నోటీసు పత్రాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక క్యూఆర్ కోడ్ను ఏర్పాటు చేసి నీటి బకాయి దారులకు ఇచ్చే నోటీసులో క్యూఆర్ కోడ్ను ఏర్పాటు చేయటం జరిగింది అన్నారు. ఆఫీసుకు రాకుండానే ఆన్లైన్ ద్వారా క్యూఆర్ కోడ్ ను ఉపయోగించుకొని వినియోగదారుని మొబైల్ ఫోన్ ద్వారా స్కాన్ చేసి నీటి పన్ను బకాయిలను సులువుగా జమ చేయవచ్చు అని అన్నారు. ఖమ్మం నగరంలో మొత్తం 40 వేల నీటి పంపు కలెక్షన్లు ఉన్నాయని ఇంకా చెల్లించవలసిన బకాయి ఎనిమిది కోట్ల రూపాయలు ఉన్నదని అన్నారు. బకాయి దారులకు నోటసు అందిన వారం రోజులు మాత్రమే గడువు ఉంటుందని, వారం రోజులలో జమ చేయని యెడల ఇంజనీరింగ్ అధికారుల సహకారంతో వారి యొక్క పంపు కలెక్షను తొలగించబడుతుంది. కావున నగర ప్రజలందరూ ఖమ్మం కార్పొరేషన్ అభివృద్ధికి సహకరించి సకాలంలో బకాయిలను చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు ఉప మేయర్ ఫాతిమా జోహార్ ముక్తార్, సహాయ కమిషనర్. మల్లీశ్వరి, రెవిన్యూ ఆఫీసర్ జి శ్రీనివాస్, ఎఓ వాసుదేవరావు తదితరులు పాల్గొన్నారు.

# డా.ప్రీతి బలవన్మరణానికి కారకుడిని శిక్షించాలి -టీపీటీఎఫ్

దుమ్ముగూడెం, (ప్రభాతవార్త) :



పీజీమెడికో డా.ప్రీతి బలవన్మరణానికి కారణమైన కారకుడిని కఠినంగా శిక్షించాలి టీపీటీఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు డీ.రవి, కే.జోగారావు, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పరిధిలోని కే.రేగుబల్లి ఏజీహెచ్ఎస్ పాఠశాలలో టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. ఒక సాధారణ గిరిజన అమ్మాయి పీజీమెడికోగా ఎదిగి తన లక్ష్యం నెరవేరకముందే నిండు జీవితాన్ని కోల్పోవడానికి కారకుడిని ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షురాలు ఎం.మంజుల, ఉపాధ్యాయులు, జయ, సుజాత, నాగేశ్వరరావు, వార్డెన్ శాలిని తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ ప్రీతికి ఘన నివాళి

కొత్తగూడెం, ఫిబ్రవరి 27 - (ప్రభాతవార్త):



వివిధ జర్నలిస్టుల సంఘాల ఆధ్వర్యంలో డాక్టర్ ప్రీతి మృతికి ఘన నివాళుల ర్పించారు. దోషులను కఠినంగా శిక్షించాలన్నారు. ర్యాగింగ్ కారణంగా డాక్టర్ ధరావత్ ప్రీతి మృతి తీరని లోటని, ప్రీతి మరణానికి కారకుడైన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో బానోత్ వీరు, కల్లోజి శ్రీనివాస్, ఇమంది ఉదయ్కుమార్, పొలిశెట్టి రమేష్, వట్టికొండ రవి, షఫీ, ఈశ్వర్, రమేష్, శంకర్, రాందాస్, అశోక్, చిరు, లక్ష్మణ్, హరి, కోటి, రాము, రామకృష్ణ, సర్వేష్, టీపీజీఎస్ నుంచి గుండపనేని సతీస్, బాబురెడినడ, నాగేశ్వరరావు, కరుణాకర్, ఖాదర్బాబులు పాల్గొన్నారు.

# కొత్తపల్లిలో న్యాయ అవగాహన సదస్సు

దుమ్ముగూడెం ప్రభాతవార్త: స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ వారి ఆదేశాల మేరకు మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్ ప్రథమ శ్రేణి జ్యూడీషియల్ న్యాయమూర్తి ఎం.నీలిమ ఆధ్వర్యంలో కొత్తపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయం నందు న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా భద్రాచలం ప్రథమ శ్రేణి న్యాయమూర్తి ఎం.నీలిమ మాట్లాడుతూ.. ప్రతీ ఒక్కరు చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని అన్నారు. న్యాయవాదులు పామరాజు తిరుమలరావు, పేరాల నాగరాజు బాల్య వివాహాల నిరోధక చట్టం, వరకట్న నిరోధక చట్టం, విద్యాహక్కు చట్టం, పోక్సో చట్టం మొదలైన చట్టాల గురించి గ్రామస్తులకి, విద్యార్థులకు వివరించారు. తహసీల్దార్ సిఐ దోమల రమేష్, కొత్తపల్లి సర్పంచ్, గ్రామస్తులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది, మండల లీగల్ సర్వీసెస్ సభ్యులు ఉబ్బాని రమేష్, ప్రవళిక, కోర్టు సిబ్బంది హెచ్.సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# జీఎం పర్సనల్గా కుమార్రెడ్డికి అదనపు బాధ్యతలు

కొత్తగూడెం, ఫిబ్రవరి 27 - (ప్రభాతవార్త): జీఎం పర్సనల్ (ఈఈ అండ్ సీఎస్ఆర్)గా విధులు నిర్వహిస్తున్న కుమార్రెడ్డికి జీఎం పర్సనల్ (ఐఆర్ అండ్ పీఎం)గా అదనపు బాధ్యతలను అప్పగిస్తూ జీఎం పర్సనల్ కే.బసవయ్య ఉత్తర్వులు జారీ చేశారు. జీఎం పర్సనల్ (ఐఆర్ అండ్ పీఎం)గా ఉన్న ఆనందరావు మంగళవారం పదవీ విరమణ పొందనున్నారు. ఈ సందర్భంగా మార్చి 1వ తేదీ నుంచి కుమార్రెడ్డి అదనపు బాధ్యతలు చేపట్టనున్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంతోనే వైద్య విద్యార్థిని ఆత్మహత్య

పాల్వంచ రూరల్, ఫిబ్రవరి 27 - (ప్రభాతవార్త): మృత్యువుతో పోరాడి వైద్య విద్యార్థిని ప్రీతీ తుది శ్వాస విడవటం అత్యంత బాధాకరమని పాల్వంచ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గద్దల రమేష్ అన్నారు. ఈ మేరకు ఆయన సోమవారం మాట్లాడుతూ... ర్యాగింగ్ నిరోధక చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాకతీయ మెడికల్ కాలేజీలో జూనియర్ విద్యార్థిపై ర్యాగింగ్కు పాల్పడిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలన్నారు. ఇటువంటి సంఘటనలు ఎక్కడ జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే ఇటువంటి సంఘటనలు జరుగుతూ ఉంటాయని అన్నారు.




## నల్ల బ్యాడ్జీలతో విద్యుత్ ఉద్యోగులు నిరసన

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 27:



విద్యుత్ ఉద్యోగులకు పీఆర్సీ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ టీఎస్‌పీఈ జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం మణుగూరు బీటీపీఎస్ నందు పని చేసే ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు నరేష్, వి.ప్రసాద్, బీ.హేమ్లానాయక్, ప్రేమ్‌కుమార్, వీరస్వామి, సాయి, దయాకర్, రమా తదితరులు పాల్గొన్నారు.

## మెడికో ప్రీతి మృతికి కారణమైన వారిని వెంటనే శిక్షించాలి

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 27:

మెడికో ప్రీతి మృతికి కారణమైన వారిని తక్షణమే శిక్షించాలని జాతీయ వినియోగదారుల, మానవ హక్కుల పరిరక్షణ సమితి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు మందడి సంజీవరావు అన్నారు. ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడారు. సీనియర్స్ వేదింపులతో ఆత్యహత్య ఘటన కలిచివేసిందని డాక్టర్ దావత్ ప్రీతినాయక్ మృతికి కారణమైన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఎంతో మంది విద్యార్థులు ర్యాగింగ్ తట్టుకోలేక చదువులకు గుడ్‌బై చెప్పుతున్నారన్నారు. కొందరు మహిళలను వేధింపులకు గురి చేస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నారన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు.

## ప్రజాగోస-భాజాపా భరోసా

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 27:



మణుగూరు పట్టణం కొత్తకొండాపురం గ్రామంలో భారతీయ జనతా పార్టీ(బీజేపీ) ఆధ్వర్యంలో సోమవారం ప్రజాగోస భాజాపా భరోసా కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగా స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లో బీజేపీ, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేర్గు రవీంద్రనాథ్ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలు, ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబ పాలనతో పాటు బీజేపీ అధికారంలోకి వస్తే చేపట్టే కార్యక్రమాల గురించి వివరించారు. ప్రజలు రానున్న కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించి ఇంటికి పంపడం ఖాయమన్నారు. పట్టణ అధ్యక్షులు లింగంపల్లి రమేష్, గిరిజన మోర్చా రాష్ట్ర రాష్ట్ర అధికార ప్రతినిధి ఈసాల వెంకటేశ్వర్లు, ముత్యాల వెంకటేశ్వరరావు, మీసాల దుర్గారావు, బి.రమేష్, నారాణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో యువకుడు మృతి

అశ్వాపురం,ఫిబ్రవరి27,ప్రభాతవార్త.

గుండెపోటుతో యువకుడు మృతిచెందిన ఘటన ఆదివారం రాత్రి మొండికుంటలో జరిగింది.కుటుంబసభ్యుల కథనంమేరకు కొల్లు ఉపేందర్‌రెడ్డి(38)ఆదివారం మధ్యాహ్నం రామచంద్రాపురంలో జరిగిన ఒక కార ్యక్రమానికి హాజరై,తిరిగి మొండికుంటలోని తన స్వగృహం చేరుకున్న కొద్దిసేపటికే గుండెలో నొప్పిగావుందని తెలియజేయడంతో వెంటనే పాల్వంచ తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతిచెందాడన్నారు. మృతుడు పాల్వంచలో మెడికల్ షాపు నిర్వహిస్తున్నాడు.మృతుడికి భార్య, పాప, బాబు వున్నారు.చిన్నవయసులోనే గుండెపోటుతో మరణించడంతో కుటుంబసభ్యుల రోదనలు మిన్నంటాయి.

# ఎన్ని చట్టాలు ఉన్నా...పేదవాడికి న్యాయం జరగడం లేదు

**-ఎస్సీ,ఎస్టీలపై అధికార పార్టీ దాడులు ఆపాలి**

**-బిఎస్‌పి. అల్లెం కోటి**

మణుగూరు రూరల్,ఫిబ్రవరి,27 ప్రభాతవార్త:



ఎన్ని చట్టాలు వచ్చిన,ప్రభుత్వాలు మారిన సామాన్య,పేద వాడికి న్యాయం జరగడం లేదని,ఎస్సీ.ఎస్టీలపై అదికార పార్టీ నాయకుల దాడులు, దౌర్జన్యాలు ఆపాలని బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ అల్లెం కోటి,ఇర్ప రవిలు అన్నారు. సోమవారం జరిగిన సమావేశంలో నాయకులు పాల్గొని మాట్లాడుతూ.. గిరిజన ఎమ్మెల్యే అయ్యి ఉండి కూడా గిరిజనులపై దాడులు జరుగుతుంటే న్యాయం చేయలేక పోవడం దారుణమన్నారు. స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు అయినా బడుగు,బలహీన వర్గాల మీద దాడులు, దౌర్జన్యాలు ఆగడం లేదన్నారు. ప్రభుత్వ అధికారులు ఎవరు అధికారంలో ఉంటే వారి కోసం పని చేస్తున్నారని... అధికారులు తీరు మార్చుకోవాలన్నారు. బహుజన సమాజ్‌పార్టీ బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పాక వెంకటేశ్వర్లు,పీక మల్లికార్జున రావు,విన్సెంట్ తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగును పరిశీలించిన ప్రోగ్రాం అధికారి డాక్టర్ పర్శియా నాయక్

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 27:



మణుగూరు మున్సిపాలిటీలో జరుగుతున్న రెండో దఫా కంటి వెలుగు కార్యక్రమాన్ని సోమవారం కంటి వెలుగు ప్రోగ్రాం అధికారి డాక్టర్ పర్శియా నాయక్ పరిశీలించారు. ఆయన బాలాజీనగర్ నందు ఏర్పాటు చేసిన కంటి వెలుగు కేంద్రాన్ని సందర్శించి పరిశీలించి 18 సంవత్సరాలు నిండిన వారందరికి స్క్రీనింగ్ పరీక్షలు చేయాలని సూచించారు. టీం సభ్యులు సమయ పాలన పాటించాలని, ఆశా కార్యకర్తలు క్యాంపుకు ప్రజలను తరలించాలన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. డాక్టర్ దినేష్, వైద్య సిబ్బంది రాంప్రసాద్, విజయ్, అనసూయ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీలపై అధికార పార్టీ నాయకులు దాడులు

**-బీఎస్పీ పినపాక నియోజకవర్గ నాయకులు ఇంచార్జి అలెం కోటి, ఇర్ప రవి**

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 27:

ఎస్సీ, ఎస్టీలపై అధికార పార్టీ నాయకులు చేస్తున్న దాడులు, దౌర్జన్యాలు నిలిపివేయాలని బీఎస్పి పినపాక నియోజకవర్గ ఇంచార్జి అలెం కోటి, అధ్యక్షులు ఇర్ప రవి అన్నారు. మణుగూరులో సోమవారం జరిగిన ఆ పార్టీ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఇటీవల మణుగూరు మండలంలో రాజీవ్‌గాంధీనగర్ గిరిజన వ్యక్తిపై దాడి జరిగి ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు అయినప్పటికీ ఇప్పటి వరకు అరెస్టు చేయకుండ నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. కొందరు అధికార పార్టీ బలంతో ప్రభుత్వ అధికారులను భయపెడుతూ వారికి అనుకూలంగా లేకుంటే ట్రాన్స్‌ఫర్లు చేయిస్తున్నారన్నారు. కొంతమంది అధికార పార్టీ నాయకులు దళిత, గిరిజనులపై దాడులు చేస్తున్నప్పటికీ వారిపై ఎలాంటి కేసులు, చట్టరీత్య చర్యలు లేకుండా స్థానిక ప్రజాప్రతినిధులు అడ్డుకుంటున్నారని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు పాత వెంకటేశ్వర్లు, మణుగూరు మండల అధ్యక్షులు పీక మల్లిఖార్జునరావు, పినపాక మండల అధ్యక్షులు విన్సెంట్ తదితరులు పాల్గొన్నారు.

# గైర్హాజరు ఉద్యోగులకు కౌన్సిలింగ్

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 27:

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో 2022సంవత్సరంలో విధులకు గైర్హాజరవుతూ కనీసం వంద మస్టర్లు కూడా చేయని ఉద్యోగులకు కుటుంబ సభ్యుల సమక్షంలో సోమవారం మణుగూరు ఓసీ ప్రాజెక్టు ఆఫీసర్ కార్యాలయంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. తొలుత గైర్హాజరు ఉద్యోగుల ఆరోగ్య, ఆర్థిక, కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గైర్హాజరు వలన కలిగే నష్టాన్ని వివరించారు. కారణం లేకుండా విధులకు గైర్హాజరైతే కంపెనీ చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, మణుగూరు ఓసీ పీవో శ్రీనివాసచారి, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ సురేష్, గని మేనేజర్ రాజేశ్వర్‌రావు, పర్సనల్ ఆఫీసర్ రామేశ్వరరావు, వెల్ఫేర్ ఆఫీసర్ అవినాష్, పిట్‌సెక్రెటరీ ఇంతియాజ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ సేవా రత్న అవార్డుకు ఎంపికైన గంటా రాధ

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 27:




మణుగూరు మండలం అన్నారం గ్రామంలోని దానధర్మ ట్రస్ట్ పౌండర్ గంటా రాధ బహుజన సాహిత్యం అకాడమీ వారు అందించే జాతీయ సేవా రత్న అవార్డుకు ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా ఆమె సోమవారం విలేకరులతో మాట్లాడుతూ పినపాక ఏజెన్సీ ప్రాంతంలోని మారుమూల మణుగూరు వంటి ప్రాంతంలో దానధర్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక రకాల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నందున బహుజన సాహిత్య అకాడమీ వారు జాతీయ సేవా రత్నం అవార్డుకు ఎంపిక చేసినట్లు తెలిపారు. వచ్చే నెల 12న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరుపతి నందు నిర్వహించే బహుజన రైటర్స్ 6వ సౌత్ ఇండియా కాన్ఫిరెన్స్ కార్యక్రమంలో సేవారత్న జాతీయ అవార్డును అందజేయనున్నారన్నారు. ఇటీవల హైద్రాబాద్‌లో అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షులు నల్లా రాధకృష్ణ చేతుల మీదుగా అవార్డు ఎంపిక పత్రం అందుకున్నట్లు ఆమె తెలిపారు.




# సామాజిక సంక్షేమమే ధ్యేయంగా సింగరేణి సేవ

## పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించిన ఎమ్మెల్యే

**ఇల్లెందు, ప్రభాతవార్త :**

సామాజిక సంక్షేమమే ధ్యయంగా సింగరేణి ప్రభావిత పరిసర ప్రాంత అభివృద్ధి లక్ష్యంగా ఇల్లెందు మండలంలోని నాలుగు పంచాయతీల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ అన్నారు. సింగరేణి జేకే-5 ఓసీ ఆధ్వర్యంలో సోమవారం ఇల్లెందు మండలంలోని నాలుగు గ్రామ పంచాయతీల్లో సింగరేణి డీఎంఎఫ్టి నిధులతో సుమారు రూ.నాలుగు కోట్ల వ్యయంతో



నిర్మించిన పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సింగరేణి పుట్టినిల్లు అయిన ఇల్లెందు ప్రాంతం అభివృద్ధిలో చాలా వెనుకబడి ఉన్నప్పటికీ సింగరేణి ప్రభావిత పరిసర ప్రాంత గ్రామ పంచాయతీల్లో డీఎంఎఫ్టి నిధులతో కమ్యూనిటీ హాల్స్, సీసీ రోడ్లు, ఆర్వో ప్లాంట్, పార్క్, పోలార్ ప్లాంట్ని సింగరేణి సంస్థ నిర్మించడం అనేది హర్షించదగ్గ విషయమన్నారు. ఇల్లెదు వ్యాప్తంగా నల్ల బంగారం విస్తరించి ఉన్నప్పటికీ అభివృద్ధిలో మాత్రం సింగరేణి యాజమాన్యం పూర్తి స్థాయిలో సింగరేణి ప్రభావిత ప్రాంతాలపై దృష్టి సారించి ప్రభావిత ప్రాంతాలను అభివృద్ధిలో ముందంజలో ఉంచే విధంగా సంస్థ చూడాలని ఎమ్మెల్యే కోరారు. ఇప్పటికే డీఎంఎఫ్టి నిధుల ద్వారా పలు అభివృద్ధి కార్యక్రమాల పనులు నిర్వహించుకున్నప్పటికీ మారుమూల గ్రామ పంచాయతీల్లోని ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా పలు రకాల నిర్మాణాలను నిర్మించడం అనేది గొప్ప విషయమన్నారు. సింగరేణి డైరెక్టర్ పా బలరాం మాట్లాడుతూ 130 ఏళ్ల చరిత్ర కలిగిన సింగరేణి ఎన్నో కుటుంబాలకు తరతరాలుగా వంశపారపర్యంగా వెన్నుదన్నుగా ఉంటూ సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. ఈరోజు ప్రజల సహకారంతో ప్రజలకు ఉపయోగపడే విధంగా ఎన్నో రకాల మౌలిక సదుపాయాలు కలిగించేందుకు సింగరేణి సంస్థ ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని, ప్రజలు సింగరేణి సంస్థని కోరుకుంటుందని బలరాం తెలిపారు. ఇప్పటికే సింగరేణి సంస్థ పరిసర ప్రాంత ప్రజల కోసం ఎన్నో సామాజిక సంక్షేమ కార్యక్రమాలు, పర్యావరణ రహిత కార్యక్రమాలు చేపట్టడమే కాకుండా ప్రత్యేకంగా యువత కోసం ఎన్నో ఉపాధి శిక్షణ కార్యక్రమాలు చేపట్టిందని తెలిపారు. ఈ ప్లాన్ కింద సీఎస్పి బస్తీలో రూ.10లక్షలతో పబ్లిక్ పార్క్, రూ.22 లక్షలతో కమ్యూనిటీ హాల్, రూ.22.50 లక్షలతో



సిమెంట్ కాంక్రీట్ రోడ్లు, రూ.7.5 లక్షలతో తాగునీటి ప్లాంట్, రూ.8 లక్షలతో పాఠశాల భవనం, రూ.5.32 లక్షలతో సోలార్ లైటింగ్ టవర్స్, విజయలక్ష్మి నగర్ పంచాయతీలో రూ.12.5 లక్షలతో సిమెంట్ కాంక్రీట్ రోడ్డు, తిలక్నగర్ పంచాయతీలో రూ.22 లక్షల వ్యయంతో కమ్యూనిటీ హాలు, రూ.8 లక్షలతో పాఠశాల భవనం, రూ.5.32 లక్షలతో సోలార్ లైటింగ్ టవర్లు, రొంపేడు పంచాయతీలో రూ.24 లక్షలతో కమ్యూనిటీ హాల్, రూ.7.50 లక్షలతో తాగునీటి ప్లాంట్, రూ.2 లక్షలతో మూడు సోలార్ లైటింగ్ టవర్లు, రూ.2.50 లక్షలతో హార్వెస్టింగ్ పిట్స్, రూ.15 లక్షలతో రైతుగోదాం, సుభాష్నగర్ పంచాయతీలో రూ.12.5 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం



చేపట్టామని తెలిపారు. అనంతరం సింగరేణి అధికారులు డైరెక్టర్ పా బలరాం, డైరెక్టర్ (ప్రాజెక్టు, ప్లానింగ్) వెంకటేశ్వరరెడ్డి, సింగరేణి ఇల్లెందు ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేమురాజు, ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్



హరిప్రియను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటూజీఎం మల్లారపు మల్లయ్య, అధికారుల సంఘం అధ్యక్షుడు పంజాల శ్రీనివాసు, ఏరియా ఇంజనీర్ జి.ప్రభాకర్రావు, ఎస్ఈ సివిల్ డాక్టర్ ఆదినారాయణ, మహేశ్వర్ (ఎస్టేట్), సీనియర్ పర్సనల్ ఆఫీసర్లు జి.శ్రీహరి, కె.సాయిస్వరూప్, సీఎస్పి బస్తీ సర్పంచి భూక్య రవిబాబు, ఉపసర్పంచి పాసి శ్రీనివాసు, వైస్ఎంపీపీ దాస్యం ప్రమోద్కుమార్, ఇల్లెందు మండల అధ్యక్షుడు శీలం రమేష్, ప్రధాన కార్యదర్శి ఖమ్మంపాటి రేణుక, ఇల్లెందు మండల ఇన్చార్జి యలమద్ది రవి, తిలక్నగర్ సర్పంచి దనసరి స్రవంతి, రొంపేడు సర్పంచి శంకర్, ఎంపీటీసీ దనసరి శాంతమ్మ, సుభాష్నగర్ సర్పంచి వల్లాల మంగమ్మ, విజయలక్ష్మి నగర్ ఉపసర్పంచి తాండ్ర నాగరాజు, విజయలక్ష్మినగర్ గ్రామ శాఖ అధ్యక్షుడు సందరం మహేష్, తిలక్నగర్ జనలర్ జెక్రటరీ వడ్డేపల్లి రాజేశ్వరి, మండల నాయకులు మూడు హనుమాన్, మోతీలాల్, వార్డు సభ్యులు, పరుచూరి వెంకటేశ్వరరావు, అబ్దుల్ నబి, ఎస్కేపాషా, గిన్నారపు రాజేష్, సాత్తల హరికృష్ణ, తాళ్ల శివ పాల్గొన్నారు.

## సమ్మెను విజయవంతం చేయాలి



**కామేపల్లి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:**

అంగన్వాడీల సమస్యలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) కామేపల్లి ప్రాజెక్టు అధ్యక్షురాలు దుగ్గి పాపారాణి డిమాండ్ చేశారు. మార్చి 1,2,3 తేదీలలో రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె నిర్వహిస్తామని తెలిపారు. ఈ మేరకు సమ్మె నోటీసును కామేపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ నారప రాజు దయామణికి సోమవారం లిఖితపూర్వకంగా యూనియన్ పక్షాన అందజేశారు. అనంతరం పాపారాణి మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రాష్టంలోని అంగన్వాడీ ఉద్యోగులకి గ్రాట్యూటీ చెల్లించాలని, వేతనం లో సగం నిర్ణయించాలని, అంగన్వాడీలకు పెన్షన్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. 2018 అక్టోబర్లో కేంద్రం పెంచిన వేతనం అంగన్వాడీ టీచర్స్కి రూ.1500లు, మినీ టీచర్స్కి రూ.1250, హెల్పర్స్కి రూ.750 రాష్ట్ర ప్రభుత్వం ఏరియల్స్తో సహా చెల్లించాలని, మినీ సెంటర్స్ నీ మెయిన్ సెంటర్స్గా గుర్తించి మెయిన్ టీచర్స్గా ప్రమోషన్ ఇవ్వాలని, జీవో నెంబర్ 14.19.8లను వెంటను సవరించాలని, ఆరోగ్య లక్ష్మీ మెనూ చార్జీలు పెంచాలని కోరారు. కామేపల్లి ప్రాజెక్ట్ కార్యదర్శి ఎస్.నాగమణి, వి.స్వరూప, ఎన్.అహల్య, టీ.పద్మావతి, బి.సత్యవతి, ఎం.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ మలవిసర్జన రహిత గ్రామాలుగా తీర్చిదిద్దటమే అందరి లక్ష్యం కావాలి



**కామేపల్లి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:**

స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ్ పై కామేపల్లి రైతు వేదికలో శిబిరం సోమవారం ప్రారంభించారు. మొదటి రోజు బహిరంగ మల విసర్జన రహిత గ్రామాలుగా తీర్చిదిద్దడానికి తర్వాత ఓడిఎఫ్ ప్లస్ గ్రామాలుగా తీర్చిదిద్దడానికి చేయవల్సిన అంశాలు ,విధానాలు (ఒడిఎఫ్ సుస్థిరత, తడి చెత్త, పొడి చెత్త నిర్వహణ, విజువల్ క్లీనేనేస్, విలేజ్ స్వచ్ఛత ప్లాన్) మీద పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేశారు. జిల్లా నుండి వచ్చిన మాస్టర్ ట్రైనర్లు వెంకటపతిరాజు, జక్రియా, అనూష్ ప్రజంటేషన్ చేశారు. మంగళవారం విలేజ్ శానిటేషన్ ప్లాన్ తయారు చేసే భాగంలో గ్రామంలో ప్రతి వాడని తిరిగి సర్వే నిర్వహించి తదుపరి సర్వేలో గమనించిన అంశాల మీద ప్రజంటేషన్ ఇవ్వాల్సి ఉంటుందన్నారు. బుధవారం అందరూ అన్ని గ్రామాలలో గ్రామ పారిశుద్ధ్య ప్రణాళికను తయారు చేసి మండల కేంద్రంలో సబ్మిట్ చేసి దాన్ని పంచాయితీ డెవలప్మెంట్ ప్లాన్లో అప్ డెట్ చేయాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బానోత్ సునీత రాందాస్, ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్, ఎంపీవో జీవీఎస్, ఏపీవో అద్దంకి శ్రీరాణి, సర్పంచ్లు అజ్మీర రాందాస్నాయక్, జె.లూసీ, పంచాయితీ కార్యదర్శులు పెండ్ర అనిల్కుమార్, బి.రవికుమార్, సురేష్, రమేష్, ఈజీఎస్ క్షేత్ర సహాయకులు, కారోబార్లు, పాల్గొన్నారు.

## శతాధిక వృద్ధురాలు మృతి

**కామేపల్లి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:**

శతాధిక వృద్ధురాలు మృతి చెందిన సంఘటన పింజరమడుగు గ్రామ పంచాయితీ పరిధిలోని బద్దుతండాలో సోమవారం చోటు చేసుకుంది ‌. గ్రామస్తుల కథనం మేరకు .భూక్యా సువాలి (101) వయోభారంతో మృతి చెందింది. మృతురాలికి నలుగురు కుమారులు, ముగ్గురు కమార్తెలున్నారు. సువాలి మృతి పట్ల సొసైటీ డైరెక్టర్ గుజ్జర్లపూడి రాంబాబు, సర్పంచ్ గుగులోత్ దేవి, గ్రామ పెద్దలు గుగులోత్ భాషనాయక్, గ్రామస్తులు, గిరిజనులు వారి కుటుంబానికి సంతాపాన్ని సానుభూతిని వ్యక్తం చేశారు.

## ప్రీతి మృతి అత్యంత బాధాకరం

**కామేపల్లి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:**

సీనియర్ వేధింపుతు తాళ్లలేక ఆత్మహత్యాయత్నంకు పాల్పడి కొన ఊపిరితో 5రోజులు పాటు మృత్యువుతో పోరాడి మృతి చెందిన మేడికో విద్యార్ధిని ధారావత్ ప్రీతి నాయక్ మరణ వార్త వినాల్సి వస్తుందని అనుకోలేదని కామేపల్లి బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కన్నమాల రాంబాబు సోమవారం పేర్కొన్నారు. ఆమె మృతి పట్ల తీవ్ర సంతాపంను వ్యక్తం చేశారు. ఆమె మృతి అత్యంత బాధాకరమన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. విద్యార్థి మృతికి కారణమైన వారిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా శిక్షిస్తుందని రాంబాబు తెలిపారు.

## జీవ సంపద వృద్ధి చెందాలంటే నివారణ మాత్రలు తప్పనిసరి : సర్పంచ్

**నాగారం 27 ప్రభాతవార్త**

గొర్రెలు, మేకల జీవ సంపద వృద్ధి చెందాలంటే నట్టల నివారణ మాత్రలు వేయడం తప్పనిసరి అని మామిడిపల్లి సర్పంచ్ బిల్ల పుష్పమాల సత్తిరెడ్డి అన్నారు. సోమవారం నట్టల నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందించే నివారణ మాత్రలను గొర్రెల, మేకల కాపరులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. నివారణ మాత్రలు వేయడం వలన గొర్రెలు, మేకలు ఆరోగ్యంగా బలంగా పెరుగుతాయని దీని ద్వారా సంతానోత్పత్తి అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి బత్తుల రవి, ఎల్ఎస్ఏ మురళీ, మధుసుదన్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## ఫణిగిరి బ్రహ్మోత్సవాల పోస్టరు ఆవిష్కరణ



**నాగారం 27 ప్రభాతవార్త**

నాగారం మండల పరిధిలోని ఫణిగిరి శ్రీశ్రీశ్రీ సీతారామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాల పోస్టరును మంత్రి జగదీష్రెడ్డి, జిల్లా కలెక్టర్ వెంకట్రావ్ సూర్యాపేట మంత్రి కార్యాలయంలో, ాసనసభ్యులు గాదరి కిషోర్కుమార్ తిరుమలగిరి ఎమ్మెల్యే కార్యాలయంలో సోమవారం వేరు వేరుగా ఆవిష్కరించారు. మార్చి 3వ తేది నుంచి 14వ తేది వరకు జరిగే బ్రహ్మోత్సవాలను ప్రజలు భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, ఆలయ కమిటీ చైర్మెన్ ఆవుల సతీష్, వైస్ చైర్మెన్ మామిడి మల్లయ్య, జంపాల రాజు, లాజర్, నాతి మహేష్, కల్లెట్లపల్లి శ్రీనివాస్, శేఖర్రెడ్డి, జాన్వెస్లీ, వెంకటనారాయణ, మాణిక్యం పాల్గొన్నారు.

# రెండు మాసాల్లో జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు: సండ్ర

**కలెక్టర్ పరిధిలోనే లబ్దిదారుల ఎంపిక**

సత్తుపల్లి-ప్రభాతవార్త

ఖమ్మం సభలో ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని అర్హులైన జర్నలిస్టులందరికీ రెండు మాసాల వ్యవధిలో ఇళ్ళ స్థలాలు పంపిణీ చేయడం జరుగుతుందని, ఎంఎల్ఏ సండ్ర.వెంకటవీరయ్య చెప్పారు. పట్టణంలోని మాధురీ పంక్షన్ హాల్‌లో టియుడబ్ల్యుజె(ఐజెయు) వర్కింగ్ జర్నలిస్టుల డివిజన్ మహాసభ సోమవారం జరిగింది. సీనియర్ జర్నలిస్ట్ ఖాదర్‌బాబా అధ్యక్షత వహించిన ఈ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సండ్ర మాట్లాడుతూ.,ఖమ్మం సభలో గత నెల 18న ముఖ్యమంత్రి కెసిఆర్ ఇచ్చిన హామీ మేరకు ఆమేరకు ప్రభుత్వం జీఓ కూడా విడుదల చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. సత్తుపల్లి నియోజకవర్గంలో పనిచేస్తున్న ప్రింట్ అండ్ ఎల్రక్టానిక్ మీడియాలోని అర్హతగల వారందరికీ ఈ సదుపాయం అందుతుందని పేర్కొన్నారు.



ఇప్పటికే పెనుబల్లిలో స్థల సేకరణ పూర్తికాగా, సత్తుపల్లిలో 70శాతం అందుబాటులోకి వచ్చిందన్నారు. కల్లూరు-తల్లాడ-వేంసూరు మండలాల్లో స్థలసేకరణ సమస్యగా ఉన్నప్పటికీ, ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషిస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ ప్రక్రియ మరో రెండుమాసాల్లో పూర్తిచేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. తదుపరి లబ్దిదారుల ఎంపిక బాధ్యత జిల్లా కలెక్టర్ చూస్తారని, జర్నలిస్టుల కోసం సర్కార్ రూ.100 కోట్లు కేటాయించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ప్రజాస్వామ్యంలో మూలస్థంభమైన మీడియా (ప్రింట్‌మరియు ఎల్రక్టానిక్) పెనుసవాళ్ళను ఎదుర్కొంటున్నదని, అందువల్ల తాను ఎల్లప్పుడూ వీరిపట్ల అనుకూలంగా ఉంటున్నట్లు వీరయ్య పేర్కొన్నారు. ఈ సమావేశంలో టియుడబ్ల్యుజె రాష్ట్ర ఉపాధ్యక్షులు రాంనారాయణ, సీనియర్ జర్నలిస్టు మొయుద్దీన్, వనం వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు ఏనుగు వెంకటేశ్వరరావు, సైదులు, వెంకటరావు, మురారి, పురుషోత్తం తదితరులు జర్నలిస్టుల సమస్యలను వివరించారు. ప్రింట్‌మీడియా అధ్యక్షునిగా నిమ్మగడ్డ శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి భాస్కరరావులను ఎన్నుకోగా, ఎల్రక్టానిక్ విభాగం నుంచి అధ్యక్షునిగా కె సతీష్, ప్రధాన కార్యదర్శిగా బి రామకృష్ణని, డివిజన్ కమిటీలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ ఛైర్మెన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, మున్సిపల్ ఛైర్మెన్ కూసంపూడి మహేష్, ఆత్మా ఛైర్మెన్ హరికృష్ణారెడ్డి, జర్నలిస్టులు రామారావు పాల్గొనగా, సీనియర్ జర్నలిస్టులు భవానీశంకర్, రాఘవాచారి లను సన్మానించారు.






## సర్వజ్ఞ విద్యార్థుల ఉత్తమ ప్రతిభ

ఖమ్మం విద్యావిభాగం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :

విజయ, మాదవి సాంస్కృతిక అకాడమి, హైదరాబాదు వారి ఆధ్వర్యంలో ఈ నెల 25,26 తేదీలలో నిర్వహించిన డ్యాన్స్ ఫెస్టివల్‌లో స్థానిక ఖమ్మం వీడీవోస్ కాలనీలోని సర్వజ్ఞ పాఠశాల విద్యార్థులు జి మాన్వి 4వ తరగతి, కె లక్షణ్యా 4వ తరగతి, ఏనుగుల వర్ష 3వ తరగతి విద్యార్థులు అద్భుతమైన ప్రతిభకనబరచి పలువురి ప్రశంసలు అందుకున్నారు. విద్యార్థులు అద్భుత ప్రదర్శనకు అభినందన పత్రం,ఆదియోగ పుస్కారా జ్ఞాపికను బహుకరించారు. ఈ సందర్భంగా సర్వజ్ఞ పాఠశాల డైరెక్టర్‌న ఆర్వీ నాగేంద్రకుమార్ మాట్లాడుతూ.... తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు డ్యాన్స్ ఫెస్టివల్‌లో పాల్గొని అద్భుతమైన ప్రతిభను కనబరచడం చాలా ఆనందంగా ఉందని, తమ విద్యార్థులు చదువుతో పాటు డ్యాన్స్, స్కేటింగ్, అనేక ఇతర అంశాలు నేర్చుకోవడం తమకెంతో గర్వంగా ఉందని అన్నారు. ఇలాంటి కార్యక్రమాల వలన సాంస్కృతి, సాంప్రదాయాలను పరిరక్షించడం చిన్నారులకు చిన్నతనం నుండే మన సంస్కృతిపై మక్కువను పెంచడంలో ఎంతో తోడ్పతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాలన్స్, ఉపాధ్యా, ఉపాధ్యాయేతర బృందం పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## తెలంగాణలో మహిళలు విద్యార్థినీలకు భద్రత లేదు

మధిర, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :

వైద్య విద్యార్థినీ ధారావత్ ప్రీతి ఆత్మహత్యకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని ఆమె కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఎదురుగా రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా ర్యాగింగ్ భూతం దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈసందర్భంగా ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్ మాట్లాడుతూ... కేఎంసి పీజీ వైద్య విద్యార్థిని దారావత్ ప్రీతి మరణించడం బాధాకరమన్నారు. ఈ సంఘటనలో యూనివర్సిటీ అధికారుల నిర్లక్ష్యం ఉందన్నారు. తక్షణమే సీనియర్ విద్యార్థి అయినటువంటి సైఫ్‌ను వెంటనే శిక్షించాలని, కేసును పారదర్శకంగా విచారణ చేయాలని, ప్రీతి కుటుంబాన్ని ఆదుకోవాలని తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహిళలు, విద్యార్థినీలు రక్షణకు ఉన్న చట్టాలను కఠినంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షాన రాష్ట్రంలో అన్ని విద్యార్థి సంఘాలను కలుపుకుని పెద్ద ఎత్తున ఆందోలనలు నిర్వహిస్తామని ఆయన



అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు షేక్ నాగుల్ మీరా, ఏఐఎస్ఎఫ్ మధిర నియోజకవర్గ నాయకులు సాయిగోపి, మండల నాయకులు వెంకట్, నాగార్జున, సుమంత్, శ్రావణ్, సందీప్, రోహిత్, ప్రసాద్, ప్రణయ్, స్వాతి, మౌనిక కీర్తి వేదన తదితరులు పాల్గొన్నారు.

## ప్రీతి మృతి కారకులను ఉరితీయాలి

ఖమ్మం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :

కాకతీయ మెడికల్ పిజి విద్యార్థి ప్రీతి మృతికి కారకుడైన భావిస్తున్న సైఫ్‌ను బహిరంగంగా ఉరితీయాలని సోమవారం ఇక్కడి అంబేద్కర్ సెంటర్‌లో బిసి ఎస్‌సి ఎస్టీటి , మైనార్టిల సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. సంఘం జిల్లా చైర్మెన్ డాక్టర్ కెవి కృష్ణారావు మాట్లాడుతూ విద్యార్థి ప్రీతి సైఫ్ తనను వేధిస్తున్నాడని ప్రిన్సిపల్, హెచ్ఓడిలు చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం వహించినట్లుగా ఆరోపణలు వస్తున్న నేపధ్యంలో ఆ ఇద్దరిని తక్షణం విధుల నుంచి తొలగించి విచారణ చేయాలన్నారు,. ప్రీతి మరణంపై బంధువులు, తల్లిదండ్రులు అనేక అనుమానాలు వ్యక్తం చేస్తున్ననేపధ్యంలో సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించాలని డిమాండ్ చేశారు. ఇటువంటి ఘటనలు జరగకుండా ఉన్న చట్టాల స్థానంలో ప్రత్యేకమైన చట్టాలు చేసి దోషులను కఠినంగా



శిక్షించాలన్నారు., ఈకార్యక్రమంలో సంఘం కన్వీనర్ జి.వీరభద్రం, కో కన్వీనర్లు బాదావత్ భద్రునాయక్, షేక్ అబ్దుల్ రహమాన్, పెరుగువెంకటరమణ, ఎన్ సంజీవరావు, న్యాయవాది నజీమా, దాసరి శ్రీను, భూక్యా ఉపేంద్ర,తదితర నాయకులు పాల్గొన్నారు.,

## యమహా మోటార్‌కు 20మంది ఎస్‌బిఐటీ విద్యార్థులు ఎంపిక

ఖమ్మం విద్యావిభాగం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :



ప్రముఖ బహుళజాతి కంపెనీ యమహా మోటార్ ఎల్రక్టానిక్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడన చెన్నై క్యాంపస్ డ్రైవ్‌లో 20మంది ఎస్‌బిఐటీ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ సోమవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా బీటెకన ఈఈఈ, ఈసీఈ, మెకానికల్ విభాగాలకు చెందిన విద్యార్థినుల కోసం కంపెనీ డ్రైవ్ నిర్వహించి వివిధ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన వారిని ఎంపిక చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ డ్రైవ్ కు 130మంది విద్యార్థులు హాజరు కాగా ఈసీఈ నుండి 10మంది, ఈఈఈ నుండి 6గురు, మెకానికల్ నుండి 4గురు విద్యార్థినులు కంపెనీ ఉద్యోగానికి ఎంపికైనట్లు వెల్లడించారు. వీరికి వార్షిక వేతనంగా రూ. 3.2లక్షలు లభిస్తాయని ఆయన తెలిపారు. అనంతరం కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంటన డా॥ జి ధాత్రీ మాట్లాడుతూ.... కళాశాలలో కోర్ గ్రూపులు అయిన ఈసీఈ, మెకానికల్, సీవిల్, ఈఈఈ విద్యార్థుల కోసం భవిష్యత్తులో కూడా మరిన్ని డ్రైవ్‌లు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కావున విద్యార్థులు సిద్ధంగా ఉండాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా॥ జి రాజ్‌కుమార్ మాట్లాడుతూ.... విద్యార్థులు కేవలం ఐటీ రంగం లోనే కాకుండా ఎలక్ట్రికల్, ఎల్రక్టానిక్స్, సివిలన, మెకానికల్ తదితర కోర్ గ్రూపుల్లో మెరుగైన ప్రతిభ కనబరిచి ఆయా కంపెనీలకు ఎంపికౌతున్నందుకు అభినందనలు తెలిపారు. అనంతరం కంపెనీ హెచ్‌ఆర్ జిఎం వి సంపత్‌కుమార్, సీనియర్ హెచ్‌ఆర్‌కె సాయి, నికిత్, అసోసియేట్ హెచ్‌ఆర్ కె రామ్మోహన్‌లను యాజమాన్యం ఘనంగా సత్కరించింది. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ గంధం శ్రీనివాసరావు, ఎకాడమిక్ డైరెక్టర్స్ ఎవివి శివ ప్రసాద్, జి ప్రవీణ్‌కుమార్, డా॥ జి సుభాష్‌చందర్, డా॥ జె రవీంద్రబాబు, హెచ్‌వోడిలు డా॥ కె అమిత్ బిందాజ్, డా॥ టి చరణ్‌సింగ్, టీపీఓలు మల్లిఖార్జున్, ఎన్ సవిత తదితరులు పాల్గొన్నారు.

## దెందుకూరు వద్ద గుర్తు తెలియని వ్యక్తి అనుమానాస్పద మృతి

మధిర, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :

మండల పరిధిలోని దెందుకూరు గ్రామ శివారు సాగర్ కాల్వ ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తి అనుమానస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన సోమవారం వెలుగు చూసింది. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. సుమారు 55ఏళ్ళ వయస్సు గల వ్యక్తి చనిపోయి పడి ఉన్నాడని గ్రామానికి చెందిన రైతులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం తెలుసుకున్న రూరల్ ఎస్సై నరేస్ సంఘటన స్థలానికి చేరుకొని పంచనామా నిర్వహించారు. సదరు వ్యక్తి నలుపు, ఆకుపచ్చ రంగు గల లుంగీ ధరించి ఉన్నాడని, తెలుపు కలర్ బనియన్ ధరించి, లేత గోధుమ రంగు ఖద్దర్ హెల్ఫ్ షర్టు ధరించి ఉన్నాడనీ గుర్తించినట్లు ఎస్సై తెలిపారు. అతని షర్టు జేబులో రుద్రాక్ష మాల ఉన్నది. నలుపు రంగు డ్రాయర్ ధరించి ఉన్నాడు. కుడిచేతి ఉంగరపు వేలు పైన గనుపు గతంలో కట్ అయినట్లుగా ఉంది. తెలుపు ఆకుపచ్చ టవల్ ఉన్నదన్నారు.



సదరు వ్యక్తినీ గుర్తించిన వారు గాని తెలిసినవారు. గానీ ఎవ్వరైనా ఉంటే ఈ 8712659162, 8333క9553664కు ఫోన్ సమాచారం అందించాలని ఎస్సై నరేష్ కోరారు.

# తెలంగాణ ఉద్యమ దిక్సూచి బియ్యాల జనార్ధన్

**మహబూబాబాద్, ఫిబ్రవరి27, ప్రభాతవార్త:** తెలంగాణ ఉద్యమానికి నాంది పలికిన ఉద్యమ దిక్సూచి ప్రొఫెసర్ బియ్యాల జనార్ధన్ అని నలంద డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ దోలి సత్యనారాయణ అన్నారు. సోమవారం బియ్యాల చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో కీలకంగా పనిచే స్తూ ఆ ప్రొఫెసర్ జయశంకర్, కాళోజీలతో కలిసి నిరంతరం కృషిచేసి అంతర్జాతీయ వేదికల మీద తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను వివరించడంలో కీలకపాత్ర పోషించాడన్నారు.

# అండర్ బ్రిడ్జి, వాటర్ సమస్యను పరిష్కరించాలని ఎంపి నామాకు వినతి

కారేపల్లి, ప్రభాతవార్త, ఫిబ్రవరి 27

సింగరేణి మండలం గాదెపాడు రహదారి మార్గంలో చల్లపల్లి వద్ద నిర్మాణం పూర్తిచేసుకున్న అండర్‌బ్రిడ్జి కింద నీరు నిల్వ ఉండటంతో ప్రజలకు ఇబ్బ ందికరంగా మారిందని ఆ సమస్యను పరిష్కరించాలని కోరుతూ పలువురు బిఆర్ఎస్ నేత బత్తుల శ్రీనివాసరావు



ఆధ్వర్యంలో ఖమ్మం ఎంపి నామా నాగేశ్వరరావుకు వినతిపత్రం అందజేసారు. ఇటీవల గాదెపాడు-చల్లపల్లి రహదారి మార్గంలో రైల్వేశాఖ అండర్ బ్రిడ్జినిర్మాణం పూర్తిచేసారు. అయితే అండర్ బ్రిడ్జి వద్ద వర్షాకాలంలో



వరదనీరు బయటకు వెళ్లే మార్గంలేక బ్రిడ్జి కింద నిల ్వ ఉంటుంది. దీంతో ఈ ప్రాంతంలో వాహనాల రాకపోకలకు తీవ్ర అడ్డంకిగా మారింది. నీరు పోయేందుకు సరైన డ్రైన్ మార్గం లేకపోవడంతో వాహన దారులు, రైతులు ఇబ ్బందులు పడుతున్నారు. ఈ విషయమై రైల్వే అధికారులకు తెలిపినా ఎవరూ పట్టి ంచుకోలేదని ఈ ప్రాంత ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అదేవిధంగా గాదెపాడులో విద్యుత్ స్తంబాల ఏర్పాటుతో పాటు పలు పంచాయతీలలో సిసి రహదారుల నిర్మాణానికి నిదులు మంజూరు చేయాలని ఎంపిని కోరారు. కాగా మాణిక్యారం-చింతలపాడు గ్రామాల మద్య బిటి రహదారి ఏర్పాటుతోపాటు మట్లగూడెం, ఒడ్డుగూడెం, డొంకరహదారి మార్గాన్ని పార్మేషన్ చేయడం చేపట్టాలని ఎంపిని కోరగా ఎంపి నిధుల నుండి సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో నర్సి ంగ్ శ్రీనివాసరావు, దేగల ఉపేందర్, కేలోతు స్వప్న



సూర్యకుమార్, వెంకటమ్మ, నామా శంకరన్న, ఎర్రబెల్లి రఘు, ఎంపిటిసి శివరాత్రి పార్వతి అచ్చయ్య పాల్గొన్నారు.




# వైరా లయన్స్‌క్లబ్‌కు అవార్డుల పంట

## పలు సేవలకు అవార్డులు

వైరా, ఫిబ్రవరి27,ప్రభాతవార్త:

లయన్స్‌క్లబ్ ఆఫ్ వైరాకు తల్లాడలో ఆదివారం జరిగిన రీజియన్ 1, రీజియన్ 2 క్లబ్‌ల దారా రీజియన్ మీట్‌లో 9 అవార్డులు లభించాయి. రీజియన్ చైర్మన్ దారా శ్రీనివాసరావు చేతుల మీదుగా ఈ అవార్డులను అందుకున్నారు. రీజియన్ మీట్‌కు ముఖ్య అతిధిగా వరంగల్ జిల్లా ఫాస్ట్ గవర్నర్ పోకల చందర్ పాల్గొని మాట్లాడుతూ రీజియన్‌లో జోన్ 1, జోన్ 2లో ఉన్న 9క్లబ్‌లు మంచి సేవలు అందించాయని, వారి సేవలు అమోఘమైన కార్యక్రమాలు చేసి నెంబర్ వన్‌లో ఉంచామని అన్నారు. సమాజంలో అట్టడుగున ఉన్న ప్రజలకు సేవలు అందించాలని, దీంతో పాటుగా లయన్స్‌క్లబ్



ఇంటర్నేషనల్ పిలుపు మేరకు ప్రతి క్లబ్ చైల్డ్ వుడ్ క్యాన్సర్‌పై అవగాహన కల్పించి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. అనంతరం రీజియన్ అడ్వైజర్ ఫాస్ట్ జిల్లా గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రతి క్లబ్‌లు క్వాలిటీ కార్యక్రమాలు చేసి సేవలందించి తృప్తి చెందాలని సూచించారు. రీజియన్‌లో ఉన్న క్లబ్‌లు చేస్తున్న సేవలను అభినందించారు. రాబోయే 4 నెలల కాలంలో



కూడదా సమాజంలో ఉన్న నిరుపేదలకు సేవలు అందించాలని పిలుపునిచ్చారు. రీజియన్ మీట్‌లో అవార్డులు అందుకున్న క్లబ్‌లను ఆయన ప్రశంసించారు. సభ కార్యక్రమం అనంతరం 350 కార్యక్రమాలు నిర్వహించిన వైరా లయన్స్‌క్లబ్ 8 నెలల కాలంలో పర్మినెంట్ ప్రాజెక్టులు చైల్డ్ హుడ్ క్యాన్సర్ లియో క్లబ్ స్పాన్సర్స్‌తో పాటుగా దివ్యాంగులకు ట్రైసైకిళ్ళు, వీల్‌చైర్లు, నిరుపేద మహిళలకు కుట్టుమిషన్‌లు, వీధి వ్యాపారులకు గొడుగులు, తోపుడు బండ్లు, నిత్య ఉచిత అల్పాహార కార్యక్రమాలు, అనారోగ్యం సమస్యలతో బాధపడుతున్న వారికి ఆర్థిక సాయం అందించడంతో పాటుగా క్యాలెండర్ ఈవెంట్స్ ఎన్విరాన్మెంట్ గాను బెస్ట్ క్లబ్ కమిటీ ప్రెసిడెంట్ బెస్ట్ సెక్రటరీ ఫస్ట్ బెస్ట్ ట్రెజరర్ డిస్ట్రిక్ట్ క్లబ్‌లు కోఆర్డినేటర్ అవార్డులను బెస్ట్ ఫస్ట్ బ్యానర్ ప్రెజెంటేషన్ అవార్డులను



అంద్యక్షులు చింతోజు నాగేశ్వరరావు అందుకున్నారు. నూతన వైరా గ్రేట్ విజన్ క్లబ్‌లు 8 నెలల కాలంలో 70 సేవా కార్యక్రమాలు నిర్వహించి లయన్స్‌క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ కార్యక్రమాలు నమోదు చేసిన సెక్రటరీ తోటకూర శ్రీకాంత్‌కు 2 బెస్ట్ సెక్రటరీ అవార్డును బెస్ట్ జోన్ చైర్మన్ అవార్డును లగడపాటి ప్రభాకర్ అందుకున్నారు. ఈ కార్యక్రమంలో విడిజి1 సిహెచ్.శివప్రసాద్, విడిజి2 యారాల ప్రభాకర్‌రెడ్డి, జిఎస్టీ కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు, జోన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్, ఫాస్ట్ జిల్లా గవర్నర్‌లు వెంపటి లక్ష్మీనారాయణ, మోతుకూరు మురళీధర్‌రావు, అచవరపు రాఘవరెడ్డి, అమృతవల్లి కోటేశ్వరరావు, నల్లమల ప్రసాదరావు, మైక్రో క్యాబినెట్ సభ్యులు వనమా విశ్వేశ్వరరావు, డాక్టర్ భూమాత కృష్ణమూర్తి, జిల్లా సెక్రటరీ కమ్యూనిటీ సర్వీసెస్ నంబూరి మధు, జిల్లా మహిళా కోఆర్డినేటర్ మాదినేని సునీత, రీజియన్ సెక్రటరీ పెనుగొండ



ఉపేంద్రరావు, జిల్లా కమిటీ సభ్యులు నూకల ప్రసాదరావు, నూకల శ్రీనివాసరావు, గజ్జల కృష్ణమూర్తి, ఏడునూతల బుచ్చిరామారావు, సభ్యులు ఏపూరి రాజారావు, ఎంజెఎఫ్ కట్టా శేఖర్‌బాబు, నాళ్ళ నాగేశ్వరరావు, నాగమల్లేశ్వరి, నంబూరి విజయరాణి, చింతలపూడి వెంకటేశ్వరరావు, అబ్బూరి రమేష్, కాటేపల్లి రామకృష్ణ, వజినేపల్లి చక్రవర్తి, కెవి.సుబ్బారావు, మిట్టపల్లి సత్యంబాబు, చెరుకూరి శ్రీనివాసరావు, కొత్తా వెంకటేశ్వరరావు, పులి కృష్ణార్జునరావు, వుంద్రు వరలక్ష్మి, లగడపాటి రాజ్యలక్ష్మి, తోటకూర శ్రీకాంత్, గంగవరపు కిషన్‌రాయి, ఉయ్యూరు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ మీటర్ రీడర్స్ యూనియన్ కలెక్టర్‌కు వినతిపత్రం

**వైరా, ప్రభాతవార్త:** వైరా విద్యుత్‌శాఖలో 19 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ విద్యుత్ మేటర్ రేడింగ్ కార్మికుల బయోడేటా స్వీకరించాలని , ప్రభుత్వ రంగ సంస్థ విద్యుత్ మీటర్ రీడింగ్ తీయు పనిచేస్తున్నామని, 220 మంది సభ్యులు ఈపిఎఫ్, ఈఎస్ఐ బ్యాంకుల ద్వారా జీతాలు కలిగి ఉన్నామని, ఎన్నెన్నో కష్టాలు భరిస్తూ చాలించాలని, జీతాలతో కుటుంబా ను పోషిస్తున్నామని, కరోనా సైతం ఎదుర్కొని విద్యుత్ సంస్థలో గుండెకాయలుగా విధులు నిర్వహిస్తున్నామని, కాని విద్యుత్ శాఖలో యాజ మాన్యం మిమ్మల్ని గుర్తించడం లేదని, దిక్కుతో చని స్థితిలో ముఖ్యమంత్రి అన్ని ప్రభుత్వ రంగ సంస్థలో ఔట్‌సోర్సి ంగ్ కాంట్రాక్ట్ థర్డ్ పార్టీ కార్మికుల వివరాలు స్వీకరించాలని కోరారు.

## నేడు ఉపాధి చట్టంపై సామాజిక తనిఖీ

కారేపల్లి, ప్రభాతవార్త, ఫిబ్రవరి 27

సింగరేణి మండలంలో జాతీయ ఉపాధి హామీ పథకానికి సంబందించి నిర్వహించిన పనులపై కారేపల్లిలో మంగళవారం ప్రజావేదిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపిడివో చంద్రశేఖర్ తెలిపారు. కారేపల్లిలో సోమవారం విలేకరులతో మాట్లాడుతూ 14వ విడుత సామాజిక తనిఖిలో బాగంగా వివిధ పంచాయతీలలో జరిగిన ఉపాధి హామీ పనులకు సంబందించి సంక్షిప్త నివేదిక ఉంటుందన్నారు ఆయా శాఖల అధికారులు ఉదయం 10 గంటలకు కారేపల్లిలో లక్ష్మీనరసింహా గార్డెన్‌కు హాజరు కావాలని కోరారు. గత వారం రోజులుగా వివిధ పంచాయతీలలో ఉపాధి హామీ పనులపై ఆడిటర్లు నివేదికలు తయారు చేసినట్లు చెప్పారు.

## ఓణీల వేడుకల్లో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు



కారేపల్లి, ప్రభాతవార్త, ఫిబ్రవరి 27

సింగరేణి మండలం సీతారాంపురం పంచాయతీ శాంతినగర్‌కు చెందిన బచ్చల నరసింహారావు కుమార్తె దివ్య ఓణీల అలంకరణ వేడుకకు సోమవారం బిఆర్ఎస్ పార్టీ నేతలు హాజరై చిరంజీవిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పెదబోయిన ఉమాశంకర్, అజ్మీర వీరన్న, ఎంపిటిసి బానోతు రమేష్, సర్పంచ్‌లు మాలోతు కిషోర్, బానోతు కుమార్, మొగిలి ఆదినారాయణ, సొసైటీ డైరక్టర్లు అడ్డగోడ అయిలయ్య, తోటకూరి రాంబాబు, మర్స కట్ల రోశయ్య, నాయకులు బత్తుల శ్రీనివాసరావు, అడపా పుల్లారావు, సతీష్, బిక్కులాల్, వాంకుడోతు నరేష్, ఎర్రబెల్లి రఘు,బానోతు కోటి, భూక్యా రాంకిషోర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సైఫ్‌కు ఉరిశిక్షకు విధించాలి



కారేపల్లి, ప్రభాతవార్త, ఫిబ్రవరి 27

డాక్టర్ ప్రీతి మృతికి కారకుడైన సైఫ్‌కు ఉరిశిక్ష విదించాలని కోరుతూ సోమవారం కారేపల్లి ఉన్నత పాఠశాలలో బోజన విరామ సమయంలో ఉపాధ్యాయ సంఘాల ఆద్వర్యంలో నల్లబ్యాడ్జిలు ధరించి నిరసన కార్యక్రమం నిర్వహించారు. సంఘ నేతలు మాట్లాడుతూ సమాజంలో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్ధులు జూనియర్‌లను వేదించటం సబ్య సమాజం తలదించుకునేలా ప్రవర్తించటం బాధాకరమన్నారు. కఠినమైన చట్టాలను ఉపయోగించి ర్యాగింగ్‌లకు పాల్పడ్డవారిని కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ నేతలు భూక్యా మంగ్యానాయక్, శ్యాంలాల్, వీరునాయక్, బన్సీలాల్, బి మంగ్యాలాల్, మద్దినేని నాగేశ్వరరావు, వెంకటరెడ్డి, కేశవరావు, గుత్తా శ్రీనివాసరావు, హరీష్, శోభారాణి, శ్రీలక్ష్మి, మృదుభాషిణి, పద్మ పాల్గొన్నారు.

## ర్యాగింగ్‌కు పాల్పడిన వ్యక్తులను ఉరితీయాలి

కారేపల్లి, ప్రభాతవార్త, ఫిబ్రవరి 27



వివిధ కళాశాలల్లో ర్యాగింగ్‌కు పాల్పడుతున్న వ్యక్తులను ఉరితీయాలని మండల బిఆర్ఎస్‌పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన్న అన్నారు. సోమవారం కారేపల్లి బస్టాండ్ సెంటర్‌లో నల్లబ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేసారు. సీనియర్ విద్యార్ధుల ర్యాగింగ్‌కు పాల్పడి ఐదురోజుల పాటు నరకయాతన అనుభవిస్తూ మృతిచెందిన దారావత్ ప్రీతి ఆత్మకు శాంతి కలగాలని అన్నారు. ర్యాగింగ్‌కు పాల్పడిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మత్రునాయక్, వాంకుడోతు సక్రు, బూక్యా రాంకీ, గుగులోతు గన్జీలాల్, భూక్యా రాంకిషోర్, జర్పుల ప్రసాద్, మాలోతు హున్యా, రమేష్, జర్పుల రవి, బానోతు రాందాస్, అజ్మీర కిషోర్, అశోక్, కిరణ్, జూపల్లి రాము తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ విజన్ వల్లనే తెలంగాణ అభివృద్ధి

## - రైతుబంధు దేశానికే ఆదర్శం-రైతుబిడ్డగా కష్టాలు తెలుసు : నామా



**కల్లూరు, ఫిబ్రవరి 27, (ప్రభాతవార్త)**

సీఎం కేసీఆర్ పారదర్శక పాలన, విజన్ వలన 70 ఏళ్ళలో జరగని అభివృద్ధి కేవలం 9 ఏళ్ళలోనే జరిగిందని బీఆర్ఎస్ లోక్ సభా పక్షనేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వరరావు అన్నారు. సోమవారం ఎంపి నామా, ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కల్లూరు మండల పరిధిలోని కల్లూరు, కప్పలబంధం, బత్తులపల్లి, గోకవరం, పుల్లయ్య బంజర్, తూర్పు లోకారం, పడమటి లోకారం తదితర గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా సండ్ర మాట్లాడుతూ ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తూ పేదల అభ్యున్నతికి అహర్నిశలు శ్రమిస్తున్న కేసీఆర్‌కు రానున్న కాలంలో మరింత అండగా ఉండాలన్నారు. నేను రైతు బిడ్డను, రైతుల కష్టాలు కళ్ళారా చూశాను.. ఆ రైతు కోసం అహర్నిశలు శ్రమిస్తున్న కేసీఆర్‌కు రానున్న కాలంలో మరింత అండగా ఉండాలన్నారు. నేను రైతు బిడ్డను.. రైతుల కష్టాలు కళ్ళారా చూశాను.. ఆ రైతు కోసం కేసీఆర్ పెట్టని పథకం లేదన్నారు. రైతులు బాగుంటేనే రైతు కూలీలు, బడుగు, బలహీన



వర్గాల వారు బాగుంటారని భావించి పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు అమలుచేస్తున్న ఘనత దేశంలో ఒక్క కేసీఆర్‌కే దక్కుతుందని నామా అన్నారు. దేశంలో రైతుబంధు, ఉచిత విద్యుత్ ఇస్తున్న రాష్ట్రం ఒక్క తెలంగాణ మాత్రమేనన్నారు. రానున్న ఎన్నికల్లో భారీ మెజార్టీతో బీఆర్ఎస్‌ను గెలిపించుకుని, మూడో సారి కేసీఆర్‌ను సీఎం చేసుకోవాలన్నారు. వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. మరింత అభివృద్ధి చేసుకుంటామని నామ, సండ్ర



అన్నారు. పడమర లోకారంలో సీసీ రోడ్లకు రూ. 10 లక్షల ఎంపి ల్యాండ్స్ నిధులు మంజూరు చేస్తున్నట్లు నామ ప్రకటించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపిపి బీరవల్లి రఘు, పార్టీ మండల అధ్యక్షులు పాలెపు రామారావు, జట్పీటీసీ కట్టా అజయ్‌కుమార్, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు లక్కినేని రఘు, నాయకులు సుధాకర్‌చారి, రావి సూర్యనారాయణ, కప్పలబంధం సర్పంచ్ మందడపు ప్రసాద్, వేల్పుల కృష్ణవేణి, సదాశివరెడ్డి, రామకృష్ణ, కొరకొప్పు ప్రసాద్, పి. కిరణ్, బత్తులపల్లి సర్పంచ్ శీలం సత్యనారాయణరెడ్డి, కొర్రా రుక్మిణి, కళ్యాణపు కొండలరావు, స్థల దాత కృష్ణార్జునరావు (పడమటి లోకవరం), ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నారుగూడెంలో సాయిబాబా వార్షికోత్సవం

**తల్లాడ, ఫిబ్రవరి 27, (ప్రభాతవార్త)**

మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామంలో సాయిబాబా 15వ వార్షికోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాబా ఆలయంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం బాబాను పల్లకిలో ఊరేగింపు చేశారు. గ్రామ సర్పంచ్ మారెళ్ళ మమత, ఆలయ కమిటీ చైర్మన్ మారెళ్ళ లక్ష్మణరావు, పుష్పావతి దంపతులు పల్లకిను మోశారు. మహిళలు కోలాటం, డప్పు వాయిద్యాలతో గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని



ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, ప్రత్యేక తీర్థప్రసాదాలను స్వీకరించారు. మంగళవారం ఆఖరి రోజు భారీ అన్నదాన



కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, నిర్వాహకులు తెలిపారు.

## ఘనంగా రిటైర్డ్ ఉద్యోగుల పెన్షనర్స్ దినోత్సవం

**తల్లాడ, ఫిబ్రవరి 27, (ప్రభాతవార్త)**

తల్లాడ మండల రిటైర్డ్ ఉద్యోగుల పెన్షనర్స్ దినోత్సవం ను సోమవారం స్థానిక పెన్షన్ భవనం నందు ఘనంగా జరిపారు. బాజోజు శేషభూషణం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీనియర్ పెన్షనర్లకు సంఘం తరపున దొడ్డా సుశీల, జ్యోతి పుష్ప, శీలం మోహన్‌రెడ్డి, బి. తిరుపతిరెడ్డి, కె. రామకృష్ణారావు, వైరా, ఏన్కూరు మండల కార్యదర్శి అధ్యక్షులు టివికె సూరి, ఏ. నర్సయ్యలను సన్మానించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి యం. సుబ్బయ్య, రాష్ట్ర కార్యదర్శి శరత్, పంచాయితీ సర్పంచ్ పొట్టేటి సంధ్యారాణి, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి దగ్గుల రఘుపతిరెడ్డి, ఎస్‌బిఐ మేనేజర్ షేక్ ఇబ్రహీం, సంఘ ఉపాధ్యక్షులు కె. రామకృష్ణారావు, మేకల



అనసూయ, ట్రెజరర్ బైరెడ్డి తిరుపతిరెడ్డి, యం. కోటేశ్వరరావు, మండెపూడి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాలపేటలో చిట్టెం ప్రథమ వర్ధంతి

**తల్లాడ, ఫిబ్రవరి 27, (ప్రభాతవార్త)**



మండల పరిధిలోని బాలప్పేట గ్రామంలో చిట్టెం రామారావు - సుశీల దంపతుల ద్వితీయ కుమారుడు చిట్టెం నరసింహారావు ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు హాజరై నరసింహారావు చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోసూరి వెంకట నరసింహారావు, భారత రాష్ట్రీయ సమితి మండల నాయకులు మారెళ్ళ దేవేందర్, గ్రామ మాజీ వార్డు మెంబర్ గొడ్ల వెంకటేశ్వర్లు, చిట్టెం నరసింహారావు, భూమా ప్రసాద్, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## పాశం దశదిన కర్మకు హాజరైన జట్పీటీసీ

**తల్లాడ, ఫిబ్రవరి 27, (ప్రభాతవార్త)**



బస్వాపురం గ్రామంలో సోమవారం జరిగిన పాశం సత్యం దశదిన కర్మలో తల్లాడ జట్పీటీసీ దిరిశాల ప్రమీల, గ్రామ సర్పంచ్ సూరంపల్లి లక్ష్మీనారాయణ, ఎంపిటిసి ఆదూరి వెంకటేశ్వర్లు తదితరులు హాజరై సత్యం చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జోనల్ చైర్మన్ దిరిశాల దాసూరావు, పార్టీ గ్రామ కార్యదర్శి పేటూరి నరసింహారావు, బీసీ సంఘం నాయకులు పాశం నారాయణ తదితరులు పాల్గొన్నారు.




## కల్లూరులో పదవ రాష్ట్ర కరాటే పోటీలు



**కల్లూరు, ఫిబ్రవరి 27, (ప్రభాతవార్త)**

కల్లూరు వ్యవసాయ మార్కెట్ ఆవరణలో పదవ రాష్ట్రీయ కరాటే పోటీలు అధ్యక్షుడు ఈ. శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి కల్లూరు టీఆర్ఎస్ నాయకులు జిల్లా రైతు సమన్వయ కమిటీ మెంబర్ పసుమర్తి చంద్రరావు ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక వికాసానికి ఎంతో దోహదపడతాయని అన్నారు. కరాటే విద్యను విద్యార్థినీ విద్యార్థులు నేర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంద న్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం, వరంగల్, కొత్తగూడెం, కరీంనగర్, హైద్రా బాద్ తదితర జిల్లాల నుంచి పోటీదారులు 600 మంది పాల్గొ న్నారు. అనంతరం గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేశారు.

## నారుమళ్ళ మృతికి మానవతారాయ్ సంతాపం



**కల్లూరు, ఫిబ్రవరి 27, (ప్రభాతవార్త)**

కల్లూరు అంబేద్కర్‌నగర్‌కు చెందిన నారుమళ్ళ శిలువరాజు భార్య నారుమళ్ళ పుష్పలత (32) అనారోగ్యంతో మృతిచెందారు. సోమవారం వారి పార్థివదేహాన్ని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటూరి మానవతారాయ్ సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసి సెంట్రల్ కౌన్సిలర్ సెక్రటరి రావి నాగేశ్వరరావు, కల్లూరు మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ఎంపిటిసి దామాల రాజు, ఎస్సీ సెల్ కార్యదర్శి భూక్యా శివకుమార్ నాయక్, షేక్ జాని, షేక్ బాజి, సత్తుపల్లి మాజీ ఎంపిటిసి ఐ. కృష్ణ, మేరుబోయిన ప్రసాద్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సైకో సైఫ్‌ని కఠినంగా శిక్షించాలి

**పెనుబల్లి, ఫిబ్రవరి 27, (ప్రభాతవార్త)**

మెడిసిన్ విద్యార్థిని ప్రీతి మృతికి కారుకుడైన సైకో సైఫ్‌ను కఠినంగా శిక్షించాలని లంబాడీ హక్కుల పోరాట సమితి ఖమ్మం జిల్లా అధ్యక్షులు ధర్మసోత్ దశరధనాయక్, రాష్ట్ర కార్యదర్శి గుగులోత్ కృష్ణ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం విద్యాసంస్థల బంద్ నిర్వహించారు. గిరిజనులపై రోజు రోజుకు దాడులు, దౌర్జన్యాలు, హత్యలు పెరిగిపోతున్నాయని వాటిని అరికట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం చెందిందన్నారు. ప్రీతి కుటుంబానికి రూ. 5 కోట్లు ఎక్స్‌గ్రేషియో చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇలాంటివి పునరావృతం కాకుండా కఠినమైన చట్టాలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆపతి వెంకట రామారావు, నాగేశ్వరరావు, గుగులోత్ కృష్ణ, వెంకటేష్ నాయక్, పందు నాయక్, వంశీ నాయక్, వెంకటేశ్వర నాయక్, చందూ పాల్గొన్నారు.

## బాలపేటలో బిజెపి భరోసా యాత్ర

**తల్లాడ, ఫిబ్రవరి 27, (ప్రభాతవార్త)**

ప్రజాగోష బిజెపి భరోసా యాత్రలో భాగంగా సోమవారం బాలపేట గ్రామంలో స్ట్రీట్ కార్నర్ మీటింగ్ నిర్వహించారు. మండల అధ్యక్షుడు ఆపతి వెంకట రామారావు మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడి భారతదేశాన్ని అగ్రగామిగా నిలిపిన ఘనత మన ప్రధానిదే అని కొనియాడారు. మోడికి మద్దతిస్తూ రాబోయే కాలంలో మన తెలంగాణలో కూడా అలాంటి పరిపాలన రావాలని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గాదె కృష్ణారావు, నాగేశ్వరరావు, చిట్టెం మోహన్‌రావు, పాలెపు నరసింహారావు, గ్రామ వాసులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో బిజేపి అధికారంలోకి రావడం ఖాయం



*నేలకొండపల్లి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:*

రాభోయే రోజులలో రాష్ట్రంలో బిజేపి పార్టీ అధికారం చేపట్టడం ఖాయమని బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవికుమార్ వెల్లడించారు. సోమవారం నేలకొండపల్లి నందు బిజేపి పార్టీ ఆధ్వర్యంలో ప్రజా గోస, బిజేపి భరోసా శక్తి కేంద్రం కార్నర్ మీటాంగ్ మండల బిజేపి అధ్యక్షుడు మన్నె కృష్ణారావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథి బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రజలకు ఇచ్చిన హమీలాను విస్మరించాడని ఆయన విమర్శించారు. తెలంగాణ ప్రజల నమ్మకాన్ని కేసిఆర్ వమ్ముచేసారని ఆయన దుయ్యబట్టారు. రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి ప్రజల జీవితాలతో ఆడుకుంటున్నాడని ఆయన ఆరోపించారు. ప్రభుత్వ పథకాల పేరుతో ప్రజలను మభ్యపెడుతున్నాడని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు ముఖ్యమంత్రి కేసిఆర్ మోసం చేసారని ఆయన అన్నారు. రాష్ట్ర బిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న మోసపూరిత చర్యలను బిజేపి శ్రేణులు ప్రజలకు వివరించి చైతన్యపర్చాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో నేలకొండపలి మండల బిజేపి అధ్యక్షుడు మన్నె కృష్ణారావు, బిజేపి మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గసభ్యుడు షేక్.షరీఫుద్దీన్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు చావా కిరణ్, బిజేపి మండల ప్రధాన కార్యదర్శి మీగడ గోపి, బిజేపి జిల్లా, మండల నాయకులు కోటి హనుమంతరావు, సూరేపల్లి జ్ఞానరత్నం, కాళింగ వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, రమణ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలులో జరిగిన అవతవకలపై విజిలెన్స్ విచారణ



*తిరుమలగిరి ఫిబ్రవరి 27 ప్రభాతవార్త*

తిరుమలగిరి మండలకేంద్రంలో ఐకెపి కేంద్రాలలో జరిగిన ధాన్యం కొనుగోలు కుంభకోణంపై విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం తహసిల్దార్ కార్యాలయంలో విచారణ నిర్వహించారు. తిరుమలగిరి మండలంలో గతంలో ఐకెపి కేంద్రాలలో రైతుల పేర్లు చూపి ఇతరుల ఖాతాలోకి డబ్బులు మళ్లించినట్లుగా ఆరోపణలు వచ్చాయి. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ విచారణకు ఆదేశించడంతో జిల్లా సివిల్ సప్లయ్ అధికారులు, రాష్ట్ర విజిలెన్స్ అధికారులు, వ్యవసాయశాఖ అధికారులను, ఐకెపి సిబ్బందిని పిలిచి విచారణ జరిపారు. ఈ విచారణలో విజిలెన్స్ అధికారి సూర్యప్రకాశ్, సివిల్ సప్లయ్ డిఎం రాంపతి, సిబ్బంది తదితరులున్నారు.

## ధాన్యం కుంభకోణంపై విచారణ జరపాలి

*తిరుమలగిరి ఫిబ్రవరి 27 ప్రభాతవార్త*



2019 నుండి 2022 రబీ సీజన్ వరకు తిరుమలగిరి మండలంలో ఐకెపి సెంటర్లలో జరిగిన ధాన్యం కొనుగోలు వ్యవహారంపై జిల్లా అధికారులు విచారణ జరపాలని సిపిఐ సూర్యాపేట జిల్లా కార్యవర్గసభ్యులు, తుంగతుర్తి నియోజకవర్గ ఇంఛార్జ్ ఎల్లెంల యాదగిరి డిమాండ్ చేశారు. భూమి లేనటువంటి కొంతమంది రాజకీయ నాయకులు రైతులుగా అవతారమెత్తి ధాన్యం అమ్మకాలు జరిపి కోట్ల రూపాయలు దండుకున్నారని, వారిపై వెంటనే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలన్నారు. లేనిఎడల సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని వారన్నారు. ఈ కార్య క్రమంలో ఎండి.ఇక్బాల్, అశోక్, కోమిరెల్లి, సత్తయ్య, సైదులు, ఓడపల్లి యాదగిరి, ఎండి.చాందు, సైదా, వెంకన్న, అంజయ్య తదితరులు పాల్గొన్నారు. వైఎస్సార్ తెలంగాణ పార్టీ ఆధ్వర్యంలో ట్రై సైకిల్ పంపిణీ

## ట్రైసైకిల్ పంపిణీ



*తిరుమలగిరి ఫిబ్రవరి 27 ప్రభాతవార్త*

తిరుమలగిరి మండలంలోని తాటిపాముల గ్రామంలో వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధికార ప్రతినిధి, తుంగతుర్తి నియోజకవర్గ ఇంఛార్జ ఏపూరి సోమన్న ఎర్ర ముత్తయ్య కుటుంబాన్ని సందర్శించి వారికి ట్రై సైకిల్‌ను అందజేశారు. రాబోయే రోజులలో షర్మిలమ్మ నాయకత్వంలో వైఎస్.రాజశేఖర్‌రెడ్డి పాలన వ స్తుందని, ప్రతి బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. రానున్న ఎలక్షన్‌లో వైఎస్సార్ తెలంగాణ పార్టీని ఆదరించాలన్నారు. ఈ కార్యక్రమంలో చింతలకుంట్ల పరమేష్,

## ప్రీతికి ఘనంగా నివాళులు

*తిరుమలగిరి ఫిబ్రవరి 27 ప్రభాతవార్త*

లంబాడీ హక్కుల పోరాటసమితి ఆధ్వర్యంలో డాక్టర్ ప్రీతి ఆత్మహత్యకు కారకులైన వారిని వెంటనే శిక్షించాలని సో మవారం తెలంగాణ చౌరస్తా వద్ద కొవ్వోత్తులతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాస్వామికవాదులు, ప్రజాతంత్రవాదులు, అఖిల పక్షనాయకులు, లంబాడీ హక్కుల పోరాటసమితి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మంచి చదువుతో మంచి భవిష్యత్



*మేళ్ళచెరువు ఫిబ్రవరి 27 ప్రభాతవార్త*

స్థానిక మై హోం ఇండస్ట్రీయస్ మహాసిమెంట్ శ్రీనగర్‌కాలనీలోగల లిటిల్ స్కాలర్‌స్కూల్‌లో సోమవారం జరిగిన విద్యాసదస్సులో పాఠశాల చైర్మన్ జూపల్లి భార్గవి మాట్లాడుతూ శ్రద్ధగా, పట్టుదలగా, క్రమశిక్షణగా మంచిగా చదువుకున్న విద్యార్థులకు మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. సైన్స్ పట్ల ఆసక్తి, అవగాహన పెంచుకోవాలని కోరారు. తొలుత జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉత్తమ విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్య క్రమాల్లో ప్లాంట్ హెడ్ శ్రీనివాసరావు, జిఎం డాక్టర్ నాగేశ్వరరావు, ప్రిన్సిపల్ పావని, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గుడుంబా కాచినా.. విక్రయించినా కఠిన చర్యలు

*మరిపెడ,ఫిబ్రవరి27,ప్రభాతవార్త:*

చట్ట వ్యతిరేక కార్యకలాపాలైన గుడుంబా కాచినా.. విక్రయించినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ మధువర్మ హెచ్చరించారు. సోమవారం మండలంలోని గుండెపుడి, తాళ్లఊకల్,చంప్లాతండాలలో గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్‌శాఖ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 300లీటర్ల బెల్లంపానకం, 21లీటర్ల నాటు సారాయిని ధ్వంసం చేసి, రెండు వాహనాలను సీజ్‌చేసి అందుకు బాధ్యులైన వారిపై కేసునమోదు చేసినట్లు ఎస్సై మధువర్మ తెలిపారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ సిబ్బంది సంజీవరావు, సత్యప్రసాద్,శ్రావణ్,సోమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## భరత్‌నాయక్‌కు కరాటే చాంపియన్‌షిప్‌లో గోల్డ్‌మెడల్

*మహబూబాబాద్,నెహ్రూసెంటర్,ఫిబ్రవరి27,ప్రభాతవార్త:*



ఈ నెల 26న ఖమ్మంలోని కల్లూరులో నిర్వహించిన నేషనల్ కరాటే చాంపియన్‌షిప్ పోటీలలో భరత్‌నాయక్‌ను గోల్డ్‌మెడల్ వరించింది. కరాటేలో గోల్డ్‌మెడల్‌రావడం పట్ల మహర్షి విద్యాలయ కరస్పాండెంట్ యం.సుధా అర్జున్‌రెడ్డి, ప్రిన్సిపల్ కోల రాందాస్, తల్లిదండ్రులు గ్లోబల్‌పీస్ అవార్డు గ్రహీత భూక్య బాలునాయక్,స్వర్ణలత, గుగులోతు వేణుగోపాల్‌నాయక్‌లు భరత్‌నాయక్‌ను అభినందించారు.

## పాలేరు




## మెడికల్ విద్యార్థిని ప్రీతిది ప్రభుత్వ హత్యే



*నేలకొండపల్లి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:*

మెడికల్ విద్యార్థిని ప్రీతీది ప్రభుత్వ హత్యేనని కాంగ్రేస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గం కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు ఆరోపించారు. సోమవారం పార్టీ కార్యాలయం నందు స్థానిక విలేకరులతో బచ్చలకూరి నాగరాజు మాట్లాడుతూ మెడికల్, ఇంజనీరింగ్ విద్యార్థులు పిట్టల్లా రాలిపోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆయన చెప్పారు. విద్యార్థుల ఆత్మహత్యలన్నీ ప్రభుత్వ హత్యలుగానే భావిస్తున్నామని ఆయన అన్నారు. కాంగ్రేస్ ప్రభుత్వ హయంలో ర్యాగింగ్ నిరోధక చట్టాన్ని పటిష్టంగా అమలు చేసారని అన్నారు. భారాస ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటోందని ఆయన విమర్శించారు. నేటి ప్రీతి మరణం, నవీన్ హత్య ఇందుకు నిదర్శనమని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో యువజన కాంగ్రేస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ, నాయకులు ఎడవల్లి నాగరాజు, పగిడికత్తుల సుదర్శన్, మారుతి కోటి, గట్టిగుండ్ల విజయ్, యాతాకుల శ్రీనాధ్ తదితరులు పాల్గొన్నారు.

## 9వ తేదీ నుంచి జాతీయ స్థాయి ఎడ్ల పందాలు

*నేలకొండపల్లి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:*

వచ్చే నెల 7వ తేదీ నుంచి చెరువుమాధారం గ్రామంలో జరిగే అంకమ్మతల్లి జాతరను పురస్కరించుకుని 9,10,11 తేదీలలో జాతీయ స్థాయి ఎడ్ల బండలాగుడు పోటీలు, రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు నిర్వమించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ పోటీలను పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి ప్రారంభిస్తారని వారు చెప్పారు.

## కస్టమర్లకు నాణ్యమైన దుస్తులు అమ్మాలి



*హుజూర్‌నగర్ ఫిబ్రవరి 27 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణంలో మొదటిసారిగా అతి పెద్ద బట్టల దుకాణం భద్రకాళి షాపింగ్‌మాల్ ఏర్పాటు చేయడం అభినందనీయమని మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి అన్నారు. పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన భద్రకాళి షాపింగ్ మాల్‌ను సోమవారం మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి ప్రారంభించి మాట్లాడుతూ ..కస్టమర్లకు నాణ్యమైన దుస్తులు అమ్మాలని, షాపింగ్ మాల్‌లో కుటుంబ సభ్యులందరికీ అవసరమయ్యే దుస్తులను అమ్మకాలు చేపట్టడం హర్షణీయమన్నారు. అతితక్కువ కాలంలో వినియోగదారుల మన్ననలు పొందాలని కోరారు. ఈకార్యక్రమంలో భద్రకాళి షాపింగ్ యాజమాన్యం, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## శ్రీస్వయంభు శివలింగమునకు ఘనంగా రుద్రాభిషేకములు

*మేళ్ళచెరువు ఫిబ్రవరి 27 ప్రభాతవార్త*

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో సోమవారం ఏకాదశ మహన్యాసపూర్వక రుద్రాభిషేకములు, పంచామృతాభిషేకములు, సహస్రనామ అర్చనలు, నమకం చమకంవిశేష అర్చనలు, హారతులు, గుడిసేవలు, అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, చైర్మన్ వర్రా వెంకటరెడ్డి, కొంకపాక వెంకటేశ్వరశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డి, అధిక

# గ్రీవెన్స్‌డే ప్రజా వేదిక



**ఖమ్మం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త ః** గ్రీవెన్స్‌డేలో ప్రజలు సమస్యల పరిష్కారానికి సమర్పించిన ధరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ సోమవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఐడీవోసి సమావేశ మందిరంలో గ్రీవెన్స్‌డే నిర్వహించి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. స్వీకరించిన ధరఖాస్తులను పరిష్కారానికి ఆదేశాలు ఇస్తూ సంబందిత అధికారికి అందజేశారు. కూసుమంచి మండలం పెరికపింగారం నుండి ముత్తయ్య వృద్ధాప్య పెన్షన్ మంజూరుకు దరఖాస్తు చేయగా, డీఆర్డీవోను తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. తిరుమలాయపాలెం మండలం, బంధంపల్లి నుండి కె రాములు తనకు ఒక కుమార్తె, ఇద్దరు కుమారులని, తన పిల్లలు తమను పట్టించుకోవడం లేదని ధరఖాస్తు చేయగా ఆర్డీవోకు తగు చర్యకై కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం రూరల్ మండలం, తీర్దాల రెవిన్యూ, పొలిశెట్టిగూడెం గ్రామం నుంచి రైతులు సర్వే నెం. 620భూమి ధరణి పోర్టల్‌లో నమోదుకు కోరగా, ధరణి విభాగాన్ని తగు చర్యకై కలెక్టర్ ఆదేశించారు. స్దానిక జహీర్‌పుర, గుట్టలబజార్ నుండి అరేపల్లి ఝాన్సీ, ఆర్టీసీ కాలనీ, పెద్దతండా నుండి పద్మలీలలు రెండు పడకల ఇండ్ల మంజూరుకు కోరగా, హౌజింగ్ డీఈని తగు చర్యకై కలెక్టర్ ఆదేశించారు. పెనుబల్లి మండలం కుప్పెనకుంట్ల గ్రామ దీపచెర్వు ఆయకట్టుదారులు, తాము స్వంత ఖర్చులతో మాజీ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు విగ్రహాన్ని ఆవిష్కరించుకుంటామని అనుమతికై కోరగా తహాశీల్దార్‌కు తగు చర్యకై కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం జిల్లా బ్రాయిలర్ కోళ్ళ రైతుల సంఘం వారు, వ్యవసాయ రంగ అనుబంధ సంస్ధ అయిన బ్రాయిలర్ కోళ్ళ ఫారం రైతుల సమస్యల పరిష్కారం కొరకు దరఖాస్తు చేయగా, జిల్లా పశుసంవర్ధకశాఖఅధికారికి తగు చర్యకై కలెక్టర్ ఆదేశించారు. ఎర్రుపాలెం మండలం మామూనూరు నుండి ఎస్‌కె అమీర్‌బీ, తన వ్యవసాయ కనెక్షన్ పునరుద్దరణ, దాని రక్షణకు ధరఖాస్తు చేయగా, విద్యుత్ అధికారులను తగు చర్యకై కలెక్టర్ ఆదేశించారు. అనంతరం కలెక్టర్ జిల్లా అధికారులతో సమావేశమై, రికార్డుల నిర్వహణ, పాత రికార్డుల ఖండనంపై సమీక్ష చేసి సూచనలు చేశారు. ఫైళ్ళన్ని తప్పనిసరిగా ఈ ఆపీస్ ద్వారా నిర్వహించాలన్యానరు. స్వంత భవనాలు ఉండి, ఐడీవోసి కి కార్యాలయం తరలించిన శాఖలు, వారి వారి పాత భవనాలు కేటాయించిన కార్యాలయాలకు వెంటనే అప్పగించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు స్నేహలత మొగిలి, ఎన్ మధుసూదన్, జిల్లా రెవిన్యూ అదికారిణి శిరీష, జిల్లా అదికారులు తదితరులు పాల్గొన్నారు.

## సత్వర పరిష్కారానికి మార్గం గ్రీవెన్స్‌డే

## గ్రీవెన్స్‌డేకు పెరుగుతున్న ప్రజా ఆదరణ



# కష్టపడి చదివితే విజయాలు మీవే

**- గవర్నమెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సునీల్‌శర్మ**

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 27 - ప్రభాతవార్త:**

విద్యార్థులు కష్టపడి చదివితే విజయాలు మీవేనని గవర్నమెంట్ ఎనర్జీ డిపార్ట్‌మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సునీల్‌శర్మ అన్నారు. సోమవారం రుద్రంపూర్‌లోని ధన్‌బాద్ సెయింట్ జోసెఫ్ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆయన తన సతీమణితో కలిసి పాల్గొన్నారు. సెయింట్ జోసెఫ్ స్కూల్ పూర్వ విద్యార్థి కావడంతో స్కూల్‌ను సందర్శించారు. ఆయనకు పాఠశాల యాజమాన్యం ఘనంగా స్వాగతం పలికింది. గతంలో తాను చదువుకున్న రోజుల్లో ఎలాంటి ప్రమాణాలతో విద్యాబుద్ధులు నేర్పించారో అదే విధంగా ప్రస్తుతం కూడా బోధన జరుగుతోందన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, కళల్లో కూడా రాణించాలని అన్నారు. పాఠశాల యాజమాన్యం తరపున చీఫ్ సెక్రటరీ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి డైరెక్టర్లు ఎంవీకే శ్రీనివాస్, సత్యనారాయణ, జీఎం సుభాని, బ్రదర్ రాజశేఖర్‌రెడ్డి, బ్రదర్ జోష్, జీఎం జక్కం రమేష్ తదితరులు పాల్గొన్నారు.




# నేడు కొత్తగూడెం క్లబ్‌లో మెగా జాబ్‌మేళా

**- నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి**

**- వాల్ పోస్టర్లు విడుదల చేసిన కలెక్టర్ అనుదీప్**

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 27 - ప్రభాతవార్త:**

ఈ నెల 28వ తేదీ మంగళవారం నాడు కొత్తగూడెం క్లబ్‌లో జరుగుతున్న జాబ్‌మేళాను నిరుదోనయగ యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ పిలుపునిచ్చారు. సోమవారం ఐడీవోసీ కార్యాలయంలో ఉపాధి శిక్షణ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 28వ తేదీన నిర్వహించిన జాబ్‌మేళా కార్యక్రమం గోడ పత్రికను ఆవిష్కరించారు. నిరుద్యోగ అభ్యర్థులకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో మెగా జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు ఆయనర పేర్కొ న్నారు. ఉదయం 9 గంటల నుంచి నమోదు ప్రక్రియ ప్రారంభం అవుతుందని, 8, 10, డిప్లమా, ఇంటర్, డిగ్రీ, పీజీ, సీఏ, ఇంజనీరింగ్, ఎంబీఏ, ఎంసీఏ, ఐటీఐ చేసిన వారు అర్హులని అన్నారు. విద్యార్హత పత్రాలు జిరాక్సు కాపీలు, బయోడేటా ఫారంతో హాజరుకావాలని, మొత్తం 3 వేల ఖాళీలను భరీనత చేసేందుకు ఈ జాబ్‌మేళా నిర్వహించను న్నామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కర్నాటి వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధి కల్పన అధికారిణి వేల్పుల విజేత, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.



# టెన్నిస్ కోర్టు పనులు వారంలోగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ అధికారులకు ఆదేశాలు**

**ఖమ్మం , ఫిబ్రవరి 27, ప్రభాతవార్త ః**

సర్దార్ పటేల్ స్టేడియంలో చేపడుతున్న టెన్నిస్ కోర్టులో మిగులు పనులు వారంలోగా పూర్తి చేసి, క్రీడాకారులకు అందుబాటులోకి తేవాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ సోమవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ సర్దార్ పటేల్ స్టేడియంలో నిర్మిస్తున్న నూతన టెన్నిస్ కోర్టుల పనులు పురోగతిని క్షేత్రస్దాయిలో తనిఖీలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... రూ. 93లక్షల వ్యయంతో చేపట్టిన పనుల్లో 3సింథటిక్ టెన్నిస్ కోర్టుల ఏర్పాటు పూర్తి అయినట్లు గ్యాలరీ, ఇతర సౌకార్యల కల్పన పనులు ప్రగతిలో ఉన్నట్లు తెలిపారు. అంతర్జాతీయ ప్రమాణాలతో టెన్నిస్ కోర్టుల నిర్మాణం చేసినట్లు ఆయన పేర్కొన్నారు. క్రీడాకారులు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా జిల్లా క్రీడల అభివృద్ధి అధికాఇర పరంధామరెడ్డి, పీఆర్ ఇఇ కెవికె శ్రీనివాస్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# సిలబస్ పూర్తయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

**-ఐటిడిఏ ఏపీవో డేవిడ్‌రాజ్**

**భద్రాచలం ప్రభాతవార్త:**

పరీక్షలు దగ్గర పడుతున్నందున ఆశ్రమ పాఠశాల, గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్ధుల యొక్క ఆరోగ్య స్థితిగతులను గమనించి, సిలబస్ పూర్తయ్యే విధంగా సంబంధిత అధ్యాపకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఐటీడీఏ సహాయ ప్రాజెక్ట్ అధికారి(జనరల్) ఇన్చార్జి ఆర్సిఓ(గురుకులం) డేవిడ్‌రాజ అన్నారు. సోమవారం ఐటీడే సమావేశం మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్‌లో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి అధికారిక పనులపై వెళ్లి అందుబాటులో లేనందున వివిధ గిరిజన గ్రామాల నుండి వచ్చిన గిరిజనుల నుండి అర్జీలు స్వీకరించి తన పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి, మిగతా వాటిని సంంధిత అధికారులకు పంపుతూ అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు ఫ్రభత్వుము ద్వారా ప్రవేశపెట్టే వివిధ రకాలైన సంక్షేమ పథకాలు అందే విధంగా అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆయన అన్నారు. సోమవారం గిరిజన దర్బారలో వ్యక్తిగత సమస్యలు భూసంబధమైన సమస్యలు, ట్రైకర్ రుణాలు, గిరి వికాసం ద్వారా విడుదలయ్యే సిబ్సిడీ రుణాల గురించి, పోడు భూములకు పట్టాలు, పట్టా పాస్ పుస్తకంలో పేర్ల మార్పు గురించి, స్వయం ఉపాధి ద్వారా జీవనోపాధి పెంపొందించుకోవడానికి సబ్సిడీ రుణాల కొరకు, వ్యవసాయం ద్వారా కరెంటు, బోరు, మోటారు రుణాల కొరకు, ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో జీవనోపాధి పెంపొందించుకోవడానికి వ్యక్తిగత శిక్షణల కొరకు, చేపలు పట్టుకుని జీవనాదారం పెంపొందించుకోవడానికి సొసైటీ ఏర్పాటు కొరకు, అలాగే కిరాణా షాపులు, ఫ్యాన్సీ స్టోర్లు, గేదెలు, గొర్రెలు కొనుగోలు చేయడానికి రుణాల కొరకు, ఇతర జీవనోపాధి చేసుకుని జీవించడానికి సంక్షేమ పథకాలు ఇప్పించుట కొరకు దరఖాస్తులు చేసుకున్నారని ఆయన అన్నారు. గిరిజన దర్బార్‌లో సమర్పించిన అర్జీలు అన్ని ప్రత్యేక రిజిస్టర్‌లో నమోదు చేసి, ఆన్లైన్ ద్వారా అర్హులైన ప్రతి గిరిజనులకు ప్రభుత్వం ద్వారా విడుదలయ్యే సంక్షేమ పథకాలు అందే విధంగా చొరవ తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఓ సురేష్‌బాబు, ఏడీ అగ్రికల్చర్ భాస్కరన్; డిఎస్‌ఓ ప్రభాకర్‌రావు, మేనేజర్ ఆదినారాయణ, జేడీఎం హరికృష్ణ, ఐటీడీఏలోని వివిధ విభాగాలు కరెంట్, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్, ఎల్‌టిఆర్, ఎస్‌డిసి, మెడికల్, జిసిసి, డిడి ట్రైబల్ వెల్ఫేర, ఇసుక విభాగం నుండి చలపతి, నాగభూషణం, బాలమల్లు, వెంకటేశ్వర్లు, దుర్గయ్య, సుగుణ, ప్రమీలభాయ్, చారి తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**ప్రత్యేక రాష్ట్రంలో గిరిజన తండాలకు మహర్ధశ**

**శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో ప్రభుత్వ విప్ రేగా**

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 27ః**



అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని సీఎం కేసీఆర్ పాలనలో గిరిజనులకు స్వర్ణ యుగం అని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన సోమవారం మణుగూరు పట్టణంలోని శేషగిరినగర్ గ్రామం నందు నిర్వహించిన శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 284వ జయంతి వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం బంజారాల సంక్షేమానికి ప్రత్యేకంగా కృషి చేస్తున్నారన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుతోనే గిరిజన తండాలకు మహర్ధశ పట్టిందన్నారు. తండాలు, గుడేలను జీపీలుగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. అన్ని మౌళిక వసతులతో తండాలు అభివృద్ధి చెందాయన్నారు. 10 శాతం రిజర్వేషన్లతో సహా అన్నింటిలో సీఎం కేసీఆర్ గిరిజనులకు అండగా నిలిచారన్నారు. హైద్రాబాద్‌లో సేవాలాల్ బంజార భవన్ నిర్మించి జాతికి అంకితం చేసిన గొప్ప మహనీయులు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. తొలుత ఆయన శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూల మాల వేసి మహాబోగ్ కార్యక్రమంలో పాల్గొని అగ్ని దేవతలకు పూజలు నిర్వహించారు. ఈ సమావేశంలో ట్రైబల్ వెల్ఫేర్ డీడీ స్పెషల్ ఆఫీసర్ రమాదేవి, మండల, పట్టణ బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, బంజార నాయకులు పాల్గొన్నారు.